
ఆంధ్ర సచిత్ర వారపత్రిక



24-8-84
180 పైసలు

క్రొత్త

పాలతో కూడిన ఫారెక్స్ ఘన ఆహారం



అధిక రుచికరం అధిక సంపూర్ణం



ప్రేమతో మీరు పెట్టే ప్రతి చెంచాడు పాపాయి పెరుగుదలకు మంచిది.

పాలతో కూడిన ఫారెక్స్ ఘన ఆహారం.

కలపడం సులభం. పాపాయికి తినిపించడం సులభం.

పాలతో కూడిన ఫారెక్స్ ఘన ఆహారం.

పాపాయి పెరుగుదలకు అత్యావశ్యకమైన ప్రోటీన్‌తో సమృద్ధం. ఆరోగ్యవంతమైన రక్తంకోసం అదనంగా ఐరన్ కలిగినది. గట్టి పళ్ళు, ఎముకలకోసం సరియైన నిష్పత్తిలో కాల్షియం మరియు ఫాస్ఫరస్ కలిగినది. పాపాయి సున్నిత జీర్ణశక్తికి అనువుగా ముందుగానే పచనం చేయబడినది.

పాలతో కూడిన ఫారెక్స్ ఘన ఆహారం.

పతి చెంచాలో అధిక సంపూర్ణ ఘన ఆహారం

CLARION/B/GX/3/234 T

దేశ విఖ్యాతిగాంచిన విమల్ చీరల్లో సరిక్రొత్త శ్రేణికై
విచ్చేయండి నేడే మంగళ్ దీప్‌కి.



VIMAL®
A RELIANCE PRODUCT

మంగళ్‌దీప్ మంగళ్‌దీప్

కోఠీ
హైదరాబాద్
ఫోన్: 45786

దాస్‌పల్లా కాంప్లెక్స్
జగదాంబ సెంటర్
విశాఖపట్నం

ఆంధ్ర సచిత్ర వార పత్రిక

1984 దీపావళి కథల పోటీ
మొత్తం రు.6,600ల బహుమతులు

ఎప్పటిలాగే ఈసారి కూడా దీపావళికి కథానికల పోటీ పెడుతున్నాము పోయినేడాదిలాగే యీసారి కూడా సంపాదకుని ఎన్నికలో ఉత్తమంగా వచ్చిన ఆరు కథలను 'ఆంధ్ర సచిత్ర వార పత్రిక' దీపావళి సంచికలో, ఆ తరువాతి సంచికలో వేస్తాము అటు తరువాత పాఠకుల బాలట్ నిర్వహిస్తాము

ముగింపు తేదీ:→ 20-8-'84 సోమవారం

పోటీలో ఎన్నికైన ఆరు కథలకు ఒక్కొక్కదానికి రు 650/-లు చొప్పున బహుమతులు ఇస్తాము అటు తరువాత బాలట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో వచ్చిన మూడు కథలకు రు 700/-, రు 600/-, రు 500/-ల వంతున అదనపు బహుమతులు యివ్వడమేగాక మిగిలిన మూడు కథలకు రు 300/-ల చొప్పున మూడు కన్సొలేషన్ బహుమతులు అందజేస్తాము


నిబంధనలు


- 'కథానిక' ఆంధ్ర సచిత్ర వార పత్రికలో నాలుగు పేజీలు మించకుండా ఉండాలి 12 అరఠావులు దాటకుండా రాస్తే చాలు సిరాతో లేక బాల్ పెన్‌తో రాయవచ్చు నిడివి ఎక్కువ అయిన కథలకు బహుమతి రాగల అవకాశాలు చాలా తక్కువ అని గమనించాలి
- కథావస్తువు తెలుగు వారి సామాజిక జీవితానికి సంబంధించి వుండాలి
- అనువాదం, అనుసరణ, అనుకరణ, కాపీ కథలు పంపకూడదు ప్రసారమైన, ప్రచురణ అయిన లేదా ఇతర పత్రికలకు పంపబడి పరిశీలనలో వున్న కథలు అసలే పంపకూడదు
- పై అంశాల మేరకు హామీ పత్రం ప్రతి కథతోపాటు విధిగా వుండి తీరాలి కలం పేరు వాడినా అసలు పేరు, యింటి పేరు సహా పూర్తిగా విడిగా స్పష్టంగా పూర్తి చిరునామాతో పాటు అందిన కథలనే పరిశీలించ వీలవుతుంది
- కథలతోపాటు రచయితల పేర్లు పడవు బ్యాలట్ తరువాత వారి పరిచయంతోనే వేస్తాము
- రచనలపై పేచీలు వస్తే రచయితే బాధ్యత వహించవలసి వుంటుంది
- పోటీలో నెగ్గిన కథల రచయితలు తమ ఫొటో, జీవిత విశేషాలు మొదలైన వాటిని పంపి వాటి ప్రచురణకు అంగీకరించాలి
- ముగింపు తేదీ దాటిన తరువాత అందిన కథలను మామూలు ప్రచురణకు వీలు వెంబడి పరిశీలిస్తాము పోటీకి పంపిన కథలను ఎట్టి పరిస్థితులలోను త్రిప్పి పంపలేము కాబట్టి రచనలతోపాటు స్వంత చిరునామా కల స్టాంపులు అతికించిన కవరు పంపనవసరంలేదు

—సం॥

Kasi

అంజలి సామగ్రితో వంటచేయటంలో ఉన్న ఆనందం కనుగొన్నాను





అంజలి చాలావరకు నిరంతరం మీ వంటగదిలో ప్రతి పనిలో సహాయ పడుతుంది

కూరగాయలు తరగటంనుండి అసలు వంట చేసేవరకు అన్నింటిలోనూ......అన్ని విధాలా

100కు పైగా రకాలలో—భారత దేశపు అత్యధికంగా అమ్ముడు పోయే వంటసామాగ్రి

అంజలి® కిచెన్ వేర్

ANJALI® Kitchenware

ఆంధ్ర ప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు **మహావీర్** ఎంటర్ ప్రైజెస్, తిలక్ రోడ్, హైదరాబాద్-1. PH: 221198 34819

School of Correspondence Courses

Andhra University : : VISAKHAPATNAM - 530 003

ప్రవేశ ప్రకటన

1984–85 సంవత్సరమునకు ఈ దిగువ పేర్కొన్న కోర్సులలో అడ్మిషన్ నిమిత్తం భారతదేశంలో నివసిస్తున్న అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరబడుచున్నవి.

కోర్సు :	అర్హత :
1. ఇన్‌ట్రడక్టరీకోర్సు (ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం) ముందుగా ఎటువంటి విద్యార్హతలు లేకున్నను బి.ఎ; బి.కామ్. కోర్సులలో లిబరలైజుడ్ అడ్మిషన్ నిమిత్తం 1985 ఏప్రిల్ / మేలో నిర్వహించు ప్రవేశ పరీక్షకు అభ్యర్థులు హాజరగుటకై వారిని తయారు చేయుటకు నిర్వహించ బడుచున్నది. 6 నెలలు వ్యవధిగల కోర్సు.	ముందుగా ఎట్టి సాధారణ విద్యాభ్యాసము చేసి యుండనక్కర లేదు. అయితే అభ్యర్థి 1–7–85 నాటికి 20 సంవత్సరముల వయస్సు పూర్తి అయి వుండవలెను.
2. బి.ఎ. (ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం) స్పెషల్ ఇంగ్లీషు, స్పెషల్ తెలుగు, హిస్టరీ, ఎకనమిక్స్, పాలిటిక్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషియాలజి, మరియు మాథెమాటిక్స్ కాంబినేషన్లతో 3 సంవత్సరముల కాల వ్యవధి.	ఇంటర్మీడియట్ / ప్రీ యూనివర్శిటీ లేదా సమాన పరీక్ష లేదా ఈ స్కూలు నిర్వహించిన ఎంట్రెన్స్ పరీక్షలో ఉత్తీర్ణత.
3. బి. కామ్. (ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం) కాస్టింగ్‌లేదా సెక్రటేరియల్ ప్రాక్టీసు ఎలక్టివ్ సబ్జక్టుగ 3 సంవత్సరాల వ్యవధితో.	ఇంటర్మీడియేట్/పి. యు. సి. లేదా సమాన పరీక్షలలో ఉత్తీర్ణత లేదా ఈ స్కూలు నిర్వహించిన ఎంట్రెన్స్ పరీక్షలో ఉత్తీర్ణత.
4. బి. ఎస్. సి. (ఇంగ్లీషు మీడియం మాత్రం) మాథమాటిక్స్, ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీ కాంబినేషన్లతో 3 సంవత్సరాల కాల వ్యవదితో.	ఇంటర్మీడియెట్/ప్రీ యూనివర్శిటీ లేదా సమాన పరీక్షను ఫిజికల్ సైన్సస్ మరియు మాథమేటిక్స్‌తో ఉత్తీర్ణత.
5. ఎం. ఎ ఎకనమిక్స్ ఇంగ్లీషు మీడియం మాత్రం 2 సంవత్సరాల కాల వ్యవధితో.	బి.ఎ. ఎకనమిక్స్ (మెయిన్/అన్సిలరీ) లేదా బి. ఎల్. లేదా బి. జి. ఎల్. లేదా ఎం.ఎ. అప్లయిడ్ ఎకనమిక్స్ లేదా ఎంఎస్.సి. స్టాటిస్టిక్స్ డిగ్రీ కలవారు ఎకనమిక్స్ ఒక సబ్జక్టుగా చదివి యున్నయెడల అడ్మిషనుకు అర్హులగుదురు.
6. ఎం. ఎ. ఇంగ్లీషు 2 సంవత్సరముల కాల వ్యవధితో.	బి.ఎ./బి.ఎస్.సి./బి.కామ్.
7. ఎం. ఎ. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఇంగ్లీషు మీడియం మాత్రం) 2 సంవత్సరముల కాల వ్యవధితో.	బి.ఎ. పాలిటెక్స్ లేదా పబ్లిక్ అడ్మిని స్ట్రేషన్ లేదా అన్సిలరీగా లేదా బి ఎల్. లేదా బి.జి.ఎల్.
8. ఎం. కామ్. (ఇంగ్లీషు మీడియం మాత్రం) లభించు స్పెషలైజేషన్స్ టాక్సేషన్, బ్యాంకింగ్, అకౌంట్స్, అగ్రికల్చరల్ ఎకనామిక్స్ మరియు కో ఆపరేషన్; 2 సంవత్సరముల కాల వ్యవదితో	బి. కామ్. మాత్రం.
9. కో ఆపరేషన్ అండ్ రూరల్ స్టడీస్‌లో పోస్టుగ్రాడ్యుయేడ్ డిప్లొమా (ఇంగ్లీషు మీడియం మాత్రం)సహకార సంస్థలు తత్సంబధమైన సంస్థలలో సర్వీసులో వుంటున్న అభ్యర్థులకు మరియు అనధికారులకు కూడ అడ్మిషన్ యివ్వబడును. 1 సంవత్సరము కోర్సు.	బి.కామ్., బి.ఎ. (ఎకనామిక్స్ మెయిన్ లేదా అన్సిలరీ) బి.ఎస్.సి. (అగ్రికల్చర్)

దరకాస్తులను 16 ఆగస్టు 1984 నుండి జారీ చేయబడుచున్నవి. పూర్తి చేసిన దరఖాస్తులు ఈ దిగువ సంతకందారునికి 8–10–84 న ఆలోపుగా అందవలెను.


ఆసక్తిగల అభ్యర్థులు ప్రాస్పెక్టసు మరియు దరఖాస్తుఫారం కోసం రూ. 5/– డిమాండు డ్రాఫ్టు/మనిఆర్డరు ద్వారా చెల్లించి ఈ దిగువ సంతకపుదారుని హోదాపేర అభ్యర్థనను వ్రాసుకొనవలెను. అభ్యర్థులు రుసుమును స్కూలు క్యాష్ కౌంటరునందు చెల్లించి దరఖాస్తుఫారం, ప్రాస్పెక్టసు పొందవచ్చును. పోస్టల్ ఆర్డర్లు, చెక్కులు బ్యాంకు చలానాలు అంగీకరించబడవు. స్కూలు తరపున ఏజెంట్లు ఎవరూ లేరు. మరియే ఇతర ఇన్‌స్టిట్యూషన్‌గాని ప్రాస్పెక్టసు జారీ చేయుటకుగాని, అడ్మిషన్‌కు హామీ యిచ్చుటకుగానీ ఈ స్కూలుకు బాధ్యత లేదు.

వాల్తేరు
తేది : 30–7–84

ప్రొఫెసర్ వి. అబ్రహాము, డైరెక్టర్.

మా పాఠకులు, రచయిత(త్రు)లు, ఏజంట్లు, ప్రకటనకర్త లందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు !

— సంపాదకుడు.



రాజకీయ భేదం (పీ. తీ.—పో. ప్ర.)

శ్రీ కృష్ణ ముఖచిత్రం గల ఆంధ్ర సచిత్ర వారపత్రికలో మీ ప్రత్యేక విలేఖరి వారి ప్రత్యేక రాజకీయ వ్యాసం కాంగ్రెసు పార్టీవారి వ్యాసం లాగా వుంది.

కాంగ్రెసు పార్టీ దేశసేవ గూర్చి ఎవరూ అన్యథా తలంచడంలేదు. నేడు ఆ పార్టీ ఏ పరిస్థితులలో వుందని మాత్రమే అందరి బాధ కూడాను.

ఒకనాడు కాంగ్రెసు పార్టీ దేశానికి పూర్తి ప్రాతినిధ్యం వహించిన సంస్థ. ప్రతి భారతీయుడు కాంగ్రెసు సభ్యుడుగా పనిచేశాడు. స్వాతంత్ర్యానంతరం రాజకీయ పార్టీగా అవతరించడం చారిత్రాత్మక విజయమే ! ఎందుకంటే జాతీయ సమైక్యత కాంగ్రెసు పార్టీ రాజకీయ పార్టీగా అవతరించడంవల్లనే సాధ్యమైంది. అందువలన మనం కొన్ని దశాబ్దాల కాలాన్ని రాజకీయంగా ముందుకు పోగలిగాము. లేనియెడల ఏనాడో రాజకీయ సంక్షోభం వచ్చివుండేది. ప్రతి సామాన్య పౌరుడు కూడా తనకున్నది త్యాగం చేసి కాంగ్రెసులో చేరాడు. వారి త్యాగం కూడా చిన్నదికాదు. అందువలన ప్రజలలో కాంగ్రెసు వారని కానివారని రెండు తెగలు లేవు. 1947కు ముందున్న వారందరూ కాంగ్రెసువారే. వేరే ప్రజలు లేరు. ఆ తరువాత సిద్ధాంతపరంగా, అనుభవరీత్యా, కాలవశాత్తు అనేక పార్టీలు ఏర్పడాయి. కొన్ని కొన్ని ప్రత్యేక భావాలు గల ప్రజలు ఆ పార్టీలను అభిమానించారు అంతేగాని కాంగ్రెసును వ్యతిరేకించడమూ కాదు, జాతీయ భావము లేకనూకాదు.

ఆంధ్రప్రదేశ్‌లో 1983లో జరిగిన రాజకీయ మార్పును సినీ గ్లామరుగా వర్ణించడం ప్రజల మనోభావాలు గుర్తించకపోవడమే కారణం. భారతదేశంలో సినీగ్లామరు లేనివారెవరు. సినీగ్లామరు కాకపోయినా రాజకీయ గ్లామరు కూడా తక్కువలేదు కదా పార్టీని మార్చి వేరే పార్టీని ఎన్నుకున్నంత మాత్రాన ప్రజలు సినిమాపిచ్చివాళ్ళనడమా ? అంతకు ముందు లేని గ్లామరు యిప్పుడేలా వచ్చింది ? ఇక సినిమావాళ్ళంతా గెలుస్తారా ? అయితే ఈ దేశంలో ఎప్పుడో రాజకీయ నాయకులంతా మాజీ సినీమావాళ్ళయి వుండేవారు.

ఏ పార్టీగాని ప్రజలకు అతీతం అనుకోవడం, తమ పార్టీ కేవలం రాజకీయ చైతన్యం కలవారికే ననడం భ్రమ. ప్రజలకు రాజకీయ తెలివి, జ్ఞానం లేదనుకోవడం చిత్త చాంచల్యమే కాగలదు. ఏ పార్టీకి ప్రచారం ముఖ్యమే కద. ఆంధ్రప్రదేశ్‌లో 1983లో కాంగ్రెసు పార్టీ ఏ విజయాన్ని ప్రచారం చేసుకుంటుంది. అన్నీ పొరబాట్లు లోపాలే కద. కానీ ప్రతిపక్షాలకు యివే ప్రచారాలు కద ! అలాంటప్పుడు ప్రజలు తప్పుదారిన పడేదేముంది. రాజకీయాలలో క్రొత్తవారికి ప్రవేశింపచేయడం, పని చేస్తున్న వారికి అవకాశం యివ్వడం మంచిదే కద. ఇక రాజకీయ విలువలంటారా ? ఇప్పుడు ఆ విలువలు ఎవరు కాపాడుకుంటున్నారు. వ్యక్తిగత విలువలే విలువలేనప్పుడు ఇక రాజకీయ విలువలను పరిశీలించే వారెవరు ? ఆ విలువలు దిగజారడానికి కారకులెవరు ? మరలా చరిత్ర పునరావృతం. కనుక ప్రజలు వేరు, అందులో చైతన్యవంతులు, విజ్ఞానవంతులని వేరుచేయడమేమిటి ? అందుకే కాంగ్రెసు సాధించిన విజయాలలో గొప్పది ప్రజలందరు ఓటు వెయ్యవలసి వుండడమే. ఆ ఓటే కాంగ్రెసు పార్టీని పూర్వ వైభవానికి తీసుకెళుతుందని ఆశిద్దాం.

బి. యస్. రామారావు, తిరుపతి

మధుర మదరాసు విశ్వవిద్యాలయాలకు ఒక విజ్ఞప్తి

కీ. శే. శ్రీ కే. ఎస్. కోదండరామయ్యగారు ఒక త్యాగపురుషుడు. నిస్వార్థజీవి. అంతరంగంలో రహస్యంగా కూడా ఒక్క క్షణం సేపైనా తన స్వార్థాన్ని గురించి ఆలోచన చేయని సత్యజీవి. ఆయన పరుశురాముని లాంటి మహావ్యక్తి. ఆయన వ్యక్తిత్వంలో ఎన్ని అగ్నిపర్వతాలుఠడినవో అంత సెలయేళ్లు కూడ కనబడేవి.

రాత్రింబవళ్ళు శ్రమించి క్షణ క్షణము ఆలోచించి, అడుగడుగునా ఎదురొన్న సమస్యలను ఆత్మబలంతో ఎదిరించి అత్యున్నతమైన ఘనతను సాధించినారు ఆయన.

ఆయన పుట్టుకతో మేధావి. దీర్ఘాలోచనలో దిట్ట. సాహిత్య పరిశ్రమలో మహాపండితుడు. తెలుగు సాహిత్య సాంస్కృతుల పట్ల యెనలేని ప్రేమ చూపిన రసజ్ఞుడు. తెలుగు మరియు ఆంగ్లభాషలోను మహావక్త. చరిత్ర పరిశోధనల పట్ల అతి గౌరవం చూపి పెక్కు శ్రమలకోర్చి, దక్షిణ దేశ చరిత్రలో ముఖ్యంగా రాయల చరిత్రలో అనేక నూతన అంశములను వెలుగులోకి తెచ్చిన చరిత్రకారుడాయన.

తమిళనాడు, కర్ణాటక ప్రాంతాలలోని విశ్వవిద్యాలయాలలో ఈనాడు అంతో ఇంతో తెలుగు ఊపిరి పీల్చుకొంటూ ఉండడానికి ఈ మహనీయుని కృషి, కృతజ్ఞతతో చెప్పుకోవలసిన అంశ.

తమిళనాడులో మధురా, మదరాసు విశ్వవిద్యాలయాలలో తెలుగు శాఖలున్నాయి. వీటిలోని కమిటీలలో తాను కూడా ఒక సభ్యుడుగా ఉండి శ్రీ కోదండరామయ్యగారు ఎంతో కృషి సలిపి యున్నారు. ఆయన త్యాగమును, భాషాసేవను గుర్తించవలసిన అవసరం, ఈ విశ్వవిద్యాలయాల లోని తెలుగు డిపార్టుమెంటుకు ఎంతైనావున్నది. ఆయన స్మృతిని శాశ్వతం చేయవలసిన బాధ్యత విశ్వవిద్యాలయాలకు అలక్ష్యపరచడానికి వీలుకాని బాధ్యతగా నిలిచియున్నది.

కనుక శ్రీ కోదండరామయ్యగారి స్మృతి ఉపన్యాస శీర్షికను (శ్రీ కోదండరామయ్య మెమోరియల్ లెక్చర్సు) ప్రవేశపెట్టి విశ్వవిద్యాలయాలలోని తెలుగు డిపార్టుమెంటులు తమ ఋణమును తీర్చుకోవాలని ప్రార్థిస్తున్నాను

SRI SATYA CHITRA

శ్రీసత్యచిత్ర



ఉద్దండుడు

దర్శకత్వం:
పి. సాంబశివరావు

నిర్మాతలు
సత్యనారాయణ
సూర్యనారాయణ

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్:
యన్. వెంకట్

ఉ త్త రా లు

మారుమూలలో ఉండే గ్రా మా ల లో తెలుగువారు చెప్పుకొంటూ ఉండే సామెతలు ఎంతో అర్థపుష్టి గలవని వాటిని సేకరించి భావార్థాన్ని, వాటి కాలము, మరియు ఆనాటి ప్రజల జీవన పద్ధతులు వీటిని సేకరించి అచ్చు వేయించాలి అని అప్పుడప్పుడు మాతో అంటుండే వారాయన. ఈ విషయం కూడా పండితులు ఆలోచిస్తే ఎంతో ఉపయోగంగా ఉంటుందని మనవి చేసుకొంటున్నాను.

సి. వి. శివరామకృష్ణశర్మ, హోసూరు.

అడాల్ఫ్ హిట్లర్

బి. వి. పట్టాభిరామ్‌గారు 13–7–84 పత్రికలో హిట్లర్ గురించి వ్రాసిన వ్యాసాన్ని చదివాను. పట్టాభిరామ్‌గారు వ్రాసినట్లు అడాల్ఫ్ హిట్లర్ ఆర్కిటెక్చర్ చదవలేదు. వియన్నా ఆర్ట్స్ అకాడమీలో చేరుటకు ప్రయత్నించాడు ఆ రోజుల్లో కూడా ఎంట్రెన్సు టెస్టు పెట్టి నీవు ఆర్ట్స్ అకాడమీలో చేరుటకు అర్హుడవుకాదు పొమ్మన్నారు. స్వతహాగా మంచి ఆర్టిస్టు అయిన హిట్లర్ జీవితాంతం తాను గొప్ప ఆర్టిస్టునయ్యే అవకాశం తప్పిపోయిందని బాధ పడేవాడు. దాంతో అతనికి మేధావి వర్గమంటే ఒకరకమైన కసి, ద్వేషం ఏర్పడింది.

హిట్లరుపై మూడుసార్లు కంటే ఎక్కువ గానే హత్యా ప్రయత్నాలు జరిగాయి. ఆఖరు హత్యా ప్రయత్నం 1944 జూలై 20న జరిగింది ఆ హత్యాప్రయత్నంలో కుట్రదారులని పియానో వైర్లు మెడకు బిగించి అతిక్రూరంగా ఉరి తీయించి, వారిని ఉరితీసే తతంగమంతా ఫిల్ము తీయించి వారు ఉరికంభంపై పడే మరణ వేదన తెరపై చూచి ఆనందించాడు.

హిట్లర్ కళ్ళకి ఎదుటిమనిషిని గడగడ లాడించే శక్తి ఉండేది. ఎంత పెద్ద మిలిటరి జనరలు అయినా హిట్లరు కళ్ళల్లోకి సూటిగా చూసి మాట్లాడ్డానికి జంకేవారు యావత్ ప్రపంచాన్నే గడగడలాడించిన హిట్లరు ఆఖరు దశలో ఆప్తులందరిచేత పరిత్యజించబడి రష్యన్ సైన్యాలు బెర్లిన్ నగరంపై విరుచుకుపడగా గత్యంతరం లేక భార్యతో కలిసి ఆత్మహత్య చేసుకొన్నాడు.

ఇ. నటరాజన్, కంభంపాడు. (కృష్ణా)

కె. ఎస్. కోదండరామయ్య

20–7–84 నాటి, సంచికలో "కారణ జన్ముడు కె ఎస్. కోదండరామయ్య" అన్న వ్యాసం తిరుమల రామచంద్రగారి "హైదరాబాద్ నోట్‌బుక్"లో చదివాను. శ్రీ కోదండరామయ్యను గూర్చి వివరించిన తీరు, హృదయాలను బరువెక్కించింది.

తెలుగు భాషకోసం, దాని అభివృద్ధికోసం చిత్తశుద్ధితో కృషి చేసేవారు, కరువైపోతున్న ఈ రోజుల్లో "తెలుగు... తెలుగు" అని కలవరించే శ్రీ కోదండరామయ్య వంటి వ్యక్తిని కోల్పోవడం తెలుగుజాతి చేసుకున్న దురదృష్టం. ప్రత్యేకించి కన్నడం, తమిళనాడులలోని తెలుగు వారు, ఒక ఆత్మీయుణ్ణి, నిజాయితీపరుణ్ణి కారణజన్ముణ్ణి కార్యదక్షుణ్ణి కోల్పోయారు. ఈ లోటు తీర్చడం ఎవరితరం ? బహుశా.. ఇది తీర్చలేని లోటు కావచ్చు.

తమ జీవితాన్ని యావత్తూ స్థిరనివాసు లాంధ్రులకోసం, (రామయ్యగారి మాటలలో) ధారపోసిన ధన్యజీవి శ్రీ కోదండరామయ్య. తెలుగువారి హృదయాలలో ఆయన స్థిరనివాసి. ఆ మహోన్నత వ్యక్తి ఋణం తీర్చుకోలేనిది. తెలుగుభాషా, సంస్కృతుల వికాసానికి, చిత్తశుద్ధితో కృషి చేసేవారికి, ఆయన మార్గదర్శకుడు, ఆదర్శప్రియుడు.

ఆయనకి తెలుగువారంతా బాధాతప్త హృదయాలతో, కన్నీటితో, తుది వీడ్కోలు ఇస్తున్నారు ఆయన ఆత్మకి శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను...

విజయపురపు వెంకటరావు, జగ్గయ్యపేట.

గ మ ని క

10–8–84 సంచిక ముఖచిత్రం నటి భానుప్రియ ఫొటో తీసినవారు శ్రీ పి. రవిచందర్ పాఠకులు గమనించ గోరుతున్నాము. సం.★



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభు ప్రసాద్

సంపాదకుడు.

(1938-1972)

శుక్రవారం · 24-8-'84

శ్రీ రక్తాక్షినామ సం శ్రావణ బ త్రయోదశి

సంపుటము 76 : సంచిక 50

సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు. 1-80
ఆరు మాసాల చందా	రు. 46-80
పోస్టులో ఏడాది చందా	రు. 101-40

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం

'సంచారదధరా, 'తవవిరహే సేదతి రాధే'

(చిత్రకారుడు.

డా సి హెచ్ మురళీకృష్ణారావు,

బొబ్బిలి)

కథలు :

సీరియల్ నవలలు :

వ్యాసాలు, శీర్షికలు :

విదేశంలో దుబాషీ

ఒక ఆవు సాలుకి సగటున 5000 కిలోల పాలు



కోపెన్ హాగెన్ :


ప్రతి ఇటలీ యువతీ 'జినాలోలా బ్రిజిదా"లాగే కనబడుతుంది అలాగే ప్రతి డెన్మార్కు యువకుడూ హమ్లెట్‌లాగే కనబడుతాడు షేక్స్పియర్ ద్వారా ప్రసిద్ధుడయిన ఈ రాజ కుమారుడు డెన్మార్కు దేశస్తుడే కదా? హమ్లెట్ ఉన్న రాజ భవనం పేరు "ఎల్సినోర్" అది కోపెన్‌హాగెన్‌కి దగ్గిరే ఉంది కాని నాకు అక్కడికి వెళ్లే తీరిక దొరకలేదు ఆఫీసులలో, హొటళ్లలో నేను ఎందరో డెన్మార్కు యువకులని కలిశాను వారంతా హమ్లెట్‌లాగ కవిత్వపు సంభాషణలు చేస్తారని నాకు అనిపించింది కాని ఎవరూ ఆ పని చెయ్యలేదు! అసలు డెన్మార్కు దేశం వారు నాకు చాలా వ్యాపార దక్షత కల వాళ్లలాగ తోస్తారు "ఎల్సినోర్" చూడాలంటే టిక్కెట్ కొనుక్కోవాలిట అకడ హమ్లెట్ నాటకం కూడా వేస్తారేమో తెలియదు నాకు

డెన్మార్కు వాళ్లకి మనల్ని గురించి తెలీదూ, మనకి వాళ్లని గురించి తెలీదూ వాళ్లని చూసిన వాళ్లకి అనిపిస్తుంది - డెన్మార్కు దేశస్తులకి ఎక్కువగా స్కాట్‌లాండ్ దేశం వారితో నే (ఇంగ్లాండ్ వాళ్లతో కూడా) పోలికలు ఎక్కువ వాళ్లకీ పక్కన ఉండే జర్మనులకీ, డచ్చివాళ్లకీ పోలికలు ఇంతకన్నా తక్కువ అయితే డెన్మార్కు వాళ్లలో పసుపు జుట్టు ఎక్కువ ఇంగ్లాండు వాళ్లలో ఈ రంగు అంతగా కనపడదు డెన్మార్కు మనుషులు బాగా పొడుగ్గా ఉంటారు వాళ్ల గడ్డాలతో, ఉన్ని బట్టలతో కొందరు పాత కాలపు 'ఫీకింగ్" (ఇంగ్లీషులో 'వీయికింగ్') సముద్రం దొంగలని తలపింప చేస్తారు ఒకప్పుడు ఈ ఫీకింగ్‌లే ఇంగ్లాండు మీద విపరీతంగా దాడులు జరిపే వాళ్లు డెన్మార్కులో చలి ఎక్కువ యూరోపు అంతా వెచ్చగా ఉంటే ఇక్కడ చాలా చలిగా ఉంటూ ఉంటుంది! నేను కోపెన్ హాగెన్‌లో ఉన్న కొన్ని రోజులూ బాగా చలిగా ఉంది

కోపెన్ హాగెన్ ఒక ఓడ రేవు ఈ సంగతి వెంటనే స్ఫురించదు అక్కడికి వెళ్లిన వాళ్లకి! నేను ఒక కాలువ దగ్గిరే ఉన్న హొటలులో దిగాను నా గదిలోంచి చూస్తే పెద్ద నౌకలు కనపడేవి కాలువల మీద పడవలు ఎన్నో ఉంటాయి జనం వాటిలోనే నివసిస్తారు! వీటికన్నా చిన్న పడవలలో యువతీ యువకులు షికారులు చేస్తూ ఉంటారు గోవా, కేరళ వాసులలాగే డెన్మార్కు వాళ్లు పుట్టుకతోనే నావికులు! వీళ్లలాగే వాళ్లూ సముద్రయానం బాగా ఎరిగిన వాళ్లు బ్రిటిషు వాళ్ల కన్నా, పోర్చుగీసు వాళ్ల కన్నా ముందే డెన్మార్కు వాళ్లు భారత దేశానికి వచ్చారట వీళ్లు దక్షిణ దేశానికి వచ్చారని విన్నాను అసలు ఈస్ట్ ఏషియాటిక్ కంపెనీని ఈస్ట్ ఇండియా కంపెనీకి పోటీగా పెట్టారుట ఈ కంపెనీ కేంద్ర కార్యాలయం కోపెన్ హాగెన్‌లో ఉంది

డెన్మార్కు జనాభా 50 లక్షలు సుమారుగా ఇంత చిన్న దేశమూ చాలా సంపన్నమయినది ఈ దేశం ముడి జాతీయ ఉత్పత్తి భారత దేశం ముడి జాతీయ ఉత్పత్తిలో పావు భాగం ఉంటుంది! ఇంతకీ డెన్మార్కుకి సహజ సంపద ఏమయినా ఉందా, అంటే లేదు వాళ్ల భూమి సారవంతమయినదంటారు అంత మాత్రాన ఇంత సంపద ఎలాగ వచ్చింది? జనం కష్టపడి పని చెయ్యటం వల్ల వచ్చింది! "లార్సెన్ ఎండ్ టూబ్రో" సంస్థ భారత దేశంలోని మొదటి 20 కంపెనీలలో ఒకటి దీనిని స్థాపించిన డెన్మార్కు దేశస్థులు - హొల్క్ - లార్సెన్, టూబ్రోలు - ఇక్కడికి రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు వచ్చారు

డెన్మార్కులో తయారయినంత వెన్న యూరోపులో ఇంకే దేశంలోనూ తయారవలేదు ఆ ఖండంలో ఎక్కడికి వెళ్లినా డెన్మార్కు వెన్ననే తినాలి! ఒక వెన్న తయారు చేసే సంస్థకి వెళ్లాను ప్రొద్దున్నే వాళ్లు నాకు అంతా పాలతో చేసిన ఆహార పదార్థాలే పెట్టారు - పెరుగు, పాలు, వెన్న, ఛీస్, ఐస్‌క్రీమ్ డెన్మార్కు ఆవులు ఒక్కొక్కటీ సగటున సాలుకి 5000 కిలో గ్రాముల పాలు ఇస్తాయి!



యూరోపులో అక్కడి వాళ్లకి కావలసిన దాని కన్నా ఎక్కువే పాల తయారీలు ఉత్పత్తి చేస్తారు అందుకని అక్కడి ఆవుల సంఖ్యని తగ్గించు కుంటారుట ఎలాగ తగ్గించుకుంటారు! ఇంకేలాగ, చంపేసే, అనుకుంటాను ఇప్పుడు అక్కర లేని ఆవులని చంపుకునే వాళ్లు ఇంకొకప్పుడు అక్కర లేని వృద్ధులని చంపుకోరూ? సంపదని పెంచు కోవటం అంటే ఇదా? నాకు బాగా లేదు ఈ పద్ధతి

యూరోపులో నిరుద్యోగ సమస్య తీవ్రంగానే ఉంది కాని యువకులు కనపడరు - డెన్మార్కుతో సహా ఇక్కడ తాగి గొడవ చేసే వాళ్లు కూడా నాకు కనపడలేదు - తాగేందుకు కావలసినంత దొరకు తుందనుకోండి డెన్మార్కు తలసరి ఆదాయం సుమారు 80000 క్రోనరులు అంటే, ముగ్గురు ఉండే ఒక కటుంబం తలసరి ఆదాయం నెలకి రు 20000 ఉంటుందన్న మాట! ఈ ఆదాయం మంచిదే కాని దాని కోసం బాగా పని చెయ్యాలి డెన్మార్కు దేశస్తులు సాధారణంగా మొగుడూ, పెళ్లామూ ఇద్దరూ పని చేస్తారు ఒక మధ్య తరహా ఉద్యోగి - ఒక కంపెనీ మేనేజరు అనుకోండి లేదా ఒక పత్రిక సంపాదకుడు అనుకోండి - జీతం నెలకి రు 15000 కన్నా బాగా అధికంగానే ఉంటుంది ఏమిటి వీళ్ల సమర్థత వెనక రహస్యం? ఇక్కడ బాగా యంత్రాలు వాడుతారు - ఉదాహరణకి నేను ఉన్న హొటలులో రమారమి 50 గదులు ఉంటాయి ఇన్ని గదుల వాళ్లకీ ప్రొద్దున ఆహారం సరఫరా చేసేందుకు ఒక అమ్మాయి మాత్రమే ఉంటుంది అన్నీ సిద్ధం చేసి ఉంచుతారు మీకు కావలిసింది మీరే వడ్డించుకోవాలి కాఫీ, టీ చేసే యంత్రాలు ఉంటాయి ఈ అమ్మాయి ఒక గంటసేపు పాటు భోజనాల గదిలో పని చేస్తుంది ఆ తరువాత వెళ్లిపోతుంది "రిసెప్షనిస్టు"గా అదీ 'పార్ట్‌టయిమ్' ఉద్యోగమే ఇంతకీ నేను చెప్పొచ్చేది ఏమిటంటే, ఇక్కడ జనం ఏది చేసినా చక్కగా చేస్తారు, అలిసిపోరు మనకీ, వాళ్లకీ మధ్య భేదం అదేనేమో

—డా. జయ్‌దుబాషి

స్వాతంత్ర్య వీరుల స్మారక చిహ్నం అండమాన్ సెల్యులర్ జైలు

ఆగస్టు 15న మనం దేశం అంతటా స్వతంత్ర దినోత్సవ వేడుకలు బ్రహ్మాండంగా జరుపుకుంటాం. గాంధీజీ, నెహ్రూజీ వంటి నేతలనూ అల్లూరి సీతారామరాజు, కట్టబొమ్మన్ మొదలైన విప్లవ వీరులనూ తలచుకొంటాం ఎర్రవాడ సెంట్రల్ జైలు, జలియన్‌వాలాబాగ్, సబర్మతి ఆశ్రమం మొదలైన ప్రదేశాలను గుర్తుకు తెచ్చుకొంటాం. సహాయ నిరాకరణోద్యమం, దండి ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్తు బహిష్కరణ, క్విట్ ఇండియా — మొదలైన చారిత్రక సంఘటనలను నెమరు వేసుకుంటాం. కానీ దేశంలో ఎక్కడో బంగాళాఖాతంలో విసిరివేయబడిన అండమాన్‌లోని ''సెల్యులర్'' జైలును ఎంతమంది గుర్తుకు తెచ్చుకుంటారో చెప్పడం కష్టం.

1947 ఆగస్టు 15వ తేదీన నెహ్రూజీ ఢిల్లీలోని ఎర్రకోటపై స్వతంత్ర పతాకను ఎగురవేసి, ఎర్రకోటకు ఒక ప్రత్యేక స్థాయి కలిపిస్తే, అంతకుముందే 1943లో డిసెంబరు 30న నేతాజీ ఈ దీవుల్లో అడుగుపెట్టి 'అండమాన్ సెల్యులర్' జైలు గోడలపైన త్రివర్ణ పతాకను ఎగురవేసారు ఈ దీవులకు ''ఆజాద్'' (స్వతంత్ర) — దీవులని పేరు పెట్టారు.

ఎందరో స్వాతంత్ర యోధులకు చల్లని నీడనిచ్చి, సేద తీరుస్తే, మరెందరికో వధ్య శిల అయి చావులో సంతృప్తిని కలిగించింది ఈ జైలు ---

కొందరు స్వాతంత్ర యోధులు ఈ కారాగారాన్ని విశ్వవిద్యాలయంగా మార్చి, స్వాతంత్ర పోరాటానికి వేదికగా మలచుకొన్నారు

వీరసావర్కార్, విజయకుమార్ సిన్హా, భాయీ పరమానంద్ వంటి విప్లవ వీరులకు అండగా నిల్చి బ్రిటిష్‌వారితో ఢీ అంటె ఢీ కొట్టడానికి నైతిక బలాన్నిచ్చింది ఈ కారాగారం.

ఈ జైలు కథ ఒక చిత్రమైంది బంగాళాఖాతంలో కలకత్తాకు 1255 కిలోమీటర్లు, మద్రాసుకు 1191 కిలోమీటర్ల దూరంలో విసిరివేయబడ్డ ఈ దీవులు 18వ శతాబ్దంలో ఈస్టిండియా కంపెనీవారి దృష్టిని ఆకర్షించాయి. అప్పటి గవర్నర్ జనరల్ లార్డ్ కారన్‌వాలీస్ ఒక సైనికాధికారిని ఎన్నికచేసి ఈ దీవుల్ని సర్వేచేసి, ఏమైన స్థావరాన్ని ఏర్పాటు చేయడానికి వీలుంటుందేమో పరిశీలించమని పంపాడు ఆ సైనికాధికారి పేరు లెఫ్టినెంట్ బ్లెయిర్ ఆయన ఒక రేవుని సూచించాడు ఆ రేవే నేటి అండమాన్ దీవుల ముఖ్యపట్టణం పోర్ట్‌బ్లెయిర్

1856 సంవత్సరంలో ఈస్టిండియా కంపెనీవారు ఈ దీవుల్లో ఉగ్రవాదులైన ఖైదీలను మిగతా ఖైదీలకు దూరంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో ఖైదీలకు స్థావరాన్ని నెలకొల్పడానికి నిర్ణయం తీసుకొన్నారు ఇంతలోనే సిపాయిల తిరుగుబాటు జరిగింది సిపాయిల తిరుగుబాటులో పాల్గొన్న నేరస్థులను వెంటనే దేశానికి దూరంగా పంపాలనే ఆలోచనతో 1858 సంవత్సరంలో అండమాన్ దీవుల్లో ఖైదీల స్థావరాన్ని నిర్మించడం ప్రారంభించింది ఆనాటి బ్రిటిషు ప్రభుత్వం

ఈ ఖైదీల స్థావరానికి మొట్టమొదటి సూపరింటెండెంటు డాక్టర్ వాకర్ వాకర్ సిపాయిల తిరుగుబాటులో పాల్గొని పట్టుబడ్డ ఖైదీలను 200 మందిని తీసుకొని కలకత్తా నుంచి అండమాన్‌కు 1858 జనవరిలో బయలుదేరాడు తరువాత ఎందరో విప్లవకారుల్ని బ్రిటిష్ ప్రభుత్వం ఇక్కడికి తరలించింది

స్వాతంత్ర్య పోరాటం తీవ్రమవుతున్న సమయంలో విప్లవవీరులను మామూలు ఖైదీలకు దూరంగా ఉంచాలన్న తలంపుతో అండమాన్‌లో జైలును నిర్మించడానికి పూనుకుంది బ్రిటిషు ప్రభుత్వం. 1896లో మొదలు పెట్టిన ఈ జైలు నిర్మాణం 1906 లో పూర్తి అయింది దీని నిర్మాణానికి తాపీమేస్త్రీలు కాకుండా రోజు 600 మంది ఖైదీలచేత పని చేయించేవారట అండమాన్ దీవులకు వచ్చే వారికి ముందుగా స్వాగతం చెప్పేవి ఈ జైలు గోడలే

ఈ జైలులో 698 గదులుండేవి ఈ గదుల్ని 'సెల్' పద్ధతిలో నిర్మించడం వలన ఈ జైలుకి 'సెల్యులర్' జైలు అనే పేరు వచ్చింది. ఈ జైలులో మూడు అంతస్థులుండేవి జైలు మధ్యలో ఒక ఎత్తైన టవరు ఉంది ఈ టవరుమీద నుంచి చూస్తే జైలు ఆవరణ అంతా కనిపిస్తుంది వాచ్‌మన్ ఈ టవర్‌పై నిలబడి కాపలా కాసేవారు ఒక్కో సెల్ (గది) వైశాల్యం ఎత్తు 13½, వెడల్పు 7 అడుగులు! 3 అడుగుల వెడల్పు 1 అడుగు పొడుగు గల కిటికీ గోడకు పది అడుగుల ఎత్తులో గదికి ఒకటి చొప్పున అమర్చారు. గదులు ఎదురెదురుగా గాకుండా ఒక భాగం



సెల్యులర్ జైలు ప్రవేశద్వారం



నేతాజీ సుభాష్ చంద్రబోస్ సెల్యులర్ జైలు దర్శించి
త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసినప్పటి దృశ్యం

వెనక మరొక భాగం కట్టారు. గదులన్నీ ఇనుప తలుపులతో, గట్టి తాళాలతో బంధింపబడి ఉంటాయి.

బాలగంగాధరతిలక్, వీర సావర్కార్ మొదలైన జాతీయోద్యమ వీరులంతా ఈ జైలులో ఉండినవారే. సెల్యులర్ జైలుకి బారీ అనే బ్రిటిషు ఆఫీసరు ఆ రోజుల్లో ఉండేవాడు. అతను చాలా క్రూరుడు. ఖైదీలపై ఎట్టి దయ చూపించేవాడు కాదు. రాజకీయ ఖైదీ లందర్నీ ఇందులోనే బంధించారు.

ఖైదీలకు ఆహారంగా పట్టుకోడానికివీలుగా ఉండే ఒక చిన్న కొబ్బరిచిప్పతో చేసిన పాత్రలో ఉప్పులేని గంజి, ఉప్పు ఉందీ లేదన్నట్లు ఉన్న కొద్దిగా పప్పు, కూర ఇచ్చేవారు.

ఎండనక వాననక పగలంతా ఖైదీలచేత అవిరామంగా పని చేయించేవారు. వీరికి శిక్షలు చాలా కఠినంగా ఉండేవి. నూనె గానుగులకు పశువులకు బదులు ఖైదీలను కట్టి లాగించే వారు. ఎండుకొబ్బరి బోండాలపై టెంకలు కొట్టడం ఒక రకమైన ముళ్ల ఆకులు కొట్టి రసాన్ని తీయించడం మొదలైన పనులు చేయించే వారు ఏ ఖైదీ అయిన పని చేయలేక సొమ్మసిల్లితే ముఖంపై చన్నీళ్లు జల్లి లేచిన తరువాత లాఠీలతో కొట్టి వాళ్ల చేత బలవంతంగా పని చేయించేవారు ఎట్టి పరిస్థితులలోను వారికి కేటాయించిన పని చేయందే వదిలేవారు కాదు సాయంత్రం 5 గం॥ల నుంచి మర్నాడు ఉదయం 6 గంటల వరకు ఖైదీలందరి గదుల్లో బందీలుగా ఉంచేవారు మలమూత్ర విసర్జనకు కూడా బయటకు రావడానికి వీలులేదు

ఈ విధమైన దారుణాలను సహించలేక రాజకీయ ఖైదీలందరూ ఏకమై, ధైర్యంతో ప్రతిఘటించారు. తుట్టతుదకు మహాత్మాగాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్ ఈ విషయంలో జోక్యం కలుగజేసుకోవడంతో, బ్రిటిషువారు రాజకీయ ఖైదీలందర్నీ విడుదలచేసి ముఖ్య భూమికి పంపించారు.

1942 వ సంవత్సరం ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్ వారు బ్రిటిషు వారిని ఓడించి ఈ దీవులను ఆక్రమించుకున్నారు. అప్పుడు ఈ జైలులో ఉన్న ఖైదీలందర్నీ జపాను వారు విడుదల చేసారు.

అదే సమయంలో సుభాష్‌చంద్రబోస్ ఈ దీవుల్ని సందర్శించి 30 డిసెంబరు 1943 న మొట్టమొదటిసారిగా త్రివర్ణపతాకాన్ని సెల్యులర్ జైలు టవరు మీద ఎగురవేసి ఈ దీవుల్ని స్వతంత్ర దీవులుగా ప్రకటించాడు. దీనికి "ఆజాద్ హింద్" దీవులని నామకరణం చేసి, ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని, జపాన్ వారి సహకారంతో ఈ దీవుల్లో ఏర్పాటు చేసాడు. దీని తర్వాత ఈ జైలు లోని ఖైదీల పరిస్థితి కొంత మెరుగుపడింది.


1941 న వచ్చిన భూకంపం వలన జపాన్ వారి దాడి వలన ఈ జైలులో కొంత భాగం ధ్వంసమయింది. ఆ పాడయిపోయిన స్థలంలో ప్రభుత్వ ఆసుపత్రిని కట్టారు. ప్రస్తుతం మిగిలిఉన్న జైలులో కొంత భాగాన్ని మామూలు జైలుగా ఉంచి, మిగతా భాగాన్ని స్వతంత్ర వీరుల చిహ్నంగా ఉంచారు.

సెల్యులర్ జైలు ప్రాముఖ్యాన్ని గుర్తించి, దాన్నొక చారిత్రకసత్యంగా, స్వాతంత్ర సమరానికి చిహ్నంగా 1979 లో అప్పటి భారత ప్రధాని శ్రీ మొరార్జీదేశాయి ఈ జైలును జాతికి అంకితం చేసారు.

జైలు ప్రవేశ ద్వారం వద్దనున్న బ్లాకులో కారాగారవాసం గడిపిన స్వాతంత్ర యోధుల ఫోటోలను, ఆనాటి జైలు జీవితాన్ని ప్రతిబింబింపచేసే దుస్తులు, పుస్తకాలు, వస్తువులనూ మ్యూజియంలో అమర్చారు. సెల్యులర్ జైలును చూడవచ్చే యాత్రికులను ఈ మ్యూజియం ఎంతో ఆకర్షిస్తుంది. దీన్ని చూస్తుంటే — ఆనాటి వీరోచిత పోరాటం, వారి కథలూ, గాథలూ కళ్లముందు మెదలి కళ్లు చెమరుస్తాయి.

వ్యాసం, ఫోటోలు:
— యస్. వి. ప్రసాద్

సెల్యులర్ జైలు లోపలి భాగం



వ్యక్తిగతం



అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని లెక్సింగ్టన్ కారాగారంలో శిక్ష అనుభ విస్తున్న ఆస్కార్ నికోలస్ బరువు 585 పౌన్లు తనకి కూడా మామూలు పరిమాణం గల వారి కోసం కల్పించబడిన సౌకర్యాలనే వర్తింప చెయ్యటం క్రూరమైన, అసాధారణమైన శిక్షగా పేర్కొంటూ ఆయన అ సం రా కారాగారాల బ్యూరోపై కోర్టులో దావా వేశాడు



మిస్ అమెరికాగా ఎన్నికైన మొట్టమొదటి నల్ల జాతి యువతి వానెస్సా విలియమ్స్ ఇటీవలనే ఆ బిరుదుని తిరిగి ఇచ్చి వేసింది మరో యువతితో కలిసి ఈమె సెక్సీగా కనిపించేలా దిగంబరంగా పోటోలు తీయించుకున్నందువల్ల ఆ బిరుదుని తిరిగి ఇచ్చి వేయవలసిందిగా అధికారులు ఆమెని కోరారుట ఈమె మిస్ అమెరికాగా ఎన్నిక కాక ముందు తీయబడిన ఆ పోటోలు ఈ మధ్యే అక్కడి ఒక పత్రికలో పడ్డాయట



బొలీవియా (దక్షిణ అమెరికా ఖండం లోని ఒక దేశం) అధ్య క్షుడు హెర్మాన్ సీలెస్ జువార్జొని కొందరు పోలీసు మిలిటరీ అధి కారులు ఎత్తుకు వెళ్లిపోయి ఎక్కడో దాచే శారు వారి ఈ చర్యని కార్మిక సంఘాలూ ఇంకా ఇతరులూ ఖండించటంతో అధ్యక్షుడిని ఎత్తుకుపోయిన వారు ఆయనని వదిలి వేశారు

వారఫలం

24-8-1984 శుక్ర వారం మొదలు 30-8-1984 గురువారం వరకు

★ **మేషం** కనీసం ఒక్క విషయంలో కూడ మేలు చేకూర లేదని బాధ పడుతారు వ్యాపారం కూడా బాగా జరుగలేదని యిబ్బంది పడతారు అలాంటిది ఈ వారం పరిస్థితి ఇందులకు తోడు అనవసర ప్రయాణాలు ఉండటం కూడా గమ నించగలరు స్త్రీలకు ఉద్యోగమందు యిబ్బంది ధనాభావం

★ **వృషభం** ఎన్ని విధాలా యత్నించినా ఒకానొక గృహ విషయం చక్కబడలేదని వేదన పడుతారు మిత్ర వర్గంలో తగాదా తంటాలుండ గలవు ఎదురు చూచే శుభ కార్య వ్యవహార మందు ఆశాభావం తప్పని సరి అవుతుంది స్త్రీలకు నూతనాంశాలు గ్రహించుటకు అవకాశం

★ **మిధునం** ప్రధాన విషయాలందు ఉత్సా హం తగ్గుతుంది అనవసరంగా కాలం వ్యయిం చటం జరుగుతుంది విద్యా విషయంగా కొందరకు పెంపు కళాశాల ప్రవేశార్హతా లభించుటకు అవ కాశాలుంటాయి స్త్రీలకు నూతనాంశాలు గ్రహిం చుట నూతన విధాన వ్యాపారం సాగించుటకు అవకాశం గల వారం

★ **కర్కాటకం** మీ తెలివి తేటలు రాణిం పునకు రాగల అవకాశాలున్నాయి శ్రమించి సత్ఫలితం అందుకోవాలి కొందరకు ప్రయాణ మూలకంగా లాభదాయకమవుట గ్రహింపదగిన అంశం స్త్రీలకు నూతనోద్యోగ యత్నాలు సాగుతాయి వ్యవహార రీత్యా మేలున్నది

★ **సింహం** అవకాశ వాదులను దాపునకు రానీయకండి స్తోత్ర ప్రియులు వెంటబడుతారు గమనించి మెలగండి వృత్తి యందు పెంపు కని పిస్తుంది కొందరకు వ్యాపారం లాభదాయకం స్త్రీలకు చేసిన యత్నాలు అన్ని రంగాలలో ఫలదాయకాలు కాగలవు ధన లబ్ధిగల వారమే

★ **కన్య** దూర ప్రాంతాలకు పోగల యత్నాలు ఫలిస్తాయి కొందరకు నూతన గృహ ప్రవేశార్హత లభ్యం కాగలదు శ్రమించి రాజకీయంగా అను కూలం వృత్తి రీత్యా మేలు పొందగలుగుతారు స్త్రీలకు స్థల మార్పుగాని ఉద్యోగ మార్పు గాని కించిత్తు ఆదాయంగాని చేకూరుటకు ఆక్షేపణ లేదు గ్రహించాలి

★ **తుల** మీ చాక చక్యం పనులందు శ్రద్ధ శుభ కార్యానుకూలతకు పాటు పడటం సర్వ విధాలా మేలు చేకూర్పగలదు! కష్టే ఫలి! అని గదా లోకోక్తి రాజకీయంగా కొందరకు మేలున్నది స్త్రీలకు మిత్ర బంధు పరిచితుల సహాయం సంభవం

★ **వృశ్చికం** వృధా ప్రయాణాలు అందు మూలాన అధిక వ్యయం అంతే గాకుండా స్థిర చరాస్థులను అమ్మే అవకాశం గల వారం ఆరోగ్య భంగానికి కూడా ఆవకాశమున్నది కాన అన్ని విధాలా జాగ్రత్త పడదం ఎంతైనా అవసరం స్త్రీలకు నూతన వస్తు సేకరణకు అనుకూలం నగల సేకరకు అనుకూలం గ్రహించాలి

★ **ధనుస్సు** శుభ కార్యాలోచనలు ఫలవంతం కాగల వారం వ్యవహార రీత్యా చాల మందికి మేలు చేకూరుతుంది ప్రత్యర్థులతో తగాదా తంటాలుండగలవు వృత్తి యందు ఆశించినంత కన్న మిన్నగ పెంపు కనిపిస్తుంది స్త్రీలకు గృహ కార్యాను కూలత ఆదాయం రాజకీయంగా మేలు చేకూరుతుంది


★ **మకరం** గమనించండి వ్యాపార మందు అభివృద్ధి వ్యవహార పరిష్కార మందు అనుకూలం చేకూరగల వారం మీ ప్రజ్ఞ రాణించగల సన్ని వేశాలుంటాయి స్త్రీలకు ఆశించిన రీత్యా ఆదాయం పదిమందిలో పేరు ప్రతిష్ఠలు రాగల అవకాశాలున్నాయి

★ **కుంభం** రాజకీయ రంగాన మీకు ప్రసిద్ధి ఏర్పడుతుంది ఇక జరుగదు గదా! అనుకొన్న వ్యవహారం అనుకూలదాయకం కాగలదు వృత్తి యందు వికాసత ఏర్పడుతుంది కళా రంగాన ప్రసిద్ధి ఏర్పడగలదని కొందరకు చెప్పదగిన అంశం స్త్రీలకు వృత్తి ఉద్యోగాలందు పెంపు చెప్పదగిన అంశం ఆదాయ లోపం లేదు

★ **మీనం** శ్రమకు తగిన ఫలితమున్నది జాయింటు వ్యాపారమయితే సత్ఫలదాయకమే వృత్తియందు అనుకూలం నూతనోద్యోగ ప్రాప్తికి అవకాశమున్నది ఒకానొక విషయంలో మీకు అనుకూలత సంభవం స్త్రీలకు యత్న కార్య సిద్ధి కించిత్తు ఆదాయం ప్రయాణ రీత్యా అనుకూలత గల వారం గ్రహించాలి

—విద్వాన్ కోట సత్య రంగయ్య శాస్త్రి

సాగర్ స్కిమ్ మిల్క్‌తో ఆతిధ్యం



మీ యింటికెవరైనా రాగానే, గడపతొక్కి లోపలికి రాగానే, మీ అతిధులకి మీరు చేసే సత్కారం ఏమిటి? ఓ చిరునవ్వు, ఓ కప్పు టీ—అవునా? మరి పరంపరాగతంగా వస్తూన్నదదీ—మీ సంప్రదాయం, సంస్కృతి, ఆదరణ-వీటి చక్కని పరిణామ స్వరూపం.

మరి వాళ్లొచ్చేసరికల్లా మీ యింట్లో పాలు అయిపోయాయనుకోండి. మీకెలాగో యిబ్బందిగా అనిపించదూ? ఇక అప్పుడి కప్పుడు ఉన్న పళంగా పాలు రమ్మంటే ఎలా వస్తాయి గనక?

సాగర్ స్కిమ్ మిల్క్ పౌడర్, మరి మీ అమ్మగారి, అమ్మమ్మగారి నుంచీ తరతరాలుగా వస్తూన్న ఆ చక్కని సంప్రదాయాన్ని నిలబెడుతుందిక అది గూడా హాయిగా, త్వరగా, తేలికగా ఇక తీపి పదార్థాలూ, పుడ్డింగులూ అవీ చేసుకోవడానికి యిదెంతో బాగుంటుంది

సాగర్
స్కిమ్ మిల్క్ పౌడర్

పాలలోని మంచిదనాన్నంతా యిస్తుంది, కొవ్వు పదార్థాలు లేకుండానే.



మార్కెట్ చేసేవారు:
గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్
పోస్ట్ బాక్స్ 10, ఆనంద్ 388 001. గుజరాత్.

ASP/SMP/5/84

సీరియల్

శ్రావణి



మాదుగుల కృష్ణకుమారి

9

(గత సంచిక తరువాయి)

ఆ రోజుకి శ్రీహరికి, శ్రావణికి వివాహమై నాల్గుసంవత్సరాలు పూర్తయి అయిదో సంవత్సరంలోకి అడుగు పెట్టింది వారి దాంపత్య జీవితం

ఉదయం పూట తల్లి కోర్కెపై గుడికి వెళ్ళి ఏవో పూజలు అభిషేకాలు అంటూ హడావిడి చేశాడు శ్రీహరి తన మిత్రులుని ఒక పదిమంది దాకా భోజనానికి ఆహ్వానించాడు

ఆ రోజంతా ఎంతో ఆనందంగా గడిచి పోయింది

రాత్రి వెన్నెలలో డాబా మీద పడుకోవాలన్న శ్రీహరి కోర్కె ప్రకారం పక్కలు సిద్ధం చేసింది శ్రావణి

వెన్నెలతో పోటీపడుతున్న తెల్లని చీర — జాకట్టుతో, తల నిండుగా ఘుమఘుమలాడుతున్న జాజిపువ్వులతో పైకి వచ్చిన భార్యను గమనించ నంతటి ఆలోచనలో వున్నాడు శ్రీహరి

అతని వైఖరి చూస్తుంటే బాగా అలిసి పోయినవాడిలా వున్నాడు తను కూడా పక్కనే కూర్చుంటూ ''ఏమిటంత ఆలోచన'' అంది చనువుగా అతని మీద చెయ్యి వేస్తూ

''ఏమీ లేదు ? అన్నాడు ''

''కాదు ! మీరబద్ధం చెపుతున్నారు నేను వచ్చినా గ్రహించనంతటి పరిస్థితిలో వున్నారంటే నేను నమ్మను'' అంది

''లేదు శ్రావణి గడిచిన కాలంలోని అను భూతులను నెమరు వేసుకుంటున్నాను తెలుసా'' అన్నాడు

కానీ అతడు చెప్పేది నిజం కాదేమోనన్పిం చింది శ్రావణికి

''నీతో నా జీవితం ముడిపడ్డ దగ్గర్నుంచీ రోజులు ఎంత త్వరితంగా, మధురంగా గడిచి పోయినాయో'' అన్నాడు శ్రీహరి

విశాలమైన డాబామీద అలా వెన్నెలలో జాజి పందిరి కింద భర్త సరసన కూర్చున్న శ్రావణి ఆలోచనలు వేరేగా వున్నాయి అరవిచ్చిన జాజి పూలు కోయకుండా మిగిలినవి వుండుండి కింద పడుతున్నాయి తమ సువాసనలు వెదజల్లుతూ అవలా పడుతుంటే ఆకాశంలోని నక్షత్రాలు కింద పడుతున్నట్లుగా వున్నాయి మనసుకి ఎంతో ఆహ్లాదంగా వుంది శ్రీహరికి

''శ్రావణీ'' అని పిల్చాడు

ఆమె పలుకలేదు

''బాగుంది ! నన్ను ఆలోచనలలో వున్నానని నువ్వుకూడా వాటిలో పడ్డావే'' అన్నాడు ఆమెను తట్టి

ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చింది

''ఏమిటా మైమరుపు'' అన్నాడు చిరు నవ్వుతో

''మైమరుపే మన పెళ్ళినాటి రోజులు గుర్తుకువచ్చాయి' అంది కళ్ళు సిగ్గుతో వాలిపోతుంటే

''సరి, సరి, ఇద్దరి ఆలోచనలు ఒకేపరిధిలో వున్నాయన్నమాట'' అన్నాడు గలగలా నవ్వి

''అతని హృదయం మీద తలపెట్టి ఆర్తిగా కళ్ళల్లోకి చూస్తూ ''నాదో చిన్న కోరిక'' అంది

''ఏమిటో చెప్పు'' అన్నాడు

''పిల్లలు పుట్టే అవకాశం లేకపోవటానికి కారణం నాలో వుందంటే మీరు నన్ను వదిలేస్తారా ?'' అంది లీలగా కన్నీరు మెదుల తుంటే

''ఇప్పుడెందుకొచ్చిందా ఆలోచన ?'' అన్నాడు

''ఇంత ప్రేమగా చూసుకునే మీకు దూరమవుతానేమోనని భయం వేసింది అందుకే అడిగాను'' అంది అమాయకంగా

''ఇంత మంచిరోజు, మన జీవితంలో ఎంతో ఆనందమైన ఇలాటి రోజు కంటతడి పెట్టవచ్చా? నువ్వడిగిన ప్రశ్న తిరిగి నే నడుగు తున్నాను ఏం చెపుతావు ?'' అన్నాడు

''మీరు మగవారు మీకూ నాకూ తేడా లేదూ !'' అంది

జరిగిన కథ—2 బిడ్డలులేని శ్రీహరి, శ్రావణి దంపతులు డాక్టరు దగ్గరకు వెళుతారు శ్రావణిని పరీక్షచేసి ఆమెకు పెళ్ళికి ముందే బిడ్డలు పుట్టకుండా ఆపరేషన్ జరిగినట్లు చెపుతుంది డాక్టర్ శ్రీహరి శ్రావణిని పుట్టింటికి పంపించేస్తాడు రైల్లో కూర్చొన్న శ్రావణి జరిగిపోయిన తమ తీయని దాంపత్య జీవితం గురించి తలపోయసాగింది

''లోపం అంటూవుంటే ఇద్దరిదీ ఒకటే అయినా మనం డాక్టరుదగ్గరికి వెళ్ళినప్పుడుకదా ఆ విషయం తెలిసేది ఇప్పుడా ప్రసక్తి ఎందుకు ఇలాటి మధుర క్షణాలలో మనసును నొప్పించే మాటల ప్రసక్తి అనవసరం'' అన్నాడు

మారు మాట్లాడకుండా అలాగే పడుకుని వుండిపోయింది

''ఈ రేయి నీకేమనిపిస్తోంది శ్రావణీ ?'' అన్నాడు మత్తుగా శ్రీహరి

''ఎప్పుడూ నా స్థానం మీ గుండెల్లో ఇలాగే వుండాలని, అంతకంటే వేరే నాకేం అన్పించటంలేదండి'' అంది

''నీ మాటలన్నీ ఈ రోజు చాలా కొత్తగా వున్నాయి'' అన్నాడు

''ఈ నూతనత్వమే మన జీవితాల్లో శాశ్వతంగా నిల్చిపోవాలని, ఏ కారణంగా కూడా మన మనసులు రెండుగా కాకూడదని నా కోరిక'' అంది చిరుచలికి అతనికి మరింతగా దగ్గరవుతూ

''ఆరుబయట వెన్నెట్లో అందంగా వున్న నీ సమక్షంలో, మరెంతో ఆనందంగా ఈ రోజు మన జీవితంలో మరువలేనిదిగా గడుపుదామని నేను ఎంతో ఆశపడుతుంటే నీ ధోరణి మరింత విచిత్రంగా వుంది'' అన్నాడు

మనసులోని ఆనందం గుండెల్లోకి పొంగి వచ్చి అది కన్నీటి రూపంలో బయటకు వెలువడింది

భార్యకంటి వెంట నీరు చూసి ''ఈ ఆనంద సమయంలో ఏమిటా కన్నీరు ఇప్పుడు మన కేమయిందని'' అన్నాడు

''ముందు, ముందు ఎటువంటి పరిస్థితి ఎదురయినాసరే, నన్ను వదలనని మీరు నాకు మాటివాలి'' అంది వస్తున్న వెక్కిళ్ళ మధ్యలో ఆపుకోటానికి ప్రయత్నిస్తూ

''శ్రావణీ ! నీకేదో పిచ్చి ఎట్టినట్లుగా వుంది ఎందుకిలా అనవసరంగా ఏదేదో ఆలో చించుకుని మనస్సు పాడుచేసుకుంటావు నిన్నెప్పుడూ వదలను సరేనా ? చూడు ముఖ మంతాఎలా తయారయ్యిందో'' అని ఆమె కన్నీటిని తుడుస్తూ ''మనల్ని విడదీసే శక్తి ఎవ్వరికీ లేదు, రాదు సరేనా ఈ కౌగిలిలో స్థానం ఎవ్వరికీ లేదు నీకు తప్ప'' అని రెండు చేతులు పెనవేసి గట్టిగా హృదయానికి అదుము కున్నాడు

ఆ మధుర క్షణాలు కలకాలం శాశ్వతం మవ్వాలన్నట్లుగా అతని గుండెలకు అంటుకు పోయింది శ్రావణి మనసులోని అను మానాల్ని పారదోలూ

10

రైలు కుదుపుకి ఒక్కసారిగా వర్తమానం లోకి వచ్చింది శ్రావణి

గడిచిపోయిన మధుర స్మృతుల గుర్తుగా, మనసులో కదలాడిన మనోహర దృశ్యాలకు

ఫలితంగా కంటిలోంచి చెంపలమీదకు జాలువారే కన్నీరు ఎంత ఆపుకుందామని ప్రయత్నించినా కూడా ఆమె వశం కావటంలేదు

అయిదు సంవత్సరాలు తనను, తన సంసారాన్ని ప్రేమ సముద్రంలో ముంచెత్తిన భర్త ఒకే ఒక నిర్ణయంతో, తన జీవితనౌక తల్లకిందులయింది మునిగిపోతుందో, తీరం చేరుతుందో ఆ పైవాడికి తెలియాలి అసలు జరిగింది వాస్తవమేనా అని తనను గిల్లి చూసుకుంది మనసులాగే శరీరం కూడా చుర్రుమంది పుట్టింటికి చేరగానే జరిగిన నిజం తేల్చుకోవాలి అనుకుంది

పరుగెత్తి అలిసిపోయిన రైలు అలుపు తీర్చుకోవటానికి అన్నట్లు స్టేషనులో ఆగింది నీ అలుపు తీరింది బయలుదేరమన్నట్లుగా గార్డు విజిల్ వేశాడు కదలటానికి సూచనగా ఒకసారి బిగ్గరగా కూతవేసింది

ఎందుకో అప్రయత్నంగా శ్రావణి కళ్ళు ఎదురుగా వున్న బోర్డుమీద పడ్డాయి అరే అది తన వూరే ? అంటే అప్పుడే వచ్చేసిందన్నమాట రైలు కదులుతోంది కంగారుగా తన సూట్‌కేస్ తీసుకుని చిన్న సైజు పరుగుతో స్పీడందుకుంటున్న రైల్లోంచి దూకేసింది

''అయ్యో ! నీ అఘాయిత్యం కూలా ఇంతసేపు ఆగితే ఆలోచిస్తూ ఎటో చూస్తూ కూర్చుంది తీరా కదిలాక ఒక్క దూకు దూకింది ఈ కాలం ఆడవాళ్ళు మగవాళ్ళకన్నా ఎక్కువగావున్నారు'' అంటున్న గర్భిణీ స్త్రీ తల్లి మాటలు లీలగా వినబడ్డాయి ఆమె చెవులకు

గేటు దగ్గర స్టేషను మాస్టరుకి టిక్కెట్టిచ్చి బయటకు నడవబోయింది

''అలా కదిలిన తర్వాత దూకారు ఏ కాలో చెయ్యో విరిగితే ఎంత ప్రమాదం'' అన్నాడు ఆమె వంక కోపంగా చూస్తూ

'జీవితమే విరిగిన దానికి నాకేం లెఖ్క' అన్నట్లుగా బయటకు నడిచింది

పొలం గట్ల మీదు నుండి నడుచుకుంటు పోతోంది శ్రావణి

అటు పూర్తిగా పల్లెకానీ, పూర్తిగా బస్తీకానీ ఆ వూరిలో ఎవరింటికన్నా చుట్టాలు వస్తారని ముందుగానే తెలిస్తే తప్ప లేకపోతే ప్రత్యేకంగా ఏ బండీ సౌకర్యం వుండదు హఠాత్తుగా వచ్చినవారికి, కొత్తవారికి కాలి నడక తప్పదు

11

సందె చీకట్లు ముసురుకునేవేళ ఇల్లు చేరింది శ్రావణి

''ఎవరూ ? శ్రావణా ఏమిటమ్మా చెప్పాపెట్టకుండా ఈ వేళపుడు ఒంటరిగా వచ్చావేమిటే ? క్షేమంగా వున్నారా ? మీ ఆయన, అత్తగారు క్షేమమే కదా'' అని ఒకపక్క ఆశ్చర్యంతో, మరొకపక్క సంతోషంతో కూతురిని ప్రశ్నలతో ముంచెత్తింది శాంతమ్మ

తల్లలా ఆప్యాయంగా కుశల ప్రశ్నలడుగుతుంటే కడుపులోంచి దుఃఖం పొర్లుకువచ్చిన శ్రావణి ఆవిడ్ని కౌగిలించుకుని ఒక్కసారిగా బావురుమంది

కూతురు అలా చెప్పాపెట్టకుండా అకస్మాత్తుగా రావటం, పైగా విషయం చెప్పకుండా ఏడవటం చూసి ఆమెకు కాళ్ళాడలేదు పైకి మాత్రం బుజ్జగిస్తూ ''ఏం జరిగిందమ్మా ?'' అంది లాలనగా

'' మా అత్తగారికి పిల్లల పిచ్చి అని తెల్సుగా నాకిన్ని రోజులయినా పిల్లలు కల్గలేదని డాక్టరు దగ్గరకు తీసుకువెళ్లారు నేను భయపడ్డట్లుగానే ఆ డాక్టరు అంది బెక్కుతూ

''ఏమందీ ? '' అంది ఆతృతగా తల్లి

''నాకు, నాకు ఆపరేషన్ జరిగిందట — పిల్లలు పుట్టే అవకాశం లేదుట అందుకని వాళ్లు నన్ను శాశ్వతంగా పంపించేశారు '' అంది ఏడుస్తూనే

కూతురుచెప్పిన విషయం విన్న శాంతమ్మతో పాటు, అప్పుడే బయట నుంచి వచ్చిన తండ్రి లక్ష్మయ్యా నివ్వెఱపోయారు ఒక్కక్షణంపాటు ఊపిరి స్తంభించిపోయింది ఇద్దరికీ

''చెప్పమ్మా ఏంజరిగిందసలు ఇదినిజమేనా ? తెల్సే మీరు నాకీ పెళ్లి చేశారా ? చెప్పండి హాయిగా ఏ కలతలు లేకుండా గడిచిపోయే నా సంసారంలో ఇటువంటి విషమ పరిస్థితి ఎందుకు రావల్సివచ్చింది ? '' అని నిలదీసి అడుగుతున్న కూతురి ప్రశ్నలకు జవాబు ఏంచెప్పాలో తెలియని పరిస్థితిలో స్థాణువులా నిలబడ్డారిద్దరు



"చెప్పండి నాన్నా, అమ్మా నువ్వయినా చెప్పమ్మా" అంది దీనంగా ఏడుస్తూ శ్రావణి

"లేదమ్మా నీకేంజరగలేదు అంతా వట్టి అబద్ధం మనది నిప్పులాంటి వంశం" అని ఇంకా ఏదో అనబోతున్న తండ్రి మాటలకు కనుసైగ చేస్తున్న తల్లి శ్రావణి కంటపడింది

"ఒక్కసారిగా ఆమె గుండె ఆగినట్లయింది తనుచూసింది భ్రమా, లేక నిజమా లేక అమ్మా నాన్నాకూడా తెలిసి దాస్తున్నారా" అన్పించింది

"అయినా అటువంటివి ఏమన్నా వస్తే పెద్దవాళ్ళం మనల్ని పిలిచి అడగాలి కానీ ఆడ పిల్లను ఒంటరిగా పంపటమేనా, మర్యాద లేని వాళ్ళు" అంది శాంతమ్మ కోపంగా

అత్తవారింటినుంచి నిలువ నీడకోసం, పుట్టింటికి చేరిన తనకి ఇక్కడి తల్లితండ్రుల ప్రవర్తన ఎందుకో అనుమానాస్పదంగా తోచిం దామె మనసుకి

"చూడమ్మా నువ్వేం కంగారుపడకు ఒకసారి బావకు కబురుపెట్టి అతను రాగానే మేమిద్దరం వెళ్ళి విషయం తెలుసుకుని వస్తాంగా అంతవరకు నువ్వు స్థిమితంగా వుండు" అని హామీ ఇచ్చాడు కూతురికి

"నాకింక ఒకటే స్థిమితం" అనుకుంది అస్థిమితంగా

"ఆ పని చెయ్యండి నాల్గు పెడితే వాళ్ళే తీసుకెళతారు" అంది శాంతమ్మ

"ఏ ముఖం పెట్టుకుని నేనా ఇంటి గడప తొక్కాలంమ్మా జరిగినదానికి బలమయిన సాక్ష్యం వాళ్ళవైపునుంది మనది ఒట్టి నోటి మాట నాకు తెలియకుండా జరిగితే, దయచేసి నాకు చెప్పండి మిమ్మల్ని చూస్తుంటే తెల్సే దాస్తున్నారని నా కన్పిస్తోంది నువ్వయినా చెప్పు నాన్నా నా భర్తనుంచి నన్ను దూరం చెయ్యకండి" రెండు చేతులు జోడించి తమని అర్థిస్తున్న కూతుర్ని చూస్తుంటే వాళ్ళద్దరికి కడుపు తరుక్కుపోతోంది

కానీ ఏమీ చెప్పలేని నిస్సహాయతతో మిన్న కున్నారిద్దరూ

"చూడు శాంతా! అమ్మాయిని కాస్త ఓదార్చి భోజనం సంగతి చూడు కాసేపు విశ్రాంతి తీసుకొమ్మను నేనిప్పుడే వెళ్ళి పెద్దల్లుడిని రమ్మని కబురు చేస్తాను" అని బయటకు వెళ్ళాడు శ్రావణి బాధ చూడ లేనన్నట్లుగా

సరేనన్నట్లుగా తల వూపింది శాంతమ్మ

12

రాత్రి ఎనిమిది గంటలయింది

అప్పటికే ఊరంతా మాటుమణిగి నిశ్శబ్దంగా వుంది

శరీరం మంచంమీదున్నా మనసు మాత్రం మహారణ్యంలా వుంది శ్రావణికి

ఆమె ఆలోచనలు ఒక్కటికూడా స్థిరంగా వుండటములేదు కళ్ళు మూసుకుంటే కళ్ళ ముందు శ్రీహరి రూపం సాక్షాత్కారమవు తోంది కళ్ళు తెరిస్తే ఆలోచనలు చుట్టుముడు తున్నాయి అస్థిరంగా మంచంమీద కదల సాగింది

ఇంతలో తల్లి — తండ్రి సంభాషణ వినపడటంతో శ్రద్ధగా వినసాగింది

"అమ్మాయి పడుకుందా ?" అన్నాడు లక్ష్మయ్య

"ఆ! పడుకుంది ఏదో పెళ్ళిచేసి పంపాము కదా అంటే మళ్ళీ ఈ మేళం ఏమిటండీ ?" అంది భారంగా శాంతమ్మ

"అదే శాంతా, మనకి తెల్సినంతవరకూ ఏమీ జరగలేదుకదా ... "

"ఖర్మ, అప్పడే కొంపదీసి ఈ పనికూడా" అంది

"హుష్! నోర్మూసుకో" మందలించాడు భార్యని

"మన నోటితో అనుకుంటే తప్పకాని "

తర్వాత మళ్ళీ నిశ్శబ్దం

వినీ వినబడునట్లుగా సన్నగా మాటలు, గుసగుసలు

తలుపు దగ్గరగా చెవులుంచినా ఏమీ వినబడ లేదు శ్రావణికి

ఇటీవల నెల్లూరు టౌను హాలులో ఆర్ ఎల్ రెడ్డి 71 వ జయంతి మహోత్సవం సందర్భంలో బేబి మద్దాళి అపర్ణ కూచిపూడి నాట్య ప్రదర్శన ఇచ్చినప్పటి దృశ్యం



అంతే! అప్పుడే ఆమె అనుమానం బలపడింది

మళ్ళీ దగ్గరగా మాటలు వినబడుతున్నాయి

"అయినా అత్తగారిక్కి మరీ పిల్లల ధ్యాసయ్యే అందుకే ఇట్లా జరిగింది పెళ్ళి చూపుల నాటినుంచే మొదలయ్యే మనవడో, మనవడో అని ఒకటే గోల"

కాసేపు భార్యాభర్త లిరువురు శ్రావణి అత్తగార్ని దుయ్యబట్టారు మరికాసేపటికి నిద్రపోయారు

అగ్నిశిఖలా వుంది శ్రావణి మనసిప్పుడు జరిగిన దాంట్లో తల్లి—తండ్రుల భాగంకూడా కొంత వుందని నిశ్చయించుకోవటానికి ఎంతో సేపు పట్టలేదామెకు ఏదో విషయం దాస్తున్నారు కానీ తనడిగినా చెప్పరు రేపటి నుంచీ తను అందరి దృష్టిలో మొగుడు వదిలిందిగా పరిచయం అవుతుంది ఈ అవమానం భరించనూలేదు, ఆ బ్రతుకు బ్రతకనూలేదు బ్రతకకూడదనుకుంటే ఏదో చెయ్యాలి అవును ఏం చెయాలి ఏం చెయ్యాలో ఆమెకు స్ఫురించింది అదే చెయ్యాలని నిర్ణయించుకుంది

పక్షుల కిలకిలారావాలతో ప్రకృతి మేల్కొంది ఊరిలోని జనమంతా లేచి తమ తమ పనుల్లో మునిగిపోయారు

రోజులాగే వేకువనే లేచిన శాంతమ్మ దొడ్లోకి వెళ్ళబోతూ ఎందుకో వెనక్కు తిరిగి వచ్చి కూతురు పడుకున్న గదివైపు చూసింది

ఖాళీ మంచం ఆవిడని వెక్కిరించింది

అంతే, గుండె ఒక్కసారిగా ఆగిపోయినట్ల యింది అదిరే గుండెలతో తడబడే అడుగులతో ఒక్క వుదుటన భర్తను లేపటాన్కి వెళ్ళింది


"అయ్యో! అమ్మాయి లేదండి మంచం ఖాళీగా వుంది ఏం ఘోరం తలపెట్టిందో ఏమిటో, అది లేకపోవటం చూసిన దగ్గర్నుంచీ నాకు కాళ్ళాడటం లేదు ఏనాడు పల్లెత్తుమాట కూడా పడనిది ఇంత జరిగాక బ్రతకటానికి ఇష్టంలేక ఏ అఘాయిత్యానికి పూన్కొందో" అంది ఏడుపు గొంతుతో

భార్య మాటలకు మ్రాన్పడిపోయిన లక్ష్మయ్య కాసేపటికి తేరుకుని భార్యను కంగారు పడవద్దని సముదాయించి ఒకసారి ఇల్లంతా చూసి వచ్చాక మరొక్కసారి ఎందుకయినా మంచిదని నూతిలో కూడ చూసి వచ్చాడు

"ఇదేదో ఉత్తరంలాగా వుంది చూడండి" అని ఏడుస్తూనే తెచ్చి ఇచ్చింది

పూజ్యులయిన నాన్నగారిక్కి,

ఆడపిల్లగా పుట్టిన నేరానికి నన్ను ఒకయ్యకి కట్టబెట్టి మీ బాధ్యత తీర్చుకున్నారు అన్నీ సక్రమంగా జరిగితే ఏ కష్టమూ వుండదు అత్తవారింటి నుంచి నిందపైన వేసుకుని పుట్టింటికి చేరిన నాకు, నా గురించిన నిజం, మీరు రాత్రి మాట్లాడుకుంటున్న మాటల్లోని



గూడార్థాలు నాకు బ్రతుకుపై ఆశను చంపేశాయి నాకు తెలియకుండానే ఈ ఘోరం ఎలా జరిగిందో మీకు తెల్సు కానీ నాకు చెప్పరు మీ మాటలు విన్న నాకు జీవితం మీదనే విరక్తి కల్గింది ఈ అపవాదుపడ్డ జీవితాన్ని నేనింక పొడిగించలేను అందుకే ముగించదల్చుకున్నాను నా శవం కూడా మీకెవ్వరికీ కన్పడనంత దూరం వెళ్ళి చచ్చిపోవాలని నిర్ణయించుకున్నాను అందుకే వెళ్ళిపోతున్నాను నాకోసం శ్రమపడి ఎవ్వరూ వెతకవద్దు

మీ శ్రావణి

"రాత్రి నీ మాటలు వినే అమ్మాయి ఇంత దారుణానికి ఒడికట్టి వుంటుంది " అన్నాడు దుఖపు జీరతో గొంతు పూడుకుని పోతుంటే లక్ష్మయ్య

"అంతా నే చేసుకున్న పాపం కాకపోతే బంగారం లాంటి పిల్ల ఆనాడలా అయ్యింది అదే మొదలు పెళ్లయిందని సంబరపడ్డన్ని రోజులు పట్టలేదు గట్టిగా నోరయినా మెదప లేనిది ఇంత అఘాయిత్యం ఎలా చేసిందంటా రండీ నేనీ కడుపు శోకం భరించలేనే, శ్రావణీ ఏమయిపోయావే" అంటూ కొంగు నోటికి అడ్డుపెట్టుకుని తనలో తనే కుమిలిపోసాగింది

ఆ పరిస్థితిలో ఓదార్చటం అనివార్యమని తెల్సి తను కూడా ఏడవటం మినహాయించి ఏమీ చెయ్యలేకపోయాడు లక్ష్మయ్య

13

గమ్యాన్ని చేర్చే ప్రయాణీకుల కోసం, గాఢాంధకారంతో తనకేం పని లేదన్నట్లుగా పరుగులు తీస్తోందా రైలు

కంపార్ట్ మెంటులో లైటు వుండీ లేవన్నట్లుగా మినుకు, మినుకు మంటున్నాయి రాత్రి పూట ప్రయాణం, అదీ చలికాలం అవటం వలన జనం కూడా అంతంత మాత్రంగానే వున్నారు కొందరు జోగుతున్నారు, మరికొందరు శుభ్రంగా ముసుగు బిడాయించి నిద్రపోతున్నారు

కానీ అక్కడ కూర్చున్న ఒకే ఒక వ్యక్తి మనసు మాత్రం నిర్వికారంగా వుంది కొద్దిసేపట్లో ముగించే తన జీవితం మీద, తన గురించి ఏ ఆలోచనా లేవు, తన ప్రయత్నం ఎప్పుడు నెరవేరుతుందా అని ఆతృతగా ఎదురు చూడటం తప్ప

మినుకు మినుకు మంటున్న దీపాలు కూడా పూర్తిగా ఆరిపోయినాయి కంపార్ట్ మెంటు మొత్తం చిమ్మచీకటిగా వుంది

జీవితం ముగించదల్చుకున్న వ్యక్తి కోరిక తీరటానికి అన్నట్లు రైలు బ్రిడ్జి మీద నుంచి వెడుతున్నట్లుగా పెద్ద చప్పుడు మొదలయింది

అంత విషాదంలోనూ ఆమె ముఖంలో చిన్న దరహాసరేఖ వీచింది ఈ ప్రయత్నం అయినా సఫలం చేస్తున్నందుకు తోడ్పడిన భగవంతుడికి మనసులోనే అంజలి ఘటించింది

కూర్చున్న చోటు నుంచి లేచింది కొంగు దోపుకుని చేతో పెట్టె పట్టుకుని తలుపు వైపు నడిచింది బ్రిడ్జిమీదున్న లైట్ల కాంతి నీళ్ళల్లో పడి వింతగా మెరుస్తున్నాయి నీళ్ళు ఒక్క క్షణంపాటు శరీరం కంపించినా, మనసు హెచ్చరించింది

అంతే మనసు చిక్కపట్టుకుని కళ్ళు మూసుకుని దూకేసింది

దూకేశాననుకుంది కానీ తను దూకలేదని ఎవరో పట్టుకుని వెనక్కులాగి తలుపు కూడా మూశారని తెల్సుకుని కళ్ళిప్పి చూసింది

"వదలండి ఎవరు మీరు ? నన్నెందుకు రక్షించారు నన్ను చావనియ్యండి" అంది ఏడుస్తూ శ్రావణి

"చావడం నీ ఇష్టమేనా ?" అందా గొంతు

సరిగ్గా అప్పుడే లైట్లు వెలిగాయి సన్నగా

ఆ వెలుగులో తనను రక్షించింది ఒక స్త్రీ అని, ఆమె కట్టు బొట్టు చూసే వారికి ఒక మాదిరి గొప్పదానిలాగే అన్పిస్తుంది శ్రావణికి కూడా అలాగే అన్పించింది ఆమె మంచిదాని లాగే అన్పిస్తోంది కానీ తన ప్రయత్నానికి అడ్డు పడిందన్న కోపం శ్రావణి ముఖంలో స్పష్టమవుతోంది

వస్తున్న కోపాన్ని ఆపుకుంటూ "నన్నెవరు రక్షించమన్నారు?" అంది ఏడుస్తూనే

"మానవత్వం" అని, "ఎందుకు చేశావీపని?" అంది స్త్రీ మళ్ళీ

"జీవితంలో బ్రతకలేక "

"అంత కష్టం ఏమొచ్చింది" అంది చిరునవ్వుతో

"నా బాధ ఒకరితో చెప్పుకుంటే తీరేది కాదు నా కెవ్వరూ లేరు నన్ను చావనియ్యండి దయచేసి" అంది దోసిట్లో ముఖం దాచుకుని దీనంగా ఏడుస్తూ

"చూడు" అందా స్త్రీ శ్రావణి భుజంమీద చెయ్యివేసి చనువుగా

"నా విషయం మీ కనవసరం" అంది కోపంగానే

"అవసరమో, అనవసరమో నాకు తెల్సుకానీ నీకు పెళ్ళయిందా ?" అంది

ఎందుకో ఈసారి అడిగిన మాటకు ఎదురు చెప్పాలన్పించక "అయ్యింది" అంది

"నీ పేరు ?"

"శ్రావణి" అని చెప్పింది

"చూడు శ్రావణీ ! జీవితంలో కష్టసుఖాలనేవి కలిమిలేముల్లాంటివి కష్టాలొచ్చినపుడు మంచో చెడో నిలదొక్కుకోవాలికానీ పిరికిదానిలా వ్యవహరిస్తారా ఎవరయినా ?"

"అపనిందపడ్డ జీవితం గడపటం అందరికీ సాధ్యంకాదు" అంది

"మొదటిసారిగా నింద పడినప్పుడు సీతామహాదేవి అంతటి సాధ్వీమణే బాధను భరించింది, ఓర్చుకుని బ్రతికింది నువ్వీ ట్రయిన్ ఎక్కినప్పటినుంచీ నీ వైఖరి గమనిస్తూనే వున్నాను పైకి చేతిలో పెట్టెతో అందరి దృష్టికి ప్రయాణీకురాలిగానే కన్పిస్తున్నా, నీ ముఖంలో నువ్వు పడే ఆందోళన నా కెందుకో

కృష్ణ లీలా తరంగిణి

అష్టమి, చెరసాలలోన
దేవకి గర్భాన పుట్టి
యశోదమ్మ వాడిని పెరిగి
పొరుగిండ్లను వెన్నలు తిని,

మన్నుతినే పసినోటను
మాతకు జగములను చూపి,
పాలుత్రాగు పసివయసున
లీలగ పూతనను దునిమి,

ధేనువు భంగించినావు
ధేనువులను పెంచినావు
శకటమ్మును కూల్చి, పార్థు
శకటమ్మును త్రోలినావు!

లీలగ గోవర్ధన గిరి
వ్రేలి కొనను నిలిపినావు
చక్రమ్మును అడ్డువేసి
రవిని మరుగుపరచినావు!

పసుపు పట్టుబట్ట కట్టి
నెమలి కన్ను తలను దాల్చి
మురళి నీవు మ్రోయింపగ
మోడుకూడ చిగురించెను

జడరూపమ్మయిన మురళి
నీ వూదగ దిశల మ్రోగి
చేతనమయమ్మైన జగతి
తన్మయతను స్తంభించెను

అంధునికడ విద్య నేర్చి
ఆంధ సుతశతమ్ము కూల్చి
అంధ జగతి జనులకెల్ల
అంతర్వీక్షణము నీవు!

మామ మట్టుపెట్టినావు
బావకు పట్టము కట్టితి,
విందుకు రారాజు పిలువ
విదురునింట భుజించితివి!

రుక్మిణి కోరి వరింపగ
సత్య విధేయుడవైతివి,
అవని సురుని అటుకులుతిని
అష్టైశ్వర్యాలిచ్చితి!

మ్రుచ్చిలి గోపికల కోక
లిచ్చితి వలువలు ద్రౌపది
కందరు నీవారె గాని
కావెవ్వరి వాడవీవు

సత్య నీకు రథసారథి
నీవు పార్థు రథ సారథి!

అంకితం:
కీ. శే పింగళి నాగేంద్రరావుగారికి

అరికి వెఱచు భీరువీవు
అరుల దునుము జేతవీవు!

సంధి కూర్చ వెడలినావు
సమరమ్ము ఘటించినావు!
అనుగు చెల్లి ముద్దుబిడ్డ
అని గూలుట మాన్పవైతి!

యాదవ రాజ్యాధిపతివి
దూతవైతి, సూతుడైతి,
మాయావుల నెల్ల చంపి
బోయచేత కూలినావు

బంధితులకు పుట్టి, భక్త
వర్గమునకు మోక్షమొసగ
ఉత్తరాది జన్మించిన
దక్షిణ నాయకుడవీవు

ప్రవర్తనం రాసక్రీడ
ప్రవచనం గీతబోధ!
విరుద్ధాల సమన్వయం
విశ్వరూప సందర్శన!

నీ లీలల పరమార్థం
నీ కొక్కడికే తెలియును
కర్మయోగ ప్రవర్తకా!
జగద్రంగ నర్తకా!!

—లతిక

అనుమానం కల్గచేసింది అందుకే జాగ్రత్తగా వాచ్ చేస్తున్నాను నా ఊహే కరక్టు అయింది ఒంటరిగా రాత్రిపూట ప్రయాణం చేస్తూ నువ్వీ సాహసానికి ఒడికట్టావంటే జీవితంమీద ఎంత విరక్తి చెందావో అర్థం చేసుకున్నాను నీ సమస్య అంత జటిలమయిందని, దానికి పరిష్కారమే లేదని నాకుకూడ అన్పిస్తే, మళ్ళీ ఇటువైపు వెళ్ళే తిరుగు రైలులో నిన్నెక్కిస్తా, స్వయంగా నిరభ్యంతరంగా నువ్వా బ్రిడ్జిమీద నుంచి దూకి ప్రాణం తీసుకోవచ్చు నాకేం అభ్యంతరంలేదు కానీ విషయం ఏమిటో తెలుసుకునేవరకు మాత్రం నేను నిన్ను వదిలేది లేదు'' అంది ఖచ్చితంగా చెపుతూ ''అందాక మా ఇంటికిరా''అంది ఆదరంగా చూస్తూ

''నాకెవరి ఆశ్రయం అక్కర్లేదు నా చావు నన్ను చావనియ్యండి'' అంది ఆమె చేతి నుండి తన చేతిని విడిపించుకోవాలని ప్రయత్నిస్తూ

శ్రావణి

శ్రావణి చెయ్యి వదలకుండానే ''నువ్వు ఆవేశంలో ఉన్నావు చెప్పింది విను నా దృష్టిలో పడ్డవాళ్ళు అంత తేలికగా వెళ్ళలేరు కాదూ కూడదని మొండికేశావంటే నీకన్నా గట్టిగా అరుస్తాను నల్గురు లేస్తారు అనవసరంగా అల్లరవుతుంది ఆలోచించుకోమరి ?'' అంది

నిస్సహాయంగా ఏడుస్తూ సీట్లోకూలబడిపోయింది శ్రావణి

ఆమెవంకే జాలిగా చూస్తుండిపోయింది రక్షించిన యువతి

రైలు వేగంతో దూసుకుపోయింది స్టేషనులో ఆగింది తాము దిగాల్సిన స్టేషన్ ఇదే అన్నట్లుగా శ్రావణి చెయ్యి పట్టుకుని మరీ కిందికి దిగింది

''హాయ్ ప్రేమీ! నేను రావటం లేటయిందా? సారీ డియర్'' అంటూ ఎదురు వచ్చి ఆమె భుజం మీద చెయ్యి వెయ్యబోయిన ఒక ముప్ఫై అయిదు సంవత్సరాల వ్యక్తి తన భార్య పక్కనున్న పరాయి వ్యక్తిని చూసి కొంచెం దూరంలోనే ఆగిపోయాడు సంకోచంగా చూస్తూ

''అదేం లేదు అన్నట్లు ఈ అమ్మాయి పేరు శ్రావణి మనింట్లోనే వుంటుంది'' అని మాత్రం చెప్పి తర్వాత మిగతా విషయాలు చెపుతానన్నట్లుగా కళ్ళతోనే చెప్పింది

''వీరు మావారు పేరు కైలాష్'' అంది చిరునవ్వుతో శ్రావణిని చూస్తూ


బెరుకు — బెరుకుగా నమస్కరించింది శ్రావణి

''మా ఇంట్లో మీకెలాటి ఇబ్బంది వుండదు'' అన్నాడు కైలాష్ చిరునవ్వుతో

తన గురించి ఏమీ తెల్సుకోకుండానే, ఏ పరిచయం లేకుండానే వాళ్లింత చనువు, ఆదరణ చూపించటం, తనను రక్షించటమే కాకుండా నేరుగా ఇంటికి కూడ తీసుకువెళ్ళటం చూసి వాళ్ళిద్దరి ఔన్నత్యం అర్థం చేసుకుంది శ్రావణి

కానీ మనసంతా కలగాపులగంగా వుంది అలా ఆలోచిస్తూనే నిద్రలోకి జారిపోయింది

[ఇంకా వుంది]



ఎస్ ఎన్ ఎన్ కె – వరంగల్

నా వయస్సు 23 సంవత్సరములు నాకు ఎల్లప్పుడూ చమట వస్తూ నీరసము అయిపోవుచున్నది ప్రతి చిన్న విషయానికి ఆలోచించగానే నరాలు బలహీనమైపోయి వెంటనే అరికాళ్ళకీ అరచేతులకీ ముఖానికి చమటలు పట్టి చాలా నీరసము అయిపోయి నడవటానికి గూడా శక్తి లేనట్లు వుంటుంది

★ మీరు థైరోటాక్సికోసిస్ వంటి రోగాలు ఉన్నాయో లేదోనని నిపుణులైన వైద్యులకి చూపించి తెలుసుకోవాలి ఇవి లేవని నిర్ధారణ అయిన తర్వాత సైకియాట్రిస్టుల సలహా పొందటం మంచిది నీరసం తగ్గటానికి ఎలక్ట్రాల్ నీళ్లలో కలిపి తాగటం మంచిది

కె ఎస్ కె ఎమ్ – విజయవాడ

బోదకాలు ప్రారంభ దశను కనుగొనుట ఎలా? రాకుండా తీసుకో వలసిన జాగ్రత్తలు ఏమైనా వున్నాయా? ప్రారంభ దశలో నివారించుట ఎలా? వ్యాధి ముదిరితే ఏమి చేయాలి?

★ చలి జ్వరం వస్తూ చర్మం మీద ఎర్రని చారలు ఏర్పడి కొద్దిగా నెప్పిగా ఉంటే వెంటనే నెత్తురు పరీక్ష చేయించుకొని మైక్రోఫైలేరియాలు ఉన్నదీ లేనిదీ తీర్మానింప చేసుకోవాలి అలాగే జ్వరం వచ్చి గజ్జలలో బిళ్ల కట్టటం జరిగినా వెంటనే చికిత్స చేయించుకోవలసి ఉంటుంది ఫైలేరియా రోగానికి హెట్రజాన్ సల్ఫాడిమిడీస్ మాత్రలను వైద్యుల పర్యవేక్షణలో వాడవలసి ఉంటుంది ఒకసారి బోదకాలు వస్తే మళ్లీ తగ్గటం ఉండదు

ఎమ్ వి సి బి – మాధవనగరం

నా వయస్సు 22 సం లు క్షయ రోగం ఉన్నది ఘద్యన కొన్ని రోజులు మందులు వాడినాను కొంత కాలం దగ్గు రాలేదు మళ్లీ ఎక్కువగా ఉంది ఐసోకిన్ మైబ్యుటాల్ మొదలయిన మందులు వాడుతున్నాను వీటిని ఎన్ని రోజులు వాడాలి

★ క్షయ రోగానికిగాను ఉన్న ఫస్ట్‌లైన్ మందులు – స్ట్రెప్టోమైసిన్ ఐ ఎన్ హెచ్ పి ఎ ఎస్ తయాసిటజోన్ – క్రమబద్ధంగా నిర్ణీత కాలం (కనీసం 18నెలలు) వాడినప్పుడు రోగం పూర్తిగా నయమవుతుంది మధ్యలో వదిలవేస్తే ఆ మందులు మళ్లీ పని చేయని పరిస్థితి ఏర్పడ వచ్చును ఆ సందర్భంలో మీరు వ్రాసిన సెకండ్ లైన్ మందులు వాడవలసి వస్తుంది మీ రోగ పరిస్థితిని బట్టి పై మాత్రలను వాడవలసిన గడువును వైద్యులు నిర్ణయించవలసి ఉంటుంది


సి జె ఎన్ – కడప

నేను తరచుగా పెరిటాల్ మరియు యూనీ ఎంజైము మాత్రలు వాడుతూ ఉంటాను ఇవి తింటే గాని ఆహారం జీర్ణం కావటం లేదు ఇవి ఎక్కువగా అంటే రోజూ వాడుతూ ఉండటం వలన ఏదైనా ప్రమాదమా?

★ రోజూ వీటిని వాడటం వల్ల ప్రమాదమేదీ లేదు ఆహారం క్రమబద్ధంగా తీసుకొంటూ శరీర వ్యాయామం చేస్తూ వచ్చే వారికి జీర్ణం కాకపోవటం అంటూ ఉండదు ఆకు కూరలు ఎక్కువగా వాడితే మంచిది ★

భార్య

కొరుకొండ సత్యానంద



రాంబాబు ఆలోచిస్తున్నాడు అలా చాలా సేపటి నుండి ఆలోచిస్తున్నాడు

ప్రక్కగదిలో మంచాన పడి ఉన్న తల్లి మూలుగు, అదే గదిలో చెల్లెలు సుగుణ నెమ్మదిగా తీస్తున్న కూనిరాగం, వరండాలో గణగణమని పాఠాన్ని వల్లెవేస్తున్న తమ్ముడు రాజా కంఠం, తను పడుకొని ఉన్న మంచం ప్రక్కనే బుద్ధిగా కూర్చొని పలక మీద అక్షరాల్ని దిద్దుతూ చదువుతున్న ఒక్కగానొక్క చిన్నారి కొడుకు బుజ్జి ముద్దు కంఠం వంట గదిలో భార్య సుజాత పని చేస్తుండడం వలన వస్తున్న పాత్రల శబ్దం అన్నింటినీ వింటూ, దండవేసి ఉన్న తండ్రి ఫోటోవైపు చూస్తూ అదే పనిగా ఆలోచిస్తున్నాడు రాంబాబు

గుమాస్తా గిరీ చేస్తున్న మధ్యతరగతి రాంబాబు ఎప్పుడూ ఆలోచించేది వాళ్ళందరి గురించే ఇప్పుడు ఆలోచిస్తున్నదీ వాళ్ళందరి గురించే !

ఆలోచనల తాకిడి తట్టుకోలేకపోతున్నా, ఆ ఆలోచనలను కట్టి ఓ ప్రక్కన పడేయలేక పోతున్నాడు రాంబాబు

డబ్బు లేకపోయినా, చేతిలో ఉన్న డబ్బు ఎదురుగా కన్పిస్తున్న ఖర్చులకు సరిపడకపోయినా మధ్యతరగతి మనిషి మెదడు ఆగని ఆలోచనలకు ఆహారమవ్వక మానదు

ఇప్పుడు రాంబాబు చేతిలోకి రాబోతున్నది అయిదొందలు ఆ అయిదొందలూ వస్తాయని తెలిసిన మరుక్షణం నుండీ ఎదురైన ఖర్చుల జాబితా రాంబాబును వెక్కిరిస్తూనే ఉంది ఆ జాబితాలోని ఏఖర్చునూ రాంబాబు కొట్టేయలేడు ఆ ఖర్చుకు కారణమైన వారినెవ్వరినీ కాదనలేడు

అందుకే అతనిని ఆలోచనలు ఆటపట్టిస్తున్నాయి

గడియారం పదిగంటలు కొట్టింది

తల్లి నిద్రలోకి జారిందేమో మూలుగు కాస్త తగ్గుముఖం పట్టింది చెల్లెలు కూడా

సంపూర్ణ పోషకాహారంలో అన్ని పోషక పదార్థాలు సరియైన పాళ్లలో వుండాలి...



ప్రొటీనులు
పెరుగుదలకి ముఖ్యం
పిండి పదార్థాలు మరియు క్రొవ్వు పదార్థాలు
శక్తికి
విటమిన్ ఎ
కళ్ళలో కాంతులకి
విటమిన్‌లు బి గ్రూప్
అన్ని ఇతర పోషక పదార్థాలని జీర్ణించుకోడానికి
విటమిన్ సి
రోగ నిరోధక శక్తి పెంపొందించడానికి
విటమిన్ డి
కాల్షియం మరియు ఫాస్ఫరస్‌లని గ్రహించేటట్లు చేయడానికి
ఐరన్
ఆరోగ్యవంతమైన రక్తానికి
కాల్షియమ్ మరియు ఫాస్ఫరస్
దృఢమైన ఎముకలు మరియు పండ్ల కోసం

సిరిలాక్ సంపూర్ణ పోషకాహారాన్ని రుచికరమైన విధంగా అందజేస్తుంది

సిరిలాక్‌లో అయిదు రకాల పోషకాలు అన్నీ వున్నాయి—ప్రోటీన్లు, క్రొవ్వు పదార్థాలు, ఎండి పదార్థాలు ఖనిజాలు మరియు విటమిన్లు. మీ పాపకి ప్రతి పర్యాయమూ సిరిలాక్‌తో తయారు చేసిన ఆహారం మీరు యిచ్చినప్పుడు ఈ పోషకాలన్నీ సరియైన పాళ్ళలో చేరి వుంటాయి



కలసికట్టుగా పని చేయడం వలన ఈ పోషకాలన్నీ హెచ్చు తగ్గులు లేకుండా ముఖ్యమైనవే. అందుకే అన్ని పోషకాలు 'సంపూర్ణం'గా వున్న సిరియల్ ఆహారం మీ పాప ఆరోగ్యానికి అత్యవసరం. ప్రతి సిరిలాక్ ఆహారం మీ పాపకి ఒక రోజుకి కావలసిన పోషక పదార్థాలలో నాల్గవ వంతుని అందచేస్తుంధి. ఈ ఆహారం యిస్తున్నప్పుడు పోషక పదార్థాల కోసం మరొకటి మీరు యివ్వవలసిన అవసరం లేదు

మీ పాపకి చనుపాలే తగినవి అయితే పాపకి నాలుగు నెలలు వచ్చి ఘన పదార్థాలు తీసుకోడానికి సిద్దంగా వున్నప్పుడు, మీ డాక్టర్‌ని సంప్రదించి సిరిలాక్ యివ్వడం ప్రారంభించండి

సిరిలాక్®

పాలు వుండనే వున్నాయి



సిరిలాక్ తయారు చేయడం ఎంతో సులభం దీనిని ముందుగా మరగ బెట్టిన, గోరు వెచ్చటి నీటికి చేర్చండి కలపండి. వడ్డించండి

ఉచితం! సిరిలాక్ పిల్లల పెరుగుదల ఛార్ట్
ఇందులో బరువు చార్టు, రోగనిరోధక మందుల రికార్డు గట్టిగా ఉండే ఆహారం అలవాటు చేసేందుకు సూచనలు యింకా ఎన్నో విషయాలు ఉంటాయి
మీ కాపీ కోసం ఈ చిరునామాకు వ్రాయండి
సిరిలాక్
పోస్ట్ బాక్స్ నం 3 న్యూ ఢిల్లీ 110 008

SAA/FSL/C/3151 TEL

NESTLÉ.

భార్య

నిద్ర పోయిందేమో ఏ కూనిరాగమూ విన్పించడం లేదు

తల త్రిప్పి క్రిందకు కొద్దిగా వంగి చూసాడు బుజ్జి అక్కడే చాపమీద పడుకుండి పోయాడు లేచి వాడ్ని మంచం మీద వేసుకుందామనుకున్నాడు గానీ ఆవహించిన అసహనం అతడినా పని చేయనివ్వలేదు

అంతలో వంట గదిలో లైటు ఆర్పుతున్నట్టు, మరుక్షణంలో వంటగది తలుపు గెడ వేస్తున్నట్టు విన్పించింది

'అంటే సుజాత పని అయిపోయిందన్న మాట!'' అనుకొని సుజాత రాకకోసం ఎదురు చూడసాగేడు

ఒక నిమిషం గడిచాక సుజాత పైట కొంగుతో చేయి తుడుచుకొంటూ ఆ గదిలోకి వచ్చి రాంబాబు పడుకొని ఉన్న మంచం క్రిందనున్న చిన్న పట్టె మంచాన్ని లాగి, దాని మీద ప్రక్కవేసి బుజ్జిని పడుకోబెట్టి రాంబాబు కాళ్ళ దగ్గర కూర్చుంటూ ''కాళ్ళు రాయమంటారా?'' అని అడిగింది

''వద్దులే!'' అని కాళ్ళను కొద్దిగా ముడుచుకున్నాడు

''అలా ఉన్నారేం?''

''ఏం లేదు ''

''తలనొప్పిగా ఉందా?''రాయమంటారా?''

''వద్దు ''

కాసేపు వాళ్ళిద్దరిమధ్యా నిశ్శబ్దం నిట్టూర్చింది

ఒక నిమిషం తర్వాత రాంబాబే అన్నాడు ''నీకు తెలుసా? రేపు మా ఆఫీసులో అందరికీ బోనసులు ఇస్తున్నారు ''

''తెలుసు ''

''అమ్మ తప్ప పండక్కి అందరూ అన్నీ అడిగారు మరి నువ్వేమీ అడగలేదేం?''

''ఏమేమి అడిగారేమిటి?''

* * *

ఆఫీసునుండి వచ్చిన రాంబాబు కాళ్ళు కడుగుతుండగా సుగుణ చేత్తో టవల్ తో అక్కడకు వెళ్ళి ''అన్నయ్యా! మీకు బోనస్ ఇస్తున్నారట పండక్కి నాకేం కొంటావు?'' అని అడిగింది నవ్వుతూ —

చెల్లెలు చేతిలోంచి టవల్ తీసుకొంటూ ''అప్పుడే ఆ వార్త నీ దగ్గరక్కూడా వచ్చేసిందామ్మా?'' అని అడిగాడు రాంబాబు

''మన ప్రక్కింటి ఆంటీ చెప్పింది ఆ అంకుల్ కూడా మీ ఆఫీసే కదా!?''

''అవునమ్మా! పండక్కి నీకేం కావాలో చెప్పు కొంటాను ''

''ప్రతీసారి లాగే అన్నయ్యా! అయితే ఈసారి లంగా, వోణీ రెండూ డిస్కోవే కొనాలి మన వీధి చివర రాధలేదూ, అది నిన్ననే కొనుక్కుంది నూట యాభై అయితే సరిపోతుంది! జాకెట్టుగుడ్డ ఒకటి నా దగ్గరుందిలే! ఒకవేళ నువ్విచ్చినదాంట్లో మిగిలితే జాకెట్టుగుడ్డ కొనుక్కుంటాను ''

''అలాగేనమ్మా! నీకు నచ్చినవే కొనుక్కో! రేపు సాయంత్రం డబ్బులిస్తాను ''

''థాంక్స్ అన్నయ్యా! కాఫీ తెస్తానుండు'' అని వంటగదిలోకి వెళ్ళింది

రాంబాబు కాఫీ త్రాగుతుండగా రాజు వచ్చాడు

''అన్నయ్యా! పండక్కి అక్కతోపాటూ నాకూ ఓ డ్రస్ తియ్యన్నయ్యా!''అని అడిగాడు

''క్రిందటి నెలే కదరా నీకో మంచి జత బట్టలు కొన్నాను వాటినింకా కుట్టించుకోలేదుకదా, మళ్ళీ ఇప్పుడెందుకు బట్టలు?''

''అవి తర్వాత నా బర్త్‌డేకి కుట్టించుకొంటానుగానీ ఈ పండక్కి నాకు 'డిస్కో కింగ్' ఫ్యాంటు కావాలన్నయ్యా! కొనిపెట్టవూ? షర్టు క్రొత్తది అక్కర్లేదులే ఫ్యాంటు ఒక్కటే చాలు ''

రాంబాబుకి క్రిందటి నెల డి ఎ ఎరియర్స్ ఓ రెండు వందల రూపాయలు వచ్చింది పండక్కి ఒక్కసారే అందరికీ తీయడం వీలవ్వదని, స్కూలుకి వెళ్ళేవాడని రాజుకి ఓ జత బట్టలు తీసి, షాపువాడు చవగ్గా వస్తుందని చెప్పి ఛూపించిన ఓ షర్టింగ్ కట్‌పీస్‌ను తనకోసమని తీసుకునేసరికి ఆ రెండు వందలూ అయిపోయాయి ఆ తర్వాత రాజు బట్టలకి కుట్టుకూలి ఇవ్వడానికి కుదరనూలేదు, ఒకవేళ కుట్టించినా పండక్కిముందే తొడిగేస్తాడని రాంబాబు కుట్టించడానికి ప్రయత్నించలేదు

''ఏమన్నయ్యా ఏమీ మాట్లాడడంలేదు? మా క్లాస్‌మేట్స్ అందరూ 'డిస్కో కింగ్' ఫ్యాంట్లు కొనుక్కున్నారు ఒక వందరూపాయలే అన్నయ్యా! ఇవ్వవూ?''

తమ్ముడు అలా అడుగుతుంటే కాదనలేక పోయాడు రాంబాబు

''అలాగేలే! నువ్వెళ్ళి చదువుకో ''

అన్నాడు

''థాంక్స్ అన్నయ్యా!'' అని రాజు అక్కడ నుండి వెళ్ళిపోయాడు

రాజు పట్టిన పట్టు వదలడు రాజుని చూస్తున్నప్పుడు తండ్రి గుర్తుకు రావడంతో రాజుని ఏమీ అనలేదు రాంబాబు

కాఫీ త్రాగేసి గ్లాసు అక్కడ పెట్టి ప్రక్కకు తిరిగి చూసేంతలో అక్కడున్న స్తంభానికి అందంగా ఆనుకొని తన వైపే చూస్తూ చూస్తూ ముద్దుగా నవ్వుతూ కన్పించాడు బుజ్జి


రాంబాబు అక్కడి నుండి ఒక్క అంగలో ఆ స్తంభం దగ్గరకు వెళ్ళి బుజ్జిని ఎత్తుకొని ''అడ్ డడ్డడ్డడ్డే బుజ్జిబాబూ! ఏంటి నాన్నా అలా చూస్తున్నావ్?'' అని రెండు బుగ్గల మీదా రెండు ముద్దులు పెట్టాడు రాంబాబు


''నాన్న! పండక్కి నాకూ కొనవా బట్టలు?''


పదాన్ని పదాన్ని విరిచి ముద్దు ముద్దుగా అడిగిన కొడుకు మాటలకు ఎంతగానో మురిసిపోయాడు రాంబాబు


''ఎందుకు కొనన్నా! నీక్కాపోతే ఇంకెవరికి కొంటాను నాన్నా, ఈసారి పండక్కి నీకు మంచి బట్టలు కొంటానే సరేనా? మరి ఇక్కడ ముద్దు పెట్టు'' అని బుగ్గ చూపించాడు రాంబాబు

బుజ్జి కిలకిలా నవ్వుతూ ముద్దుగా ముద్దు పెట్టాడు









''నువ్వెళ్లి ఆడుకోమ్మా!'' అని బుజ్జిని దించేసి రాంబాబు గదిలోకి వెళ్ళి, బట్టలు విప్పేసి లుంగీ కట్టుకుని వాలుకుర్చీలో జొరబడ్డాడు

*　　*　　*

''అలా అందరూ అన్ని అడిగారు కదా, నువ్వూ అడుగు నీకేం కావాలో!'' అదోమాదిరిగా అన్నాడు రాంబాబు

''అడగమంటారా?''

భార్య ముఖంవైపు పరిశీలనగా చూసాడు రాంబాబు సుజాత మాత్రం మామూలుగానే చూసింది భర్త వైపు

''అలస్యం దేనికి? అడుగు''

''నాకేం కావాలో అడిగేముందు నేనడిగింది కొనేందుకు మీ బోనస్‌లో నాకెంత కేటాయించ గలరో చెప్పండి!''

''నువ్వడిగిందాని ఖరీదంత!''

''అలా అయితే మిగిలిన వాళ్లందరూ అడిగినవి కొనలేరేమో కదా మీరు వాళ్లకేం సమాధానం చెప్తారు?''

''అందరూ అడిగినవి కొనగలను నేను''

''ఎలా?'' ఆసక్తిగా అడిగింది సుజాత

''ఏముంది? అప్పుచేసి!'' చిన్నగా నవ్వుతూ అన్నాడు రాంబాబు ఆ నవ్వులోని విరక్తిని గమనించక పోలేదు సుజాత

''అప్పు చేయడం ఎందుకండి?''

''ఏమిటి సుజాతా నీ ప్రశ్నలు—కావాల్సిందేదో అడగ్గూడదూ!?'' కొద్దిగా చిరాకు కన్పించింది రాంబాబు కంఠంలో

''భార్య స్థానంలో ఉన్న ఆడది భర్తని ఏదైనా అడిగేముందు ఆలోచించాలి అడగడానికి అవకాశం ఉంటేనే అడగాలి లేకపోతే ఆ అవకాశాన్ని అందుకొనే మార్గాన్ని ఆలోచించాలి నేనన్నది మీరు కాదంటారా?''

''నువ్వన్నది నే నెప్పుడు కాదన్నాను సుజాతా? నువ్వు చెప్పింది నాకర్థమైంది ఆ మార్గం ఏమిటో ఆలోచించావా?''

''ఆఁ'' తల వంచుకొని నెమ్మదిగా అన్నది సుజాత

''ఏమిటది?''

''మీరేమీ అనుకోనంటే చెప్తాను''

''నేనేమనుకుంటాను సుజాతా? చెప్పు నువ్వేం చెప్పినా నేనేమీ అనుకోను, కాదనను కూడా!''

'' ఏం లేదండి అత్తయ్యగారికి మందులు కొనడం, వైద్యం చేయించడం అన్నది అనవసరం అని ఎవ్వరూ అనరు కానీ, మీ చెల్లెలికి డిస్కో వోణీ, లంగా, జాకెట్టు మీ తమ్ముడికి ఇప్పుడా డిస్కోకింగ్ ఫ్యాంటు కొనడం అనవసరం అని నా అభిప్రాయం

అంత వరకూ ఎటో చూస్తూ ఆలకిస్తున్న రాంబాబు సుజాత చెప్పడం ఆపడంతో ఆమె వైపు ఒక్క క్షణం చూసి ''ఊఁ చెప్పు వాళ్ళకవి కొనడం మానేసి నీకేం కొనమంటావో చెప్పు అలాగే చేస్తాను'' అని అన్నాడు

సుజాత భర్తవైపు కంగారుగా చూసి ''నేను చెప్పేది పూర్తిగా వినండీ పెళ్ళికాబోయే పిల్లకదా, ఇప్పుడు లంగా వోణీలు కొనుక్కునే కంటే ఒక మంచి చీర కొనుక్కుంటే మంచిది లంగా వోణీల బదులు చీర కొనుక్కోవడంలో ఓ యాభై రూపాయలు మిగుల్తాయి కూడా! ఇకపోతే, రాజుకి క్రిందటి నెల్లోనే కదా ఖరీదైనవి ఓ జత బట్టలు కొన్నారు మళ్ళీ ఈ ఫ్యాంటు దేనికి? ఆ బట్టల్ని కుట్టించుకోవనండి పండక్కి కుట్టు కూలి ఇచ్చేదురు గాని'' అని ఆగి భర్త వైపు చూసింది సుజాత

''నువ్వాలోచించిన మార్గం చాలా బాగుంది సుజాతా! ఊఁ ఆపేసావేం? చెప్పు, నేను మిగిలించాల్సినవి ఇంకా ఏమైనా ఉన్నాయా?''

''ఇంకా ఎందులో మిగులుస్తారు?''

''మన బుజ్జి బట్టల్లో ఇంకా మా అమ్మ మందుల బాకీలో''

''ఎందుకండీ అంత నిష్ఠూరంగా మాట్లాడతారు? నేనన్న దాంట్లో తప్పేమన్నా ఉంటే ముఖంమీద చెప్పేయండి గానీ, అలా అనకండి ఒక్కగానొక్క కొడుక్కి కొంటానంటే నేను వద్దంటానా? మీ అమ్మగారికి మందులు కొనద్దు, వైద్యం చేయించొద్దని నేనెప్పుడైనా అన్నానా? నేనెప్పుడు ఎవరికి ఏం చూడొద్దన్నానో చెప్పండి ఏదో మనసుపడి, ఆడదాన్నైనందుకు ఆశపడి, బోనస్ డబ్బులో పండక్కి సరదాగా ఏమైనా కొనుక్కుందామని ఇలా అంటున్నాను గానీ, వాళ్ళందరికీ ఏమీ కొనకుండా అంత డబ్బుతోనూ నాకే కొనెయ్యమని అనడం లేదుగా?'' ఏడుపు పర్యంతం అయ్యింది సుజాత

''ఇంక ఊరుకో సుజాతా! నువ్వు చెప్పినట్టే చేస్తానుగానీ ఇంక ఆ ఏడుపు ఆపెయ్! వినుగొస్తుంది అందరూ నన్ను సాధించేవాళ్ళే! నా బాధల్ని, కష్టాల్ని కనిపెట్టి మాట్లాడేవాళ్ళు ఒక్కరు ఒక్కరుకూడా లేరు అందరూ అన్నీ కావాలని అడగడానికి నేనున్నానుగానీ, నాకెవరున్నారు నాక్కావలసినవి చూడ్డానికి? ఛ ఛ! మగవాడికి మధ్యతరగతి కుటుంబంలో పెద్దవాడిగా పుట్టడం అంత దురదృష్టం మరొకటి లేదు''

సుజాత ఏడుపు ఆపేసింది

రాంబాబు ప్రక్కకు తిరిగి పడుకున్నాడే గానీ అతడిని ఆలోచనలు వెంటాడడం మానలేదు

ఇందాక సాయంత్రం గదిలో వాలు కుర్చీలో కూర్చొని పేపరు చదువుతుండగా సుజాత వచ్చింది

''కాఫీ త్రాగేరా, ఇందాక సుగుణ చేత పంపించేను'' అని అడిగింది

''ఆఁ త్రాగేను మా అమ్మకెలా ఉంది?''

''సుగుణ, రాజూ వీళ్ళెవ్వరూ చెప్పలేదా?''

''ఏమిటి?'' కొంచెం కంగారుగా అడిగాడు రాంబాబు

''ఇందాక అత్తయ్యకు కాస్త గాభరా చేసింది రిక్షామీద తీసుకెళ్ళాను చాలా మందులు రాసారు మందులు మాత్రం క్రమం

తప్పకుండా వాడమన్నారు మందులు వాడ్డం మానేయడం వల్ల అలా జరిగిందట

రాంబాబు గబగబా అక్కడినుండి తల్లి ఉన్నగదిలోకి వెళ్ళాడు

తల్లి నీరసంగా పడుకొని ఉంది చిన్నగా, నీరసంగా మూలుగుతుంది

"అమ్మా!" అని లేపబోయాడు

"వద్దు లేపకండి ఇప్పుడే పడుకున్నట్టున్నారు"

"ఆ మందులు చీటీ ఇలా ఇయ్యి తెస్తాను"

"అక్కర్లేదు లెండి ఇందాక నేను తెచ్చాను"

"డబ్బు లెక్కడివి ?"

"మన ఖాతా మందుల షాపులో తెచ్చాను పాత బాకీతో కలిపి సరిగ్గా రెండువందల రూపాయలు అయ్యింది మీ బోనస్‌లకు ఎలాగైనా ఇచ్చేయమని చెప్పాడు" అంది సుజాత

రాంబాబు మౌనంగా తన గదిలోకి వెళ్ళిపోయాడు

అప్పటినుండీ భోజనం కోసం రెండుసార్లు పిలిచేవరకూ తనలో తను ఏదో అలా అనుకుంటూనే ఉన్నాడు భోజనం అయ్యాక కూడా అతడిని ఆ ఆలోచనలు విడువలేదు

ఇప్పుడు భార్య మాటలు విన్నాక ఆ ఆలోచనల స్థానంలో కొద్దిగా బాధ, ఆదో రకమైన గుండె బరువు మొదలయ్యాయి

అందరూ అన్నీ అడిగారు ఆ అడిగిన వాళ్ళు చిన్నవాళ్ళు బాధ్యతలు, బాధలు తెలియనివాళ్ళు కానీ, సుజాత చిన్నపిల్లకాదే? భార్య స్థానంలో ఉండి భర్తకు వీలైనంత సౌకర్యాన్ని కలిగించి ఉన్నంతలో సరిపెట్టుకోవాలిగానీ తనకూ ఏదో కావాలని అందరిలా తనుకూడా వేధిస్తుంది ఏమైనా అంటే ఏడుస్తుంది

వాళ్ళడిగినవి కొనకపోతే పెద్దవాళ్ళంగా వాళ్ళను మేం ఏం చూస్తున్నట్టు ? అడిగింది కాదని, అడగనిదాన్ని కొనిపెట్టి ఖర్చు తగ్గించేది ఎవరి కోసం? తనకోసం తనకు కావాల్సినవి కొనుక్కోవడం కోసం

ఎటొచ్చీ ఏవీ అక్కర్లేనివాడిని నేనేకదా !? అన్ని ఆశల్నీ సంసారం కోసం చంపేసుకొంటున్నది నేనే కదా !?

ఏమో !?

అందిన డబ్బుని సుజాత చేతిలోనే పెట్టేస్తాను అందరికీ ఆవిడే సమాధానం చెప్పుకొని, అన్నీ ఆవిడే కొంటుంది ఎవరైనా ఏమైనా అన్నా, అడిగినా ఆవిడ్నే అడగమని చెప్పేస్తాను

కొంతసేపు ఆలోచనలు అలా సాగిపోయాక రాంబాబు నిద్రలోకి జారిపోయాడు

* * *

భార్య

ఆ రోజు సాయంత్రం ఆఫీసు నుండి వచ్చిన రాంబాబు ఎవరితోనూ ఏమీ మాట్లాడకుండా— తన గదిలోకి వెళ్ళిపోయాడు

భర్త రావడం చూసి సుజాత మంచినీళ్ళ గ్లాసుతో ఆ గదిలోకి వెళ్ళింది

"మంచినీళ్ళు తీసుకోండి "

రాంబాబు భార్య ముఖంవైపు చూడకుండా మంచినీళ్ళ గ్లాసును అందుకుంటూ "ఆ అయిదొందలూ రేడియో దగ్గర పెట్టాను ఏం చేస్తావో, ఎలా చేస్తావో, ఎవరికి ఎలా సరిపెడతావో నువ్వే చెయ్యి " అన్నాడు

"ఎందుకండీ అంత సీరియస్‌గా మాట్లాడతారు ? ఆ డబ్బు ఖర్చుపెట్టి లెక్క చెప్తాను, బిల్లుల్ని కూడా చూపిస్తాను "

"నేనవన్నీ ఏవీ అడగడంలేదు కాస్త రెస్ట్ తీసుకోనియ్, నువ్వు బయటకు వెళ్ళు " కోపాన్ని, బాధను అణచుకుంటున్నట్టుగా అన్నాడు

సుజాత బయటకు వెళ్ళబోయేంతలో "చెప్పానుగా, ఆ డబ్బు తీసుకొని వెళ్ళు " అన్నాడు విసుగ్గా

ఒక్క క్షణం భర్తవైపు చూసి ఆ డబ్బును తీసుకొని బయటకు వెళ్ళిపోయింది సుజాత

* * *

రాంబాబు సుజాత అందించిన కాగితం వైపు చూసాడు పేపర్లోంచి

"ఏమిటి ?"

"మీరు నిన్న నాకు అయిదొందలు ఇచ్చారుగా! అందరికీ అన్నీకొన్నాను ఆ వివరాలు ఇవిగో బిల్లులు "

"నేనివన్నీ అడుగలేదుగా ?" అని మళ్ళా పేపరు చదవడం మొదలుపెట్టాడు

"అడక్కపోయినా లెక్క చెప్పాల్సిన బాధ్యత నాకుంది మందుల షాపుకి రెండొందలు కట్టేసాను మీ చెల్లెలు బట్టలకి సరిగ్గా వంద రూపాయలయ్యింది బాబుకి యాభై రూపాయలు పెట్టి రెడీమేడ్ జత ఒకటి కొన్నాను చూడండి" అని బీరువాలోంచి బట్టల్ని తీసిమంచం మీద పెట్టింది

రాంబాబు ఒక్కనిమిషం తర్వాత పేపరు పక్కన పెట్టి ఆ బట్టల్ని చూసాడు

"బాగున్నాయా ?"

"వేసుకొనేది నేను కాదు కదా !? వాళ్ళకి నచ్చాయా ?"

"సుగుణను, తీసుకొని వెళ్లే కొన్నానివి బాబు బట్టలు మీకు నచ్చాయా ?"

"ఆఁ బాగానే ఉన్నాయి"

"మీ తమ్ముడికి కుట్టుకూలి కని నలభై రూపాయలు ఇచ్చాను మీకు నచ్చచెప్పడం రాదుగానీ, చెప్పే విధంగా చెప్తే వాళ్ళా అర్థం చేసుకొనేవాళ్లే !"

"ఎలాగోలా జరిగింది కదా ఇక ఊరుకో !" అని మంచం మీద వెల్లకిలా పడుకొన్నాడు

సుజాత పాత టవల్ తీసుకొని ఫ్యానును తుడవడం మొదలు పెట్టింది ఏమీ మాట్లాడకుండా

కొంతసేపయ్యాక "అందరికి కొన్నవి, ఖర్చుపెట్టినవీ చెప్పావ్, చూపించావ్! నువ్వేం కొనుక్కున్నావో చెప్పలేదేం ?"

"నేనింకా కొనుక్కోలేదు"

"ఏం ?"

"ఇవి కొనేసరికే చాలా టైమయ్యింది, విసుగెత్తింది రేపు నేనొక్కదాన్నే వెళ్లి తీరుబడిగా సెలక్ట్ చేసుకొని కొనుక్కుంటాను" అని ఆ గదిలోంచి బయటకు వెళ్లిపోయింది

సుజాత ఆ మాట అన్న తీరుకు, అలా నిర్లక్ష్యంగా వెళ్లిపోయినందుకు రాంబాబుకు చాలా చిరాకేసింది భార్య మీద గొంతు దాకా కోపం వచ్చింది

కోపంగా గోడ వైపుకు తిరిగి పడుకుండిపోయాడు

* * *

రాత్రి తొమ్మిది గంటలయ్యింది

రాంబాబు ఆఫీసు ఫైళ్లు ముందేసుకొని కూర్చున్నాడు సుజాత ఏదోపత్రిక తిరగేస్తుంది

రాంబాబు ఏదో వ్రాసుకుంటున్నాడేగానీ ఓ కంట సుజాతను కనిపెడుతూనే ఉన్నాడు సుజాత కూడా పత్రిక తిరగేస్తుందేగానీ భర్తను గమనిస్తూనే ఉంది

రాంబాబుకి చాలా ఉక్రోషంగా ఉంది నిన్నటి రాత్రి నుండీ

ఇంటి కొచ్చాక కనీసం తనేం కొనుక్కున్నదీ మాట వరసకైనా చెప్పలేదు నే నేమైనా అనుకుంటానేమోనని కూడా చూపించలేదు ఈ ఆడవాళ్ల మనస్తత్వమే ఇంత గడుసుగా ఉంటే ఏడుస్తారు, మెత్తగా ఉంటే మొండి గా తయారౌతారు అని ఏవేవో అనుకుంటున్నాడు

మరో పావుగంట అలాగే గడిచింది

రాంబాబు ఫైళ్ళన్నీ సర్దేసి భార్యవైపు చూసాడు సుజాత భర్తను గమనించనట్లుగా పత్రిక చదువుతున్నట్లు ఉండిపోయింది

రాంబాబు ఇంక ఊరుకోలేకపోయాడు

"ఒక్కదానివే వెళ్ళి తీరుబడిగా, స్పెషల్‌గా సెలక్ట్ చేసుకొని ఏదో కొనుక్కుంటానన్నావ్ కొనుక్కున్నావా ?"

"ఆఁ మధ్యాహ్నం వెళ్ళి కొనుక్కున్నాను, చూపించమంటారా ?"

"చూపించకపోయినా ఫర్వాలేదు "

సుజాత పత్రికను ప్రక్కను పడేసి, రాంబాబుకు దగ్గరగా వెళ్ళింది రాంబాబు ముఖం కందగడ్డలా ఉంది

"సాయంత్రం అనగా ఆఫీసు నుండి వచ్చి

నాతో ఏమీ మాట్లాడలేదు శ్రీవారు. ఈ మాట్లాడే మాటలకూడా అంత కోపంగా మాట్లాడ్డం ఎందుకో ! ఏం, నామీద అంత కోపంగా ఉందా ?'' అంటూ మెడ చుట్టూ చేతులు వేసి భర్తను పెనవేసుకుంది.

''కోపంగా ఉండదా మరి ?''

''ఉంటుంది మరి. అయితే మాత్రం, నువ్వేం కొనుక్కున్నావ్, ఏదీ ఇలా చూపించు అని అడగొచ్చుగా ?''

సుజాత ఆ మాట అనే తీరు, అలా అంటున్నప్పుడు ఆమె అభినయం చూడముచ్చటగా ఉండడంతో రాంబాబు కొంచెం చల్లబడ్డాడు.

''నేనడక్కుండా నువ్వు చూపించగూడదా! ఇంతకూ ఏం కొనుక్కున్నావ్ ?'' రాంబాబు కూడా సుజాత నడుమును చుట్టేసాడు.

''చీర చూపించమంటారా ?''

''చూపించమనేకదా నేనడుగుతుంది ?''

''మరి వదలండి.''

సుజాత నడుమును చుట్టుకొని ఉన్న చేతులు సుతారంగా ఆమెను విడిచిపెట్టాయి.

సుజాత బీరువా తెరచి అందులోని ఒక ప్యాక్‌ను తీసింది. రాంబాబు అప్పటికే ఆమె వెనక్కి వచ్చేసాడు.

''విప్పి మీరే చూడండి.'' అని ప్యాక్‌ను రాంబాబుకు అందించింది.

రాంబాబు ప్యాక్‌ను అందుకొని విప్పి చూసి ఆశ్చర్యపోయాడు. భర్త వైపు ఏమిట న్నట్లుగా చూసాడు.

సుజాత తల వంచుకుంది.

''ఏమిటి సుజాత ఇది ?''

''మీ కోసమే! క్రిందటి నెల ఎరియర్స్ వచ్చినప్పుడు ఓ షర్ట్ పీస్ కొనుక్కున్నారు కదా మీరు. దానిమీదకు బాగా మాచ్ అవుతుందని ఈ ప్యాంట్ పీస్ కొన్నాను. పండక్కి మీకు క్రొత్త బట్టల్లేవుగా ?''

రాంబాబు నోటి వెంట మాటలు రావడం లేదు.

అతికష్టంమీద 'సుజాత' అని మాత్రం అనగలిగేడు.


''పదిసార్లు బేరమాడితే మాట అయిదు రూపాయలకిచ్చాడు. ఇంకా అయిదు మిగిలాయి.''

''నీ కోసం ఏదో కొనుక్కుంటావను కున్నాను. నా కెందుకు సుజాతా ఇప్పుడిది ?''

''ఆఫీసుకెళ్ళేవారు, కష్టపడేవారు, పదిమందిలో తిరిగేవారు మీరు. నాకున్న చీరలు ఇప్పటికి సరిపోతాయిలెండి. అయినా నా కోసం నేనూ కొనుక్కున్నానుగా. మిగిలిన అయిదు రూపాయలు పెట్టి.''

''అయిదు రూపాయలు పెట్టి కొనుక్కు న్నావా ? అయిదు రూపాయలకు ఏమొస్తుంది సుజాతా ?''

ఇవేమన పద్యాలు



వాన రాకడ మరి ప్రాణంబు పోకడ
కానబడదు యెంత ఘనునికైన
కానవడిన మీది కలియెట్లు నడుచురా
విశ్వదాభిరామ వినురవేమ

''చాలా వచ్చాయి. ఏమేమిటో చెప్ప మంటారా ?''

''చెప్పు.''

''డజను గాజులు, కుంకుమ భరిణె, పెద్ద మల్లెపూల దండ.'' అంటూ ప్యాక్‌ను బీరువాలో పెట్టేసింది.

''సుజాతా! నువ్వెంత మంచిదానివి సుజాతా ? నీలాంటి భార్య దొరకడం నిజంగా నా అదృష్టం.'' అని సుజాతను గుండెలకు హత్తుకున్నాడు.

''అబ్బ ఊరుకోండి, తెగపొగిడేస్తున్నారు.''

''దీన్ని పొగడ్డం అనరు. ప్రేమించడం అంటారు.''

సుజాత మొగ్గలా ముడుచుకుపోయింది.

రాంబాబును మల్లెపూల వాసన మత్తెక్కించింది. ★

సీరియల్

దాగుడుమూతలు

కప్పగంతుల మల్లికార్జునరావు

(గత సంచిక తరువాయి)

ఆ కబుర్లు యీ కబుర్లు చెప్పుకొంటూ మిత్రబృందం మెల్లగా నిద్రలోకి జారుకొన్నారు

సుధాకర్‌కు ఎంతకీ నిద్ర పట్టలేదు

తెల్లవారితే తన మిత్రుడు రమేశ్‌కి సులోచనకు పెళ్లవుతుంది

అతని కళ్లముందు ఏవో దృశ్యాలు కన్పించసాగేయి మనసు అటూ — యిటూ — ఎటెటో వూగుతూనేవుంది

చివరికి ఎప్పుడు కాస్త కన్ను మూతపడిందో ?

నాదస్వర వాద్య శబ్దం వినబడి వులిక్కిపడి కళ్లు తెర్చేడు

యింకా చీకటి పూర్తిగా విచ్చుకోలేదు

బహుశా పీటలమీద కూర్చోటానికి సన్నాహాలు చేస్తున్నారేమో ? అమ్మో వ్యవధిలేదు తను వెంటనే నిర్ణయం చేసుకోవాలి

అతను చివాలున లేచాడు

గోపీచంద్ వైపు చూచాడు అదృష్టం ! అతను మెలుకువగా లేడు గోపీచంద్ తనని యింతకాలం వెనక్కి లాగిపట్టేడు కానీ తను మిత్రద్రోహం చేయలేడు చేయడు — తెల్సి తెల్సీ

సుధాకర్ వో నిర్ణయానికి వచ్చి పెద్ద పెద్ద అంగలు వేసుకొంటూ రమేశ్‌ను కల్సుకోటానికి విడిదివైపు బయలుదేరేడు

కోడి ఎక్కడో 'కొక్కొరోకో' అని అరుస్తోంది

కాకులు 'కావు కావు' మని గోల చేస్తున్నాయి !

* * *

జనార్దనంగారు మంగళ స్నానాలకు పీటలమీద కూర్చుండ బోతుండగా విడిదినుండి ఆయన్ని వొకసారి వియ్యంకుడుగారు రమ్మంటున్నారని కబురొచ్చింది

జనార్దనంగారు టైమ్ చూచుకొన్నారు

'అయ్యా ముహూర్తానికి ఆట్టే టైమ్ లేదు మీరు త్వరగా తయారుకావాలి ఇంకా ఆ శుభ ముహూర్తానికి ముందు జరుగాల్సిన తతంగం చాలా వుంది ' పురోహితుడు అలా అర్ధరాత్రి వేళనుంచి తొందర పెడుతూనేవున్నాడు

జరిగిన కథ—2. జనార్దనంగారు తమ కుమార్తె పెళ్లి వైభవంగా చేయ సంకల్పించారు పెళ్లికొడుకు రమేష్ స్నేహితులు కోరే కోరికలకు హద్దూ, పద్దూ లేకుండాపోయింది జనార్దనంగారు కూతురు సులోచన మొహంలో పెళ్లికూతురు మొహంలో వుండాల్సిన మెరుపు లేకపోవడం గుర్తిస్తారు డాక్టరు సుధాకర్ పెళ్లికూతురుని తదేకంగా చూడటం, పరధ్యానంగా ఉండటం రమేశ్ స్నేహితులు గమనిస్తారు రమేశ్‌కు ఈ విషయం చెపుతారు వారందరిలో ఈ విషయం ఆలోచనలు రేకెత్తిస్తుంది

పీటలమీద కూర్చోబోతుండగా తనకీ కబురేమిటి ?

తమ్ముళ్లు, బావమర్దుల వైపు చూచాడు జనార్దనం

'మన మర్యాదల్లో ఏ పొరపాటు రాలేదు బావగారూ' అన్నాడు రఘురామ్ బావగారి ఆలోచన అర్థం చేసుకొని

'కట్నం డబ్బు పూర్తిగా చెల్లించమని అడగటం కోసమేమో ?' రామారావు అన్నాడు ఆలోచనగా

'కట్నం డబ్బు అంతా ఎప్పుడో చెల్లించాంగా ?' సోమసుందరం అన్నాడు

జనార్దనం షర్టు తొడుక్కొని పై పంచె వేసుకొని బయలు దేరేడు అతనివెంట సోమసుందరం, రఘురామ్, రామారావు కూడా బయలుదేరేరు

ఎవరూ బయటపడటంలేదుకాని అందరి మనసులు ఏదో వుపద్రవాన్ని శంకిస్తున్నాయి

వాళ్లు విడిది చేరుకొనేసరికి, విడిదిలో మంగళ వాద్యాల శబ్దం కూడా లేదు ఎవరికివారు సీరియస్‌గా వున్నారు గుసగుసలు చెప్పుకొంటున్నారు జనార్దనం వాళ్లని చూడగానే అంతా ఆగిపోయారు

'కాఫీలు పంపేను అందేయా బావగారూ ? అదేమిటి ? ముహూర్తం దగ్గరపడుతున్నదికదా ? యింకా మంగళస్నానాలకి మీరూ కూర్చొన్నట్లు లేదే ?'

ఎవరూ మాట్లాడలేదు అందరి మొహాలు రాళ్లలా వున్నాయి

'ఎందుకో పిలిపించారుట ' అన్నాడు జనార్దనం పరబ్రహ్మ మూర్తిగారిని వుద్దేశ్యించి

'ఇలా మమ్మల్ని నమ్మించి మోసం చేయటంలో మీ వుద్దేశ్య మేమిటో తెల్సుకొందామనీ ' పరబ్రహ్మమూర్తి సీరియస్‌గా అన్నాడు

సుధాకర్ ద్వారా ఆ వార్త తెల్సినదగ్గరినుంచి అతని బుర్ర అనేక రకములైన ప్రణాళికలు వేస్తూనే వుంది లాభనష్టాలని ఆలోచిస్తోంది పైకి ఏదో అన్యాయం జరిగిపోతున్నట్లు నలుగురి కోసం అంటున్నా అతనికి మనసులో సంతోషంగానే వుంది

తను కట్నం డబ్బంతా ముందుగానే వసూలు చెయ్యటం ఎంత మంచిదయింది? అన్ని వేలూ కష్టపడని ఆర్జనే తనకు!

'మోసమా ?' జనార్దనం ఆ మాటకూడా పైకి అనలేక పోయాడు అన్నగారి తరఫున తమ్ముడు సోమసుందరం ఆ మాట అన్నాడు

'మోసమేమిటండీ ? మేం ఏ మోసం చేసేం మిమ్మల్ని ? మా అన్నగారికి మేలు చేయటం తప్ప మోసాలు చేయటం చాతకాదని మీకు తెలియదా ? ఏం జరిగిందో చెప్పండి ?'

'పాపిష్టి పనులు చేసేది మీరు ! అది నోటితో చెప్పాల్సింది నేమాను ! సరే కానియ్యండి ఏంచేస్తాం ? చెప్పక తప్పదుగా ! కానీ నలుగురిలో బహిరంగంగా చెప్పటానికి నాకు మనసు రాదండీ సోమసుందరంగారూ మేము తెల్సుకొన్న విషయం ఏమిటో మీతో చెప్తాను మీరు మీ అన్నగారితో చెప్పండి మేము చేస్తున్న యీ

అభియోగం ఎంతటి సీరియస్ అయినదో, దాని పరిణామాలు ఎంత విపరీతంగా, విషాదంగా వుంటాయో మాకు తెల్సు ఖచ్చితమైన ఆధారం వుంటేకాని మేము యిలాంటి అభియోగాన్ని యీ సమయంలో చేయమని మీరు గుర్తించుకోండి మీకు ఆ అభియోగాన్ని తప్పని నిరూపించడానికి తగిన ఆధారాలుంటే నిరూపించండి అనవసరంగా ఈ సమయంలో ఇరు పక్షాల వారం అల్లరి, రచ్చ చేసుకోటం వల్ల ఎవరికీ లాభం వుండదు కదా ? అయితే అసలు విషయం చెప్పేముందు మీకు పెద్దమనిషిగా వొక్క అభయం యివ్వగలను మీరు మేము చేసే అభియోగాన్ని కాదని నిరూపించలేని పక్షంలో మా దోవన మేము గుట్టుచప్పుడు కాకుండా వెళ్లిపోతాము మాకు తెల్సిన ఈ రహస్యాన్ని మా కడుపులో దాచుకుంటాము తప్ప పదిమందికీ చెప్పము '

'అసలు విషయమేమిటో చెప్పండీ' రఘురావ్ విసుగ్గా అన్నాడు

'తొందరపడకండి రఘురావ్‌గారూ విషయం తెల్సుకొనేదాకా ఆత్రంగానే వుంటుంది మీకు కానీ విన్న తర్వాత మన యిరుపక్షాల మధ్య మనస్పర్ధలు, గొడవలు రాకూడదు కదా ? యింతమందిమి యింతదూరం, శ్రమకోర్చి వచ్చింది మీతో వియ్యాన్ని కలుపుకొందామనేకదా ? కాని మీరు మీ స్వార్ధం చూచుకొన్నారు కానీ మా గౌరవాన్ని గురించి, మా మనోభావాలను గురించి, ఆలోచించలేదు అదే విచారంగా వుంది అయినా యిప్పుడు మేం ఎంత విచారించి ఏంలాభం లెండి ? సరే యిక అసలు విషయానికొస్తాను' అంటూ పరబ్రహ్మ మూర్తి సోమసుందరాన్ని, రఘురావ్‌ని పక్కకు తీసుకెళ్లి ఏదో చెప్పేడు

'ఛట్ ఎవరీ విషయాన్ని చెప్పిన వెధవలు ' వింటూనే మండి పడ్డాడు రఘురావ్ సోమసుందరం అతడు చేయి పట్టుకొన్నాడు

'చెప్పిన వాళ్లని తిట్టటం అనవసరం అండీ సత్యాసత్యాల విచారణ చేసుకోండి—ముందు ఉద్రేకపడితే ఏంలాభం ?'

'నిజమేకదా ?'

సోమసుందరం, రఘురావ్ లిద్దరూ జనార్దనం వద్ద కెళ్లేరు ' ఏమిటి ? ' అన్నట్లు చూచాడాయన వాళ్లవైపు

'యింటికి వెళ్దాం పదండన్నయ్యా '

జనార్దనం మనసు అప్పటికే ఎన్నింటినో శంకిస్తోంది

'సరే పదండి' అన్నట్లు వాళ్లవైపు చూచి ముందుకు అడుగు వేసేడు నలుగురూ వచ్చి నాలుగడుగులు వేసేరో లేదో వారికి ఎదురయ్యాడు గోపీచంద్

'సార్ యింకా పెళ్లిపీటల మీద కూర్చోలేదా ? ఏమయిందీ' ఆత్రంగా అడిగేడు యింతలోనే అతని దృష్టి అల్లంతదూరంలో కూర్చొనివున్న సుధాకర్ పైన పడింది

'సుధా ఎంతపని చేసేవు ?' అనుకొన్నాడు మనసులో


జనార్దనం, తమ్ముడు బావమర్దులతో, కల్సివెళ్లటం చూచాడు వాళ్ల వెనుకే నడవబోయాడతను అతని వీపుమీద చేయిపడి అతడిని ముందుకు వెళ్లకుండా ఆపింది

* * *

నలుగురు మొగవాళ్లు మగ పెళ్లివాళ్ల పిలుపునందుకొని అటు వెళ్లగానే ఆడ పెళ్లివారింట్లో కూడా కొత్తరకం అలికిడి మొదలయింది వచ్చిన బంధువులు ఎవరికి తోచిన వూహాగానాలు, వ్యాఖ్యలు వారు చేస్తున్నారు

'అసలు, చూస్తున్నానుగా — మగ పెళ్లివాళ్ల ధోరణి వచ్చిన దగ్గరనుంచీ వింతగానే వుంది జనార్దనం మంచితనం పైనెక్కి సవారీ చేస్తున్నారు ఎంత మగ పెళ్లివాళ్లయితే మాత్రంమట్కా మర్యాదా వుండక్కర్లే ? ఆ చీటీలు ఛఛ '

'నన్నడిగితేనండీ బాబాయిగారూ జనార్దనానిదే తప్పంతా వాళ్లేమిటో, వాళ్ల తాహతేమిటో తెల్సుకోకుండా తొందరపడి ఆ



వందనమమ్మా! భారతమాతా!!

వందనమమ్మా! భారతమాతా!!
మంద మంద మలయానిల జాగృత!
నిర్మల జీవన! మధుర ఫలామృత!!
సస్యశ్యామల కోమల గాత్రాని! వందన

పూర్ణజ్యోత్స్న పులకితయామిని!
పుల్లపుష్పఫల ద్రుమదళశోభిని!!
శౌచ సుహాసిని! సుమధుర భాషిణి!!
సుఖసంధాయిని! వరప్రదాయిని!! వందన

డెబ్బది కోటుల ప్రజాగళమ్ముల
శబ్దించెడి యో ప్రణవరూపిణి!
ఇబ్బడి కరవాలమ్ములు దాల్చిన
నీవా అబలవు! ప్రబల కరాళీ!! వందన

బహుబల ధారిణి! రిపుదళ వారిణి!!
కరుణా కటాక్ష వీక్షా తారిణి!!
వందే నందన వన భరతావని!
సుందరతర కుసుమోజ్జ్వల వాసిని!! వందన

నీవే విద్యవు, నీవే ధర్మము
నీవే హృదయము, నీవే మర్మము,
నీవే ప్రాణము, నీవే దేహము,
నీవే ప్రేమము, నీవే శ్రేయము!! వందన

భుజయుత శక్తియు, నిశిత మనీషయు,
హృద్గత భక్తియు, రక్తివి నీవే!
ప్రతి మందిరాంత సుందర ప్రతిమయు
దుర్గవు, దశావతారిణి నీవే!! వందన

కమలాలయ సుమవాసినివీవే
నిర్మల విద్యాదాయినివీవే
కమలవు, అమలవు, వాణివి నీవే
సుజలవు, సుఫలవు, సుకృతి నీవే!! వందన

శ్యామల వీవే, సరళవు నీవే,
సుస్మిత సురుచిర భూషిత వీవే,
ధరణివి, భరణివి, సర్వము నీవే,
ప్రణతులివే జననీ! భరతావని!! వందన

(బంకింకి కృతజ్ఞతాంజలితో)

— డాక్టర్ బొడ్డుపల్లి పురుషోత్తం

దాగుడు మూతలు

సంబంధాన్ని కుదిరించేశాడు నాకు మాటమాత్రం చెప్తే సులోచనకు లక్షణమైన సంబంధం కుదర్చకపోయానా?'

'అయిపోయిన విషయాలు వాటి మాటకేం కానీండి అసలెందుకు పిలిపించివుంటారంటారు?'

'ఆ ఎందుకో ఏముంది? కట్నం ముందుగానే ముట్టచెప్పేడాయె! మర్యాదలకేమో లోపాలేం చెయ్యకపోతుండే! పుచ్చుకొనేవాడికి యిచ్చేవాడు లోకువ మన జనార్దనం దగ్గర వచ్చినంతా గుంజాలని ఎత్తువేసి వుంటారు చూడండి ఏకారో యిల్లో అడుగుతారు!'

'కారే!'

అనంతంగా సాగుతూనే వుందా చర్చ!

'ఆ! కారే!? యిచ్చేవాళ్ళంటే హెలికాప్టర్‌కూడా అడుగుతారు! వాళ్ళికేం?'

'ఛఛ వూరుకో మామయ్య మరీ పెళ్ళివాళ్ళను గడ్డిపరకల్లా తీసిపారేస్తున్నావ్ సులోచన వింటే బాధపడుతుంది'

అయితే సులోచన యీ సంభాషణలన్నీ వినే స్థితిలో లేదు తన గదిలోకి అరుంధతితోసహా వెళ్ళి తలుపు బిగించుకొంది మిగతా స్నేహితురాళ్ళనుకూడా లోపలికి రానివ్వలేదు

'ఏమిది? యింతయు చిత్రముగ మున్నది? ముందుయొచ్చిన చెవులకన్న వెనుకవొచ్చిన గొమ్ములు వాడియందురుగదా? అయిన మన సులోచన మనకన్న యరుంధతికేల ప్రాధాన్యత నిచ్చుచుండె!' వో స్నేహితురాలు అచ్చ తెలుగులో అబ్బురపడింది

'ఏలయన యాపెదెలుగు సామెతలకన్నా ఆంగ్లేయ సామెతలకే ప్రాధాన్యతనిచ్చునేమో! యాంగ్లమున 'వోల్డ్ యీజ్ గోల్డ్' యందురు గదా?'

'అటులయిన దెలుగు యమ్మే జదువు నాపెకు దెలుగునందుకన్నా యాంగ్లమునందభిమానమెక్కువయని బోధపడుచున్నదిగదా? యిది భాషాద్రోహముగదా? యాంధ్రభాషఎడ యభిమానములేని యామె రేపు యాంధ్రభాషలో బంగారు పతకము బొందగలదా?'

'బొందలేదు — పొందగూడదు గనుక తస్మదీయ గురువర్యులు యాచార్య యానందతీర్థ జైనులుగారికిది నివేదించవలెను'

గదిలో తలుపు బిగించుకు కూర్చున్న సులోచన, అరుంధతులకు వారి చర్చలు కాని, వారు తమని గురించి ఏమనుకొంటారా అన్న విషయం కాని పట్టలేదు

వాళ్ళిద్దరూ సీరియస్‌గా మొహాలు పెట్టుకొని కూర్చున్నారు వారిమధ్య చాలాసేపు నిశ్శబ్దం నాట్యం చేసింది యిద్దరి ఆలోచన వొక్కటే అయితే సులోచన భవిష్యత్‌ను గురించి ఆలోచిస్తున్నది అరుంధతి గతాన్ని గురించి ఆలోచిస్తున్నది

'యిదంతా నావల్లే జరుగుతోంది లోచన్ సారీ!' అరుంధతి బాధాతప్త కంఠంతో అంది ఆమె కనుల ముందు జరిగిపోయిన ఏవేవో సంఘటనలు సినిమా రీలులా తిరుగుతున్నాయి

అరుంధతికి మొదటి నుంచీ చొరవ జాస్తి ఎక్స్‌ట్రావర్ట్ ఎంత వారినీ లెక్క చెయ్యదు మనసులోని మాటను దాపరికం లేకుండా అనేస్తుంది పురుషులంటే భయపడదు వాళ్ళతో చనువుగా మెలిగేది

పూవులో పూవులా, లేత తుని తమలపాకులా, అందంగా, నాజూగ్గా, సుకుమారంగా, అర్భకంగా, నోట్లో నాలుకే లేనట్లు వుండే సులోచన అంటే ఆమెకు గొప్ప ప్రేమ అంతకు మించిన జాలి

'రాజుల కాలంలో అంతఃపురాలలోని రాజకుమార్తెలు నీలాగా వుండేవారంటే అర్థమున్నదే లోచనా కానీ ప్రజాస్వామ్య యుగంలో, భారతదేశంలో అలా వుండే స్త్రీని యింటా బయటా ఎక్కడా రక్షణ లేదు వుండదు మెత్తనమ్మని మొత్తే సామెత విన్నావుగా?'

'నాకు తోడు నువ్వున్నావుగా? హాస్టల్‌లో ఘూర్కా, వార్డెన్, అందర్నీ మించి నువ్వు నాకు రక్షణ కాలేజీలో కూడా నీ రక్షణ నాకు వుందాయె పైగా మనకు బాడీగార్డులకేం కొదవ లేదుగా? బహిర్ శత్రువులను బాడీగార్డులు చూచుకొంటారు అంతర్ శత్రువును నువ్వు చూచుకొంటావు యిక నాకేం భయం?'

అలా ఏ భయం లేకుండా భద్రంగానే గడుపుతోంది లోచన

డిగ్రీ ఫస్ట్‌యియర్ అయింది సెకండ్‌యియర్‌లో వుండగా ఆ సంఘటన జరిగింది

ఆ సంవత్సరం ఎన్నికలలో వో పురుషుడికి వ్యతిరేకంగా నిలబడింది అరుంధతి ప్రత్యర్థికి డబ్బుంది డబ్బున్న అహంవుంది వూరి రాజకీయ వేత్తల మద్దతు వుంది అయితే అతనికి లేనిది శీలం మంచిగుణం విద్యార్థి కుండాల్సిన మంచి లక్షణాలేవీ లేవు కాలేజీకి సర్దాకు, రాజకీయాలకు మాత్రమే వస్తాడు అతనికో పెద్ద ముఠా వుంది ఆ

మురాలో వారందరూ అతని దయాధర్మ బిక్షల మిద బ్రతికె వారె ఆ మురా అంటే చదువు పట్ల శ్రద్ధవున్న సత్ విద్యార్థులకు సింహ స్వప్నం అలాంటి వారికి పేర్లు పెడతారు తాటేకులు కట్టి ఏడిపిస్తారు

ఆ మురా నాయకుడు ప్రతాప్

'నాకు వ్యతిరేకంగా ఎన్నికల్లో నిలబడుతున్నావుట !'' ప్రతాప్ అన్నాడు అరుంధతితో

'ఏం తప్పా ? మనది ప్రజాస్వామ్యం ?'

'అవున్లే కానీ నిలిచి ఏం సాధిద్దామని ! నాకు ఎదురు నిల్చి గెలవటమే ? నేనెవరో తెల్సుగా ?'

'తెల్సు కానీ వొక్క విషయం నేను మీమీద గెలవ్వాలని నిలబడటం లేదు గెలుస్తానన్న నమ్మకం కూడా లేదు ఎందుకంటే మీ రెవరో తెల్సునని చెపుతున్నానుగా ? నాకు ధనం లేదు మనుష్యుల సంపదలేదు '

'ఏమీ లేవని తెల్సి ఎందుకు నిలబడటం ?'

'ఎందుకంటే– దుష్టత్వం ముందు, అన్యాయం ముందు, ధనమదాధంముందు మంచి విలువలు ఎలా పడిపోతున్నాయో, తలలు వంచుకున్నాయోననన్నా జనానికి తెలియచెప్పటానికి ప్రజాస్వామం ఆరోగ్యవంతంగా నడవ్వాలంటే వోటు వేసే వయసు, ధనమే కాదు, వ్యక్తుల గలసంపద, నైతిక నిష్ఠ కూడా అవసరం అని చెప్పటానికి యిది కేవలం సింబాలిక్ ఫైట్ కొందరు విద్యార్థినీ విద్యార్థుల ప్రోత్సాహంతో నిలబడుతున్నాను మీమీద విజయం సాధించి ఏదో వొరగబెడ్తానన్న నమ్మకంతోకాదు కోరికతోనూకాదు '

'అంటే– నేనొట్టి రా వ ణా సు రు డి ని, నువ్వు రాముడికి ప్రతినిధివా ?'

'ఏమో ! ఆ పోలికలు నాకు తెలియదు '

'నాకు తెల్సు నేను చెపుతున్నాను విను నేను యీ సంవత్సరం పోటీ లేకుండా ఎన్నిక కావటానికి అన్ని సన్నాహాలూ చెసుకొన్నాను నాకు ప్రత్యర్థులనుకొన్నవారిని కొనేసుకొన్నాను హఠాత్తుగా నువ్వు రంగంలోకి దిగేవు నీ రేటు ఎంతో చెప్తే నిన్నూ కొనేస్తాను కాని కాదని మొండికేస్తే నేను రావణాసురుడిగా మారటం తథ్యం నువ్వు రాముడివవుతావో లేదో నాకు తెలియదు కానీ నువ్వు సీతమ్మవారిలాగ కష్టాలను అనుభవిస్తావు ముందే హెచ్చరిస్తున్నాను '

''బెదిరిస్తున్నావా ? యిలా బెదిరింపులతోనో, డబ్బుద్వారానో ప్రత్యర్థులను లేకుండా చేసుకొని నువ్వు గెలిస్తే మాత్రం విద్యార్థుల ప్రతినిధివి ఎలా కాగలుగుతావు ప్రజాస్వామ్య విలువలు ఏం పోషించబడ్తాయి ?''

'అడిగేవు కనుక నిజం చెపుతా నాకు ప్రజాస్వామ్యం పట్ల అసలు నమ్మకం లేదు అయితే ప్రజాస్వామ్యం ద్వారా అధికారాన్ని ఆ ప్రజాస్వామ్యం ఎటు పోయినా నేను పట్టించుకొను '

'కానీ నేను కొన్ని విలువలు యింకా నశించలేదని, కొనవూపిరితోనైనా బ్రతికివున్నాయని నిరూపించటానికి నీతో పోటీచేసి తీరుతాను '

'అనవసరంగా నన్ను రెచ్చగొట్టకు పోటీ అంటూ వుంటే ప్రచారానికి నాకు ఖర్చవుతుంది ఎందుకొచ్చిన దుర్ఖర్చు ? ఆ డబ్బు నీకిస్తాను, నీ పెళ్ళికి కట్నంగానన్నా ఉపయోగపడుతుంది తీసుకొని గుట్టుచప్పుడు కాకుండా పక్కకు తప్పుకో '

'ఎన్నికలలోనేకాదు, జీవితంలో ఎవరికీ నేను అమ్ముడుపోను వొకర్ని కొనను '

'అరుంధతీ నన్ను రెచ్చగొట్టేవు పరిణామాలు చాలా తీవ్రంగా వుంటాయి రెండు రోజులు టైం యిస్తున్నాను ఆలోచించుకో '

అరుంధతి ప్రతాప్‌తో సంభాషణంత పూసగుచ్చినట్లు సులోచనకు చెప్పింది

'అసలే అతను దుర్మార్గుడు అని చెప్పుకొంటారు అతనితో గొడవెందుకు ? పోనీ తప్పుకోరాదూ ?' సులోచన సలహా యిచ్చింది

కానీ చాలామంది స్నేహితులు అరుంధతిని పోటీ నుంచి తప్పుకోవద్దని వత్తిడి చేసేరు పైగా అప్పుడే తప్పుకొంటే అతడి బెదిరింపులకు లొంగినట్లేగా ?

ఆమె పోటీలో నిలబడింది కానీ ప్రచారం చేయలేదు తనని గెలిపించమని ఎవరినీ కోరలేదు అయితే ప్రతాప్ ఎన్నికల ప్రచార యంత్రాంగాన్ని మొత్తం దించాడు బోలెడంత ఖర్చుపెట్టేడు

కానీ చివరికి విద్యార్థినీ విద్యార్థులు అత్యధిక మెజారిటీతో అరుంధతిని గెలిపించారు

ఆమె గెలుపును 'మౌన విప్లవం' అన్నారు కొందరు

'వోటర్ల లాగానే కాలేజీ విద్యార్థినులూ ఎదిగిపోయా(రోయ్ నా డబ్బు తిని ప్రత్యర్థికి వోటు వేసేరు' మండిపడ్డాడు ప్రతాప్

'దసరా శెలవులిచ్చేలోగా 'దాని' మీద పగ తీర్చుకుంటాను శపథం చేసేడు ప్రతాప్ మిత్రుల వద్ద మందు కొట్టి

'ఆ ప్రతాప్ ఏదో శపథం చేసేట్ట గదా ? నీకెందుకొచ్చిన రాజకీయ గొడవలు చెప్పు ?' సులోచన భయపడూ అంది


'ఏడ్చాడు వోడిన వాడల్లా అలాగే శపథం చేస్తాడు అదో గొప్ప మానసిక తృప్తి నువ్వేం భయపడకు' అరుంధతి అభయమిచ్చింది


అయితే సులోచన అరుంధతికి ఎప్పుడేం జరుగుతుందోనని మనసులో భయపడూనే వుంది

భయపడూండగానే జరుగకూడనిది జరిగిపోయిందా రోజు

* * *

తలుపు తట్టిన శబ్దమయింది





ఆలోచనలో నుంచి బయటపడి స్నేహితురాళ్ళిద్దరూ వొకర్నొకరు చూచుకొన్నారు

'లోచనా అతడు మనల్ని గుర్తుపట్టేడనే నా అనుమానం '

'గుర్తు పట్టే పట్టనియ్ అరూ అసలు మనం యింతవరకూ చేసిన పెద్ద పొరపాటు సత్యాన్ని దాచటమే నా అంతట నేనుగా జరిగిందంతా నాన్నగారికి ఎప్పుడో చెప్పివుండవల్సింది అలా చెప్పివుంటే ఈవేళ నేను, నాన్న, ముద్దాయిల్లా నిలబడవల్సి వచ్చేదికాదు కదా ? ఏం జరిగితే అది జరుగుతుంది భయపడి ఎంతకాలం దాక్కుంటాం తలుపు తియ్ అరూ !'

అరుంధతి వెళ్ళి తలుపు తీసింది

సోమసుందరం, రఘురాం లోపలికి ప్రవేశించారు

'అమ్మా ! సులోచనతో మేము కాస్త మాట్లాడాలి మీరు కాస్త '

'అక్కర్లేదు బాబాయ్ మీరు మాట్లాడాల్సిందేమిటో మాట్లాడండి బాబాయ్ అరుంధతికి నన్ను గురించి అన్నీ తెల్సు '

సులోచన ప్రదర్శిస్తున్న ధైర్యానికి అరుంధతి యిప్పుడు ఆశ్చర్యపోసాగింది

'అమ్మా లోచనా ! పెళ్ళివాళ్ళు నీ శీలంమీద చాలా ఘోరమైన నిందవేస్తున్నారమ్మా ! నోటితో చెప్పటానికి మాకే నోరు రావటం లేదు' రఘురావ్ ఆ మాటలంటూ ఆగేడు

వొక్కక్షణం ఆ గదిలో భయంకర నిశ్శబ్దం

'లోచన నిర్దోషి సార్ ఫలితం సత్యమైనా, కారణం తెలియని స్థితి ఆమెది అసలా ఘోరం నా వల్లే ఆమెకు జరిగింది నాకని వుద్దేశ్యించబడ్డ శిక్ష అది ఫలితాన్ని లోచన అనుభవించింది '

'అంటే అంటే వాళ్ళన్నట్లు లోచన '

'వాళ్ళనేది అంతవరకే అవుతే అది సత్యమే బాబాయ్ నేను నేను డాక్టర్ సుధాకర్ చెప్పింది సత్యమే బాబాయ్ '

ఆమె ఆ మాటలంటూ వెక్కి వెక్కి ఏడ్చింది ఏడుస్తూ ఏడుస్తూ స్పృహ తప్పి పడిపోయింది

* * *

'సుధా ! ఛీ ఛీ ఎంత పని చేసేవు ? సిద్ధాన్ని కుక్క ముట్టినట్లు చేసేవు ' అలా గోపీచంద్ అనటం యిది ఎన్నోసారో?

సుధాకర్ మాట్లాడలేదు మిత్రబృందంలో మిగతా సభ్యులు కూడా పెట్టేలు బెడ్డింగులు సర్దుకొంటూ గోపీచంద్ గోడును యింతవరకు పట్టించుకోలేదు

'ఏంట్రా ? నువ్వు గింజుకొంటున్నావ్ యిందాకటినుంచీ పెద్ద రచయితవి – ఆదర్శాలంటావ్ ? వాడికి తెల్సిన సత్యాన్ని చెప్పి వో మిత్రుడికి మేలుచేయటం తప్పంటావా ? నువ్వయితే మిత్రద్రోహం చేస్తావా ?' నిరంజన్ అన్నాడు

'అలా గడ్డిపెట్టరా వెధవకి అసలే సుధాకర్‌గాడు మనోవేదనతో ఫీల్ అయి ఛస్తుంటే జోరీగలాగా వీడి గొడవొకటి ?' సుబ్బారావు

'అయినా కవికులతిలకా రమేశ్‌గాడికి, సుదాకర్‌కి, యింకా వుంటే మాకూ 'అయ్యో రమేశ్‌గాడి పెళ్ళి తప్పిపోయిందే' అన్న బాధ వుండాలి కానీ నీవెందుకురా ? రచయితవి యిలాంటి పెళ్ళిళ్ళు లక్ష చేస్తావ్ ? లక్ష చెడగొడ్తావ్ వూహల్లోనేగా అంతా' భీమసేన్ కలుగుచేసుకొన్నాడు

'కానీ యిది వాస్తవ జీవితం కథలో పది అబద్ధాలు చెప్పయినా, పదిహేను అవాస్తవిక సంఘటనలు సృష్టించి అయినా కథాగమనం యొక్క బలాన్ని పెంచటం ముఖ్యం పాఠకులలో ఆసక్తిని నిలపటం అక్కడ అవసరం కానీ యిక్కడ జీవితాల్ని నిలపటం ముఖ్యం వొక చేదు సత్యాన్ని చెప్పి వో స్త్రీకి కాబోయే పెళ్ళిని ఆపి ఆమె జీవితం విషాదభరితం చేసేకన్నా నాలుగు అబద్ధాలు చెప్పయినా ఆమె మెళ్ళో మూడుముళ్ళు పడేలా చేయటం ప్రధానం సుధాకర్ చెప్పిన చేదు

సత్యంవల్ల ఏమయిందో చూస్తున్నారుగా ? కళ కళలాడాల్సిన కళ్యాణ మండపం కళాహీనం అయింది రేపు ఆ పెళ్ళికూతురు జీ వి త ం ఏమవుతుందో ? ఆమెను యింత అల్లరి జరిగేక ఎవరు పెళ్లి చేసుకొంటారు యింక ?'

'అందుకని ? ఆమెకు పెళ్లికాదని రమేశ్ చెడిపోయిన ఆడదాన్ని పెళ్లి చేసుకోవాలంటావా? అంత జాలివున్న వెధవవయితే ఆ అమ్మాయిని నువ్వే చేసుకోరాదూ ? కబుర్లు చెప్పటం కాదురోరేయ్ యితరులకి ఆదర్శాలు చెప్పటానికేం ? పైసా ఖర్చులేనిపని ఆచరించటమే కష్టం వీడి మాటలకేంకానీ సుధా నువ్వు తయారుకారా వెళ్దాం వాళ్లంతా మనకోసం ఎదురు చూస్తుంటారు మగపెళ్లి వాళ్లమంతా వొక్కసారే వూరినుంచి 'వాకవుట్' చేస్తే మంచిదికదా ? లేవండి లేవండి '

'మరి ఆ గోపీచంద్‌గాడి సంగతేమిటి ? ఏరా బాబూ ?'

'భీమసేన్‌గాడు మంచికే కాని చెడుకేకాని మంచి సలహా యిచ్చాడురా వాడి ఛాలెంజ్‌ని నేను స్వీకరిస్తున్నాను ఆ అమ్మాయిని నేనింతవరకు చూడలేదు కానీ యిప్పుడే వుదయిస్తున్న ఆ సూర్యుడి మీద ప్రమాణంచేసి చెప్తున్నాను నేను ఆ అమ్మాయికి అభ్యంతరం లేకపోతే పెళ్లి చేసుకొంటాను మీరు వుండాలనుకొంటే వుండండి లేకపోతే వెళ్లండి కానీ నేను మాత్రం మీతో రాను '

గోపీచంద్ చివాలున లేచి ఆడపెళ్లి యింటివైపు నడవసాగేడు దూరంగా ఆలయంలో దేముడికి సుప్రభాతం ఆరంభమయింది

3

పక్షవాతం వచ్చిన వ్యక్తికి ఏదో మంత్రశక్తివల్ల పరుగెత్తే శక్తి వచ్చినట్లయింది

అంతవరకు దిగాలుపడి కూర్చున్న పెళ్లి యిల్లు క్రమంగా చైతన్యం పుంజుకోసాగింది

మంగళవాద్యాలు మోగేయి మళ్లీ గాడి పొయ్యిలో నివురుకప్పి పోతున్న నిప్పు కణకణ మండసాగింది పురోహితుడు గడియారం చూచుకొంటూ ఏవో గుణిస్తున్నాడు పిల్లలు, పెద్దలు స్నానాలకు, అలంకరణలకు హడావుడి పడుతున్నారు

విచారానికి, సంతోషానికి మధ్యగల తేడా ఎంత ?

జనార్దనంగారు జరిగిందాన్ని, జరగనున్నదాన్ని దేన్నీ ఆకళింపు చేసుకొనే స్థితిలో లేడు

జరిగింది, జరగనున్నది ఏవీ తాను వూహించినవి కాదు తాను నిమిత్తమాత్రుడు ఏది ఎలా జరగాలో అది అలా జరుగుతుంది తను తాపత్రయపడటంకాని, బాధపడటంకాని అనవసరం

ఆయన అలా వేదాంతంగా ఆలోచించి మనసును సర్దిచెప్పు కొన్నాడు

గోపీచంద్ వచ్చి తన ఆలోచన చెప్పినప్పుడు ఆయన నివ్వెర పోయాడు మనసులో ఎన్నెన్నో ఆలోచనలు సందేహాలు ? కానీ రఘురాం, సోమసుందరం, రామారావు యిత్యాదులు గోపీచంద్ ఔన్నత్యాన్ని పొగిడి, దొరికిన ఆ అవకాశాన్ని వుపయోగించుకోటం మంచిదని సలహా యిచ్చారు అతడిని అంగీకరింపచేసేరు

అతను ఉన్నతుడు కావచ్చు కానీ తన కూతురు ?

'అరుంధతి ఆదే లోచన స్నేహితురాలు జరిగిందంతా చెప్పిందికదా అన్నయ్యా సులోచన తప్పేముంది ? ఆమెకు తెలీకుండా జరిగిన తప్పుకు ఆమెకు వాళ్లు అంత పెద్ద శిక్ష విధిస్తారా ? యిది అన్యాయం వాళ్లకి బుద్ధి వచ్చేలా చేయాలంటే యీ పెళ్లి వెంటనే జరిగి పోవాల్సిందే '



ఇటీవల "సహృదయ సాహితి" (విశాఖపట్టణం) ఆధ్వర్యంలో సినీ నటుడు శ్రీ ధూళిపాళను ఫిల్మ్ సెన్సార్‌బోర్డు సభ్యులు శ్రీ టి సుబ్బరామిరెడ్డి స్వర్ణ సింహతలాటంతో ఘనంగా సన్మానించారు, శ్రీ ఎస్ కె సోమయాజులు, శ్రీ ఎమ్ ఎస్ ప్రసాద్, (జిల్లా జాయింట్ కలక్టర్)గార్లని కూడా చిత్రంలో చూడవచ్చు

దాగుడుమూతలు

జరుగుతోంది కానీ సులోచన అభిప్రాయం ఎవరైనా తెల్సుకొన్నారా ? సులోచన ఎంత బాధపడుతుందో ?

'బాబాయ్‌గారూ' జనార్దనం ఆలోచనలోనుంచి బయటపడ్డాడు అరుంధతి

'ఏమ్మా ?'

'మీరు సులోచనను వొక్కసారి వోదార్చాలి బాబాయ్‌గారూ పైకి గంభీరాన్ని నటిస్తున్నా సులోచన మనస్సు వెన్నపూస లాంటిది జరిగినదానికి మీరెంత బాధపడుతున్నారోనని, తను బాధపడుతున్నది మీకు మొహం చూపలేకుండా వున్నది లోచన తప్పేంలేదు బాబాయ్‌గారూ తండ్రిగా మీరే ఆమె స్థితిని అర్థంచేసుకొని క్షమించలేకపోతే రేపు భర్త ఎలా క్షమిస్తాడని ఆమె ఆశిస్తుంది ?'

'పదమ్మా వెళ్దాం'

సులోచన తండ్రిని చూడగానే కౌగలించుకొని బావురుమని ఏడ్చింది

'నేను చేసిన తప్పు వొక్కటే నాన్నా జరిగిన వత్యాన్ని మీకు చెప్పకపోవటం దాన్ని ఆరోజే చెప్పినట్లయితే మీకు యివాళ యీ అవమానం తప్పి వుండేది నన్ను క్షమించు నాన్నా '

'మీకు చెప్పవద్దని సలహా యిచ్చినది నేనే బాబాయ్‌గారూ యిలా జరుగుతుందనుకోలేదు పెళ్ళి అవుతే అంతా సమసిపోతుందను కొన్నాను ఎంతమంది పురుషులు వివాహానికి ముందు యువతులతో ప్రేమ కలాపాలు సాగించటంలేదు ఎందరు అమాయక స్త్రీలకు గర్భాలు చేయటం లేదు తెల్సి తెల్సి అదో పెద్ద గొప్ప అయినట్లు పురుషులు అలా చేస్తున్నారే ! వాళ్ళకి పెళ్ళి కావటంలేదా ? మరి ఈ సులోచన ఐచ్ఛికంగా ఆ పని చేయలేదు అసలు అలా జరిగిందన్న స్ఫురణే ఆమెకు లేదు మరి కొంగులో దాచిన నిప్పులా అది యిప్పుడు ఎందుకు మండాలి ? ఆమెను ఎందుకు దహించివేయాలి ? యిదేం న్యాయం ?"

దుఃఖమంతా తనదే అయినట్లు ఏడవసాగింది అరుంధతి కూడా కన్నీటి తెరలు ! ఆ తెరలపైన దృశ్యాలు !

"ఊరుకోమ్మా నా కూతురెలాంటిదో నాకు తెల్సు నా కామెపై అనంతమైన విశ్వాసం వుంది నా బంగారు తల్లి తెల్సి ఏ తప్పూ చేయదు జరిగిందేదో జరిగిపోయిందిగా ? దాన్ని గురించి విచారించి ఏం లాభం ? జరగాల్సిన దాన్ని గురించి, జరిగేదాన్ని గురించి అవసరమైతే ఆలోచించండి '

'ఆలోచించాం నాన్నా అతనెవరో నన్ను చేసుకొంటానని ముందుకొచ్చాడు మీరు అంగీకరించారు పెళ్ళికి ఏర్పాట్లు జరుగుతున్నాయ్ మళ్ళీ ? కానీ తెల్సి తెల్సి నేను వొకసారి చేసిన పొరపాటునే మరోసారి చెయ్యను నాన్నా నేను అతనితో వోసారి మాట్లాడాలి ఆ తర్వాతనే పెళ్ళి '

'అలాగేనమ్మా అతడిని అభ్యర్ధించి పంపిస్తాను '

జనార్దనం వెళ్ళిపోయాడు తర్వాత కొద్దిసేపటికే గోపీచంద్ వచ్చాడు

'నా పేరు గోపీచంద్ సులోచన మీరేననుకుంటాను రమేశ్‌తో మీ పెళ్ళి నిమిత్తం అతడి స్నేహితుడిగా వచ్చాను మీకు జరిగిన అన్యాయాన్ని చూచాను పెళ్ళికొడుకుగా మారేను మీకు అభ్యంతరం లేదుగా ?'

'జాలితో, త్యాగ భావనతో చేసుకొన్న పెళ్ళి '

'ఆగండి నా మాటల్లో మీకా భావన కలిగిందా? క్షమించండి '

'లేకపోతే సులోచనను మీరెందుకు చేసుకోవాలన్న నిర్ణయాని కొచ్చేరు ? మీ మాటలని బట్టి ఆమెను మీరు చూడనైనా చూడలేదని తెలుస్తోంది కనుక ప్రేమించే అవకాశం లేదు '

'నిజమే నేను ఆమెను ఇప్పుడే చూస్తున్నాను కానీ నేను ఆమెను గురించి మిగతావారు చెప్పుకొంటుండగా చాలా విన్నాను ఆమె అదంలో, చదువులో, విజ్ఞానంలో, కులంలో, ధనంలో నా కన్నా ఉన్నతురాలుగా గ్రహించాను నాకన్నానే కాదు రమేశ్ కన్నా కూడా చాలా



Often, fun is measured in handfuls.



NP Mini CHEWING GUM

Pioneers in chewing gums and bubble gums.

Manufactured by: **NATIONAL PRODUCTS,** Bangalore 560 032.

Dattaram-NP1/82

హిందీ చిత్ర విచిత్రాలు

★ ఆవో ప్యార్ కరేఁ ప్రయివేట్ లైఫ్ చిత్రాల పోస్టర్లలోని అసభ్య దృశ్యాలపై బొంబాయి భారతీయ జనతా యువ సమితి వారు నల్లని తారు పూశారు తేరే బాహోఁ మేఁ భానర్లను చించేశారు ఆ కారణంగానే తేరే బాహోఁ మేఁ బాజీ హమ్ రహేనా తుమ్ పోస్టర్లను స్టేషన్లలో ఉంచడానికి రైల్వే శాఖ వారు అనుమతించలేదు

★ ప్రసాద్ ప్రొడక్షన్ వారు ఆగస్టు నుంచి మొదలెట్టే మేరా ఘర్ మేరీ బచ్చే చిత్రంలో రాజ్ బబ్బర్ ద్విపాత్రదారి స్మితా పాటిల్ నాయిక చంద్రవోహ్రా దర్శకుడు

★ నికీ తాషా కుక్కింగ్ రేంజ్‌లు నేడు విరివిగా విక్రయమవుతున్నాయి రాజ్‌కపూర్ మనవడు నికీ మనుమరాలు తాషా ఈ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాజ్ కపూర్ కూతురు రీతు నందా

★ మే 9న బొంబాయి మెహబూబ్ స్టూడియోలో హోషియార్ చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం అదే సమయానికి అక్కడే ఆ చిత్రానికి కిశోర్ కుమార్ పాడే పాట రికార్డింగ్ కిశోర్‌తో ఒకాయన ఇదే స్టూడియోలోనే షూటింగ్ ప్రారంభోత్సవానికి మీరు కూడా రావచ్చు కదా? అని అడిగితే కిశోర్ ఎందుకండీ అక్కడ అందరి ఎదుట లేని నవ్వు తెచ్చుకుని నటించాలి అన్నాడట అందుకా వ్యక్తి మీకిదేం కష్టం? నటనలో కూడా మీరు నిష్ణాతులు కదా? అన్నాడట అది నిజమే అనుకోండి కాని ఎవ్వరూ వారితో షికం ఇవ్వనప్పుడు నేనెందుకు వృధాగా నటించాలి? అని కిశోర్ జవాబిచ్చాడట కె రాఘవేంద్రరావు దర్శకత్వం నెఱపే పద్మాలయా వారి హోషియార్ చిత్రంలో హిందీ సినిమా రంగానికి పూర్ణిమ పరిచయం గావింపబడుతోంది

★ ఇప్పటి నలుగురు మల్టీ స్టారర్ డైరెక్టర్‌లలో ఒకరైన రాజకుమార్ కోహ్లీకి బాల్యంలో సినిమాలంటే ఎంత పిచ్చుంటే చదువుకునే పుస్తకాలను కూడా అమ్మేసి తన అభిమాన హీరోలు దేవ్ ఆనంద్ రాజ్‌కపూర్ రాజేంద్ర కుమార్‌లు నటించే చిత్రాలను తెగ చూసే వాడట ఒక రోజు తండ్రి కోప్పడితే ఇంటి నుంచి పారిపోయి అతను బొంబాయి చేరుకుని అంచెలంచెలుగా సినిమా రంగంలో పైకొచ్చి నేడు సుప్రసిద్ధ దర్శకుల జాబితాలో చేరిపోయాడు

★ సెట్‌లో వుంటే నా వయసు తిరగబడుతుంది అంటారు ప్రఖ్యాత దర్శక నిర్మాత వి శాంతారాం ఈయన వయసు 83!

★ నటి స్వప్న అసలు పేరు మంజరి దోడి

★ కళాదేవత అనే హిందీ చిత్రం ప్రకటన ఒక ఆంగ్ల సినిమా పత్రికలో వెలువడింది అది ఎంత తమాషాగా ఉందంటే కద ఢిల్లీ ఫిలిమ్స్ కథా విభాగం స్క్రీన్‌ప్లే ఢిల్లీ ఫిలిమ్స్ స్క్రీన్‌ప్లే విభాగం సంభాషణలు ఢిల్లీ ఫిలిమ్స్ సంభాషణల విభాగం గీతాలు ఢిల్లీ ఫిలిమ్స్ గీతాల విభాగం వగైరా వగైరా !

సినిమా

"పిచ్చి మాలక్ష్మి" చివరి షెడ్యూల్

'పూర్తిగా గ్రామీణ వాతావరణంలో తయారైన చిత్రం. జులై 16 నుంచి 25 వరకు ఆఖరి షెడ్యూల్‌ను పూర్తి చేశాం.' అన్నారు డాక్టర్ రంగారావు. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వం నెరిపిన జనప్రియ ఆర్ట్ క్రియేషన్స్ వారి పై చిత్రంలో జయచిత్ర, శ్రీధర్, రాజేష్, రాజ్యలక్ష్మి, నూతన్ ప్రసాద్, పద్మనాభం, మాడా, పి. జె. శర్మ, జయవిజయ, జయశీల పాత్రధారులు. చక్రవర్తి సంగీతం, సుఖదేవ్ ఛాయ, ఎ. వెంకటేశ్వర రావు శిల్పం, దయాసాగర్ సహకార దర్శకత్వం, డి. వెంకటరత్నం కూర్పుతో కె. విశ్వనాథం సహ నిర్మాత. 'సెప్టెంబరులో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం,' అన్నారు నిర్మాత షేక్ సర్వర్.



"పిచ్చి మాలక్ష్మి"లో శ్రీధర్, జయచిత్ర


కోడి రామకృష్ణ దర్శకత్వంలో "ఎన్. జి. ఓ."

'చంద్రమోహన్ సరసన అరుణ, కోడి రామకృష్ణ సరసన తులసి నాయికలు,' అన్నారు ఎం. శ్యామలారెడ్డి. ఈమె సమర్పించే లలిత కళాంజలి పిక్చర్స్ వారి "ఎన్. జి. ఓ."లో గొల్లపూడి మారుతీరావు, సుత్తి వీరభద్రరావు, అశ్విని, శ్యామల గౌరి, ఈ చిత్రానికి సంభాషణల కర్త అయిన పరనాధరావు నటిస్తారు. జె.వి. రాఘవులు సంగీతం, పి. లక్ష్మణ్ ఛాయ, గమిడి కనకేశ్వర రావు సహ దర్శకత్వం, తోట రామకృష్ణ సహకార దర్శకత్వంతో జులై 18 నుంచి ఆగస్టు 18 వరకు ఒకే షెడ్యూల్‌లో చిత్రీకరణ ముగుస్తుందని నిర్మాతలు వాకాడ సూర్యకాంతమ్మ, జాస్తి కవిత తెలిపారు.

"పగబట్టిన పులి"

'చిత్ర విచిత్రంగా సాగే ఫక్తు మాస్ పిక్చర్,' అన్నారు కోమలబాబు. ఈయన సమర్పించే కె. కె. ఆర్ట్స్ వారి పై చిత్రంలో, రాధ, నళిని, ఊర్వశి, మంజు, మోహన్, విజయకాంత్, పాండ్యన్, ఎస్. వి. శేఖర్, జయశంకర్‌తో పాటు సింహం, పులి, ఏనుగు, ఎలుగుబంటి, కుక్క, ముంగిస, పాము పాల్గొన్నట్లు నిర్మాతలు కోమల సత్యనారాయణరావు, డి. పి. రాజు తెలియజేశారు. ఆరుద్ర, వేటూరి పాటలు రాశారు. రామనారాయణ దర్శకుడు.

"నాగు"లో రాధ, చిరంజీవి.





ఎక్కువ మంది కొత్త నటీమణులకు అవకాశం ఇవ్వాలని ఇట్లా తీస్తున్నా ఎవరికీ డబ్బులివ్వకుండా!

మోహన్‌బాబు చిత్రావళి

కె ఎస్ ఆర్ దాస్ దర్శకత్వ లో శ్రీ లక్ష్మి ప్రసన్న పిక్చర్స్ భలే రాముడు దాసరి దర్శకత్వంలో తిరుగుబాటు జి ఎ శేఖర్ దర్శకత్వ లో వ రో మొనగాడు తుది మెరుగులు దిద్దుకుంటున్నాయి గమిడి కృష్ణ దర్శకత్వంలో పాపికొండలు భాస్కరరావు దర్శకత్వ లో గృహలక్ష్మి నిర్మాణంలో ఉన్నాయి


ఎ పూర్ణచంద్రరావు
సమర్పించు
బాబు ఆర్ట్స్ చూడండి!
ఇల్లాలు ప్రియురాలు
నిర్మాత జి బాబు
దర్శకత్వం ఎ కోదండరామిరెడ్డి
సంగీతం చక్రవర్తి
SREE PUBS


కె నరసింహంనాయుడు
సమర్పించు
దాసరి నారాయణరావు
YUVA CHITHRA
యువచిత్ర కంబైన్స్
అభిమన్యుడు
నిర్మాత: కె. మురారి
సంగీతం: కె.వి.మహదేవన్
LAKSHMI PUBS

స్వాతి జల్లు

సీరియల్

రావినూతల సువర్ణ కన్నన్

(గత సంచిక తరువాయి)

కాలం వేగంగా ముందుకు సాగిపోతోంది

రఘు జాడలేదు! అతని పరీక్షా ఫలితాలు తెలిశాయ్

అతను బి కాం. ఫస్ట్‌క్లాస్‌లో పాసయ్యాడు.

"ఎక్కడున్నాడో బిడ్డ!, అసలు జీవించి ఉన్నాడో లేదో!" ఆ రోజంతా ఏడుస్తూనే ఉంది దుర్గమ్మ

పైకి బింకంగావున్నా అంతకన్నా తక్కువ బాధేంపడలేదు ముకుందంగారు వారిద్దరికీ ధయిర్యంచెప్తూ తన బాధని దిగమింగింది పావని

ఆ రోజు దుర్గమ్మగారు కాస్త నలతగా ఉంటే వంట పావనే చేస్తోంది. ముకుందంగారు పూజలో కూర్చున్నారు

"పోస్ట్" అనేసి ఓ కవరు విసిరి వెళ్ళిపోయాడు పోస్ట్‌మేన్ అది తీసి తన పేరే ఉండటంతో కుతూహలంగా విప్పిచూసిన పావని ఆనందంతో ఓ కేక పెట్టింది

పడుకునిఉన్న దుర్గమ్మ, పూజలోంచి ముకుందంగారు ఆ పిల్ల కేకకి ఆదుర్దాగా పరిగెత్తుకొచ్చారు

"మామయ్యా! మన రఘు! అత్తా మన రఘు! మన రఘు క్షేమంగానే ఉన్నాడత్తా!" ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అయిపోతూ అంది పావని

ఆనందంతో ఆ దంపతుల నోటిమాట రాలేదు. పావని మాటలు పన్నీటి జల్లులా తోచాయి వారికి

"తొందరగా చదువుతల్లీ!" ఆనంద భాష్పాలని కండువాతో అద్దుకుంటూ కుర్చీలో కూలబడ్డారు ముకుందంగారు

"చదవ్వే! నా తండ్రి ఎలా ఉన్నాడో చదివి చెప్పమ్మా!" అంది దుర్గమ్మ భర్త కుర్చీదగ్గరే కింద చతికిలపడుతూ

ప్రియమైన పావనీ!

నీకు పెళ్ళయిపోయింది! ఇలాంటి ఉత్తరం రాయకూడదు! అసలు నువ్వు ఇక్కడవున్నావో వేరే ఇంటికి వెళ్ళిపోయావో తెలియదు! అలా వెళ్ళిపోయినా ఎప్పుడో ఒకప్పుడు అమ్మదగ్గరికి రాకపోవు అప్పుడు ఈ ఉత్తరం చదివి చించెయ్యి!

నేను ఇప్పుడు రాసేదంతా నా తల్లిదండ్రుల మీద, నేను చూడని ఆ దైవం మీదా, నేనారాధించిన నా పావని మీదా ప్రమాణం చేసి నిజమేనని చెప్తున్నాను! అర్థం చేసుకో!

జరిగిన కథ—4 : కొన్ని వ్యాపార సంస్థలకు యజమానురాలయిన మాధవికి మేనకోడలు వాసంతి వాసంతి, ప్రతాప్‌ల ప్రేమ ఉదంతం తెలుసుకొన్న మాధవి ప్రతాప్‌ను తమ ఇంటికి తీసుకొనిరమ్మని వాసంతితో చెపుతుంది. ప్రతాప్‌ను చూసిన మాధవి తన మేనకోడలి సెలక్షను బాగుందని మనస్సులోనే మెచ్చుకొంటుంది ప్రతాప్ అన్న రాజారావని తెలుసుకొని, ఈ పెళ్లి జరగదని వాసంతితో చెపుతుంది తను పెళ్లి చేసుకోవాలనుకుంటున్నట్లు వాసంతితో చెపుతుంది మాధవి ప్రతాప్, వాసంతిలు తమ పట్టుదలలు వదలకపోవడంతో వారి పెళ్లికి అంగీకరిస్తుంది మాధవి వాసంతి తన మేనత్త పెళ్లి చేసుకోబోతున్నట్లు చెప్పిన మరుక్షణం నుంచి ప్రతాప్ కనుపించడం మానేస్తాడు ప్రతాప్ ఇంటికి వెళ్లిన వాసంతి అవమానాల పాలవుతుంది వీటికంతా కారణం మాధవే అని ఆమెను నిందిస్తుంది వాసంతికి పరంధామయ్యగారు ఒక కధను చెప్పటం ప్రారంభిస్తారు అనాధయిన పావని ముకుందరావు దంపతుల ఆశ్రయంలో ఉంటూంటుంది ముకుందరావు కొడుకు రఘు ఇంటినుంచి పారిపోతాడు పావనికి లాటరీలో 10 లక్షల రూపాయలు వచ్చాయని తెలుసుకున్న చలపతి ఆమెని ప్రేమించినట్లు నటించి పెళ్లి చేసుకోవాలన్న ఎత్తుని, పావని, కల్పనలు తమ పై ఎత్తుతో బెడిసికొట్టిస్తారు

నేను నిన్ను చిన్నతనం నుంచీ గాఢంగ ప్రేమించాను

"లగూ! ఈ గౌనెయ్యవూ!" అంటూ నాచేత గౌను తొడిగించుకునేప్పట్నించి నువ్వంటే నాకెంతో ఇష్టం! అది క్రమేపీ పెరిగి మధురమైన ఆరాధనగా మారిపోయింది.

నువ్వు తాటాకుల మీద కూర్చున్నప్పుడు, అలవోకగా, సిగ్గుగా నాకేసి చూసినప్పుడు నా గుండె చిత్రంగా స్పందించేది! పావని నాది! అనిపించేది! నాలాగే నువ్వూ భావిస్తున్నావని పొరబడ్డాను

ఈ వయస్సులో ప్రేమలాంటి మాటలు నా నోట వస్తే హాస్యాస్పదంగా ఉంటుందని నేను గ్రాడ్యుయేట్‌ని అయేవరకూ ఆగాను!

పరీక్షలు కాగానే నా మనసు ముందు నీకు నీ ద్వారా అమ్మకి, ఆపై నాన్నకీ తెలియజేసి నిన్ను నా దాన్నిగా చేసుకుందామనుకున్నాను!

పరీక్షలయ్యాయి!

సమయం కోసం ఆర్తిగా ఎదురు చూసే నాకు పిడుగులాంటి వార్త ఎదురైంది

అదే చలపతిగారు నిన్ను కోరి చేసుకుంటున్నారనీ, దానికి నువ్వూ, నాన్న, అమ్మా అందరూ అంగీకరించారనీను!

నాకు పిచ్చి పట్టినట్లయింది!

ఎలాగైనా ఓసారి వంటరిగా కలిసి నా మనసు నీ దగ్గర విప్పి చెప్పుకోవాలనుకున్నాను! కానీ సందర్భం కుదరలేదు నువ్వు బాగా గుర్తు తెచ్చుకో! "ఆయన్ని చేసుకోవడం నీకిష్టమేనా?" అని నేనంటే నా ఇష్టంతో ఏనేలేదు. మామయ్య ఇష్టమే నా ఇష్టం!" అన్నావు!

దాంతో నాలోని ఆశ ఇంకా చిగురించింది! "పావని చలపతిగార్ని ప్రేమించలేదు!" అనుకుంటే నా మనసెంతో తేలిక పడింది

ఎలాగైనా నీతో మాట్లాడాలని వెతికే నాకు ఓ రోజు ఆ అవకాశం లభించింది

ఆ రోజు నాన్న వీధిలోనూ, అమ్మ వంటింట్లోనూ, నువ్వు వంటరిగా గదిలోనూ పడుకున్నారు

ఇంతకన్న మంచి సమయం రాదనుకున్న నేను ఆ రాత్రి నీ గదిలోకొచ్చాను! కనుచీకటిలో నన్ను చూసి ఎవరో అని భయపడిన నువ్వు అరిచావు! నాకు కంగారు పుట్టి నీ నోరు మూశాను

నా దురదృష్టం కొద్దీ నీ కేక బైట నిద్రిస్తున్న వారందరికీ వినిపించి పరుగున రావడంతో అందరిముందూ నేను దోషిగా నిలవాల్సొచ్చింది! నేను చెప్పేది వినిపించుకోకుండా ఇష్టం వచ్చినట్టు బాదేశారు నాన్న

ఎవరెన్ని విధాల అనుకున్నా నాకు బాధలేదు పావనీ! నేను ప్రాణప్రదంగా చూసుకునే నా

పావని మాత్రం అపార్థం చేసుకోకూడదు. అదే నా ఆవేదన!

ఉదయం దోషిలా నీ కళ్ళముందు నిల్చోలేక ఇల్లు విడిచి పారిపోయాను! అదొక్క కారణం మాత్రమే కాదు నా ప్రియసఖి మరొకరి సొత్తయిపోతుంటే చూస్తూ భరించేశక్తి నాకు లేదు

అందుకే పిరికివాడిలా పారిపోయాను పావనీ!

నా ఆకారం చూసి మిలటరీలో తేలిగ్గానే తీసుకున్నారు పెద్దతనంలో అమ్మనీ, నాన్ననీ వదిలి వచ్చేశానని వాళ్ళని శపించద్దని చెప్పు! బ్రతికుంటే తప్పకుండా ఏనాటికైనా వస్తానని చెప్పు!... అలాగాక విధి వక్రించి ఏ యుద్ధ భూమిలోనో తనువు చాలిస్తే. వాళ్ళని నువ్వే కనిపెట్టి వుండు!

చలపతిగారు ఎంతో ఉత్తములు!... అలాంటి ఆదర్శవాదని చేసుకొన్న నీ జీవితం ధన్యం అయింది.

ఎక్కడున్నా మీ శ్రేయస్సే నేను కోరుకునేది! శలవు!. ఇంతకన్న మనసు విప్పి చెప్పేందుకు భాషలేదు!

అమ్మకి, నాన్నకి నమస్సులు!.. ఇది చదివిన వెంటనే చించి పారెయ్యి! లేకుంటే నీ కాపురంలో కలతలు రావచ్చు!

ఇంక ఇంతే!
ఉంటాను
రఘు!

ఉత్తరం పూర్తిగా చదివేసరికి పావని ముఖం పాలిపోయింది


"ఎంత పొరపాటు జరిగిపోయింది! పాపం! వాడేదో చెప్పడానికే ప్రయత్నించాడు!. ఏదో నా దురదృష్టం విన్పిస్తేనా? చూస్తూ చూస్తూ బిడ్డని దేశంపాలు చేశాను!" యగ్రజీన్ అయినా ఇవ్వని కొడుకుని తల్చుకుని కుమిలిపోయారు ముకుందంగారు.

భార్య సంగతి చెప్పనే అక్కర్లేదు. "చెయ్యని నేరానికి ఘోర శిక్ష విధించారు నా తండ్రికి!" అంటూ అల్లాడిపోయింది

"ఇదెలా సంభవం? రఘు నన్నింతగా ఆరాధించాడా? ఇంట్లోనే వుండి చూస్తున్న నాకావిషయం అర్థం కాలేదంటే నేనెంత బుద్ధిహీనురాల్ని! నిజానికి అత్త వాళ్ళు కూడా తమాషాగానైనా ఎప్పుడూ అనలేదు అందుకే తన మట్టి బుర్రకి అతని మూగ ఆరాధన అర్థం కాలేదు

నిజంగా రఘు కోరాలేగాని తను కాదనగలదా? పాపం! తను ప్రేమించిన యువతి మరొకరి సొత్తయిపోతోందని తెలిసి ఎంత అల్లాడిపోయాడో.

ఇప్పుడు గుర్తొస్తోంది ఎన్నోసార్లు ఏదో అడగాలనుకుని వెనుదీయడం! చలపతి సంబంధం నిశ్చయం అనుకున్నరోజు మాత్రం రఘు అన్నం



తినను అక్కర్లేదని ముడుచుకు పడుకుంటే "ఓహో!" అనుకుందేగానీ ఇలాంటిదేదో ఉందని ఊహ మాత్రంగానైనా తనకి తట్టిందా?

ప్చ్! చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందమైంది" పావని మనసంతా భారంగా అయిపోయింది

* * *

క్రమంతప్పకుండా కాలచక్రం సాగిపోతూనే వుంది పావనికి రావలసిన డబ్బులో గవర్నమెంటుకి పోయింది పోగా మిగతాది తీసుకుని, అక్కడ ఇల్లు వాకిళ్లు అయినకాడికి అమ్ముకుని పావని బలవంతంమీద పట్నం చేరారు ముకుందంగారు, భార్యా

"పావనీ ఏజన్సీస్" అని ఓ చిన్న ఏజన్సీ

ప్రారంభించి దాన్నే చూసుకోసాగారు ముకుందం గారు

కాలం సాఫీగా హాయిగా సాగుతున్నా పాప ఎలావుందో అన్న దిగులెక్కువైంది పావనికి

ఎలాగో అన్నగారి ఉనికి తెలుసుకుని, వెంటనే బయల్దేరి వెళ్ళిన పావని అక్కడ కనిపించిన దృశ్యం చూసి కొయ్యబారి పోయింది

పాప తైలసంస్కారంలేని చింపిరి జుట్టుతో గుండీలు లేని చిరిగి, మాసిపోయిన పాత గౌను బుజాల మీద నించి జారిపోతుంటే గడ్డంతో పైకి లాక్కుంటూ మసిబారిపోయిన అంట గిన్నెల ముందు కూర్చుని, కంటి నుండి కారే కన్నీటిని గౌను చేత్తో మధ్య మధ్య తుడుచుకుంటూ తన చిన్న చేతులతో తోముతోంది

ఆ ఎల్లన్నాస్థితిలో చూసిన పావనికి కాలం స్తంభించి పోయినట్టు, భూకంపం వచ్చి తను భూమిలో కృంగిపోతున్నట్టు అనిపించింది

ఇంకా కాలేదూ ? ఏ మూమైంది అంట్ల ముందు కూర్చుని ? ఉన్నటైమంతా ఇక్కడే గడిపేస్తే మరో పని చెయ్యక్కర్లేదనా ? ముప్పొద్దులా తినడానికుంటే ఓపిక నాలుగ్గిన్నెలు తోమడానికి మాత్రం ఉండదు ! పాపిష్టదానా ! తొందరగా తోమిచావు !'' ఆ పిల్ల జుట్టు పట్టుకుని రెండుసార్లు గుంజింది హిడింబిలాంటి సవతితల్లి

'ఇదో ఎన్నీ ! ఇదెంత తోమినా మసి పోవడంలేదు !'' వెక్కుతూనే భయం భయంగా అంది పాప

''అవునే ! వదల్దు ! ఎందుకొదుల్తుంది ? అసలు చెయ్యి ఆనిస్తేగదూ వదలడానికి ? సినిమాలో హీరోయిన్ తోమినట్టు తోమితే వదుల్తాయా ?

మీ అందరికీ వండి వార్చడానికి మాత్రం నాకు ఎక్కడలేని ఓపిక కావాలి ! శనీ ! నువ్వూ మీ అమ్మతో ఛస్తే నాకీ సవతిఎల్ల పోరుండేది కాదే !'' బలంగా ఆ పిల్లను వంచి రెండు గుద్దులు గుద్దింది, మానవత్వానికి అర్థం తెలియని హిడింబి

'ఆగు !'' అరిచింది పావని తేరుకుని

తుళ్ళిపడ్డారిద్దరూ

''పసిపిల్లనలా బాదడానికి సిగ్గులేదూ ?'' అరిచింది పావని ఆమె కళ్ళు రక్తవర్ణం దాల్చాయి

ఓ ! ఆడబడుచుగారా ?'' వ్యంగ్యంగా అంది హిడింబి

అత్తను గుర్తించిన పాప ఒక్క వుదుటున వచ్చి ఆమెను పెనవేసుకుపోయింది బలవంతంగా ఆపకట్ట వేసిన దుఃఖసముద్రం కట్టలు తెంచుకుని ప్రవహించింది

బొమికల ప్రోవులా వున్న ఆ ఎల్లని చూస్తుంటే పావని ఒంట్లోని రక్తమంతా నీరుగా మారినట్లయింది

స్వాతి జల్లు

''ఇంత చిన్నతనంలో నీకెన్ని ఇక్కట్లే తల్లీ !'' పాపని అక్కున చేర్చుకుని బావురుమంది

''బావుంది సంబడం ! అంత ప్రేమ కారిపోతూంటే దాన్ని తీసుకుపోరాదూ ?'' ఈసడించింది హిడింబి

''తప్పకుండా తీసుకెడతాను ! నీ మొగుడెక్కడ ? ' కఠినంగా అంది పావని

''అత్తా ! నేన్నీతో వచ్చేస్తానత్తా ! '' ఆ పిల్ల కళ్ళల్లో అంతులేని అగాధాలు !

'అలాగే తల్లీ ! మీ నాన్న రానీ ! ఎంత రాసి రంపాన పెట్టినా అతగాడు నిన్ను కన్నాడుగా ?'' ఆ ఎల్ల వీపు నిమురుతూ అక్కసుగా అంది పావని

'ఎంతసేపైందమ్మా వచ్చి ? లోపలికి రా !'

తుళ్ళిపడింది పావని !

'ఎవరిదీ సౌమ్యస్వరం ? అన్నయ్యే ! ఇంతలో ఇంత వృద్ధాప్యం ఎలా సంభవం ? అన్నయ్యా !' నాలుగడుగులు ముందుకు వేసింది

''బావున్నావా ?'' చెల్లికి తల నిమురుతూ అన్నాడు మల్లన్న

''నేను బానేఉన్నానన్నయ్యా ! కానీ నువ్వు నువ్వేమైనా జ్వరపడి లేచావా ?''

''నీకంటే చాలా పెద్దవాణ్ణిగదూ ! ' చిన్నగా నవ్వాడు, చెల్లెల్ని లోనికి తీసుకెడుతూ

''అన్నయ్యా ! మీరంతా అక్కడికొచ్చెయ్యండి !'' బేలగా అంది పావని

'క్షమించమ్మా ! నేను మునుపటి అన్ననే అయితే నువ్వు రమ్మనకుండానే నీకు డబ్బు వచ్చిందని తెలిసిన మరుక్షణం నీ దగ్గర వాలేవాణ్ణి !'

'పోనీ పాపని పంపు !''

తీసుకెళ్ళు ! దానికిక్కడ ఆలనా పాలనా చూసేవారెలాగూ లేరు ! నువ్వు తీసుకెడితే నాకు నిశ్చింత !'' ఎటో చూస్తూ అన్నాడు మల్లన్న

'అంతేనా ? ''

'అవునమ్మా ! మరో సంగతి ! నా మీద ఏమాత్రం ప్రేమాభిమానాలుఉన్నా నువ్విక్కడికి రావద్దు ! పైగా డబ్బు పంపద్దు, పాప పెళ్ళికి మాత్రం పిలు ! బతికుంటే వచ్చి నాలుగక్షింతలు వేసి వెళ్ళిపోతాను !'' గంభీరంగా వున్నాయి అతని మాటలు

అంతే ! ఆ ఎల్లని తీసుకొచ్చేసింది పావని ఆ రోజునుంచీ పాప అల్లారుముద్దుగా పెరుగుతోంది

పావనీ ఏజన్సీస్ మూడు పువ్వులు, ఆరు కాయలుగా విస్తరించి మరి కొన్ని సంస్థలను స్థాపించి పావనిని ధనరాసులమధ్య కూర్చోబెట్టింది

లక్షలు వెచ్చించి రెండు భవంతులు కట్టించింది పావని సిటీ మధ్యలో ఒకటి, ఊరిక్కాస్త దూరంగా రణగణ ధ్వనులు లేని చల్లని ప్రదేశంలో ఒకటి

రెండుచోట్లా అత్యాధునిక సౌకర్యాలన్నీ అమర్చింది నగరంమధ్యలో ఉన్నదాంట్లో తానూ, మేనకోడలు, దూరంగాఉన్న భవంతిలో ముకుందంగారి దంపతులు ఉంటున్నారు

వారెంత వారించినా వినకుండా ప్రతిరోజూ ఓ డాక్టర్ వెళ్ళి చూసేలా ఏర్పాటు చేసింది రోజుకి పదిసార్లయినా వార్ని ఫోన్లో పలిస్తూనే వుంటుంది

రఘు వెళ్ళిపోయి పదేళ్ళు దాటిపోయాయి ఆ ఉత్తరం తప్ప మరెలాంటి కబురూ లేదతని వద్దనుంచి

చిన్న చిన్న యుద్ధాలు ఎన్నో వచ్చాయి పోయాయి ! ఎంతో మంది ఆహుతి అయి పోయారు

అసలు అతను జీవించి ఉన్నాడనే నమ్మకం కూడా నశించి పోయింది అందరికి

* * *

కథ చెప్తున్న పరంధామయ్యగారి గొంతు దుఃఖంతో గరగరలాడింది

పార్వతమ్మ వెక్కివెక్కి ఏడుస్తోంది ! మంగమ్మగారు తన పంచతో కళ్ళొత్తుకుంది

తా తయ్యా ! ఆ పావని మా అత్త కదూ ?'' బరువెక్కిన గుండెతో మెల్లగా అంది వాసంతి

''అవును !'' అన్నట్టు తల వూపారాయన

'అంటే ఆ చలపతి ?''

''ఈ రాజారావేనమ్మా! అక్కడేదో తప్పుడు పని చేస్తే ఉద్యోగానికి నీళ్ళొదుకోవాల్సొచ్చింది మళ్ళీ ఎవరి కాళ్ళో పట్టుకుని ఇది సంపాదించాడు

అతనికి మాధవి గురించి అంతా తెలుసు అతనిక్కడున్నాడని నాకూ తెలుసు ! కానీ మధుకు మాత్రం తెలియదు !

మాధవి ఎందుకో పెళ్ళి చేసుకోనందనీ మేనగోడల్ని తీసుకొచ్చి పెంచుకుంటోందనీ, తెలుసుకున్న రాజారావు ఈసారి మరీ పటిష్టంగా ప్లాన్ వేసి ప్రతాప్ని పావులా ఉపయోగించుకున్నాడు

కానీ తీరా అంతా సవ్యంగా జరిగాక ఇప్పుడెందుకు ప్లేట్ ఫిరాయిస్తున్నాడో మాత్రం అర్థం కావడం లేదు !'' ఆలోచనలో పడ్డారు పరంధామయ్యగారు

క్షణం ఆలోచించిన వాసంతి విషయమంతా మంచులా విడిపోయింది ఆమెకి అతన్ని తల్చుకుంటే అసహ్యం వేస్తోంది

''మరి ఇంత ఆస్తిని ఎందుకు వదులుకున్నట్టు ?'' తనలో తాను అనుకుంటున్నట్టు అంది పార్వతమ్మ

''అది నాకు తెలుసు !' గంభీరంగా అంది వాసంతి



ఆమె జీవితంలో స్థిరపడాలంటే డబ్బు కూడ ఎంతో అవసరమౌతుంది.

మీ పాప పేరిట ప్రతినెలా ఒక్క 160 రూపాయలు 10 ఏళ్లపాటు మా క్యుములేటివ్ డిపాజిట్ స్కీంలో పొదుపు చేస్తే ఆమెకు మొత్తంగా రూ. 34,835.20 అందుతుంది.

ఈ మొత్తం నుండి 33 790 రూపాయలను మరో 10 ఏళ్ళకు మా అక్షయ డిపాజిట్ స్కీంలో ఆమె పేరిట పొదుపు పెట్టారంటే ఆఖైకముతో ఆమె లక్షాదికారి కాగలదు

మా క్యుములేటివ్ మరియు అక్షయ డిపాజిట్ స్కీంలో మీ పొదుపు ఎలా అబివృద్ధి చెందుతుందో గమనించండి

క్యుములేటివ్ డిపాజిట్				అక్షయ డిపాజిట్		
నెలసరి జమా రూ	కాల పరిమితి	కూడబెట్టుకున్న మొత్తము రూ	మేము మీకివ్వ బోయే మొత్తము	తిరిగి పెట్టుబడి పెట్టబోయే మొత్తము రూ	కాల పరిమితి	మేము మీ కివ్వ బోయే మొత్తము రూ
160/	120 నెలలు	19 200/	34 835 20	33 790/	120 నెలలు	1 00 000/

ఇంకా ఎక్కువ వివరాలకు మీ సమీపంలోని మా బ్రాంచిలో విచారించండి



కలసి అబివృద్ధి సాదిస్తాం

ది వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీసు అవెన్యూరోడ్ బెంగుళూరు 560 002
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు 72 సెయింట్ మార్క్స్‌రోడ్ బెంగుళూరు 560 001.
ఛైర్మన్ రమేశ్‌గెల్లి

KIRON/VBL/84

''ఏమిటి?'' కుతూహలంగా చూశారంతా

''మొన్నామధ్య అత్త తనకి ''పెళ్ళి చేసుకోవాలని ఉంది!'' అని చెప్పింది వాళ్ళ కుతంత్రం తెలియని నేను ఈ వార్త ప్రతాప్‌తో సంతోషంగా చెప్పాను! అతని మొహం ఎందుకంత వెలవెలబోయిందో ఇప్పుడర్థం అవుతోంది!

కట్నం ఎలాగో ఇచ్చినా తీసుకోం అని వాగారు తీరా అత్త పెళ్ళి చేసుకుంటే నాకేం వరుగుతుంది? అందుకే రూట్ మార్చేశారు!'' చిన్నగా నిట్టూర్చింది వాసంతి పరంధామయ్యగారి కొడుకు చంద్రశేఖరమ్ ''రఘు'' అని గ్రహించింది

*　　*　　*

ఉదయ కిరణాలు ప్రసరించడంతో అందరి మనసులూ కాస్త తేరుకున్నాయి మాధవి కోరికతో అక్కడే ఉన్నారు పరంధామయ్య దంపతులు

''మధూ! నువ్వు నిజంగానే పెళ్ళి చేసుకోవాలి!'' ఆమె ప్రతాప్ వాళ్ళకి గుణపాఠం చెప్పాలనుకుని ఆడిన అబద్ధాన్ని నిజం చెయ్యాలని ఆయన ఆరాటం!

''క్షమించండి మామయ్యా!'' మాధవి కళ్ళలో నీలినీడలు చోటు చేసుకున్నాయి

''నా మాట విను తల్లీ ఆడదన్నాక అండ ఉండి తీరాలి!'' నచ్చచెప్పపోయింది పార్వతమ్మ

''ప్లీజ్! అత్తా! నాకు చేసుకోవాలనిపిస్తే తప్పకుండా చేసుకుంటాను! కాని ఇప్పుడు మాత్రం కాదు! క్షమించండి!'' అనేసి భారంగా లోనికెళ్ళిపోతున్న ఆమెను చూసి భారంగా నిట్టూర్చిందామె

ఆ సాయంత్రం భోజనాల ముందు మళ్ళీ వాసంతి పెళ్ళి మాటలు వచ్చి ''ఇదో అత్తా! నీ కిష్టమైనవాణ్ణి తీసుకొచ్చి ''వసూ వీడు నీక్కాబోయే మొగుడు!'' అను! వాడు గుడ్డివాడైనా సరే వెంటనే తల వంచేసి మంగళసూత్రం కట్టించేసుకుంటాను!'' తమాషాగా అంది వాసంతి

''మరి ఏ ప్రేమ సంగతో?'' దిగులుగా అంది మంగమ్మగారు

''ప్రేమా లేదు దోమా లేదు! అసలివన్నీ చూస్తుంటే ప్రేమించడం ఎంత కష్టమో తెలిసిపోతోంది అసలు ప్రేమంటే ఏమిటో వయసు కలిగించే ఆకర్షణ ఏమిటో అర్థం తెలియనివాళ్ళు వీటన్నింటికీ దూరంగా ఉండాలి బాబూ!

ఏదో సరదాగా ఒకే ఒకణ్ణి ప్రేమించి ఇంత రగడ చేశాను! బాబోయ్! ప్రేమా నీకు గుడ్‌బై!'' వాసంతి అల్లరిగా చేసే నటనకి అందరూ నవ్వేశారు

''అత్తా నీ పెళ్ళయాకే నా పెళ్ళి!'' అని

స్వాతి జల్లు

వాసంతి ఎంత మొత్తుకున్నా ఓ డాక్టర్నే వరుడుగా నిర్ణయించింది మాధవి

పెళ్ళి ఓ వారం ఉందనగా మల్లన్నా, భార్య కూడా వచ్చారు కూతురి అదృష్టానికి పొంగిపోయాడు మల్లన్న

ఎల్లుండి పెళ్ళనగా చక్కగా అలంకరించుకుని అత్త పర్మిషన్‌తో ఓ శుభలేఖ చేతబుచ్చుకుని రాజారావు ఇంటికెళ్ళింది వాసంతి

ఆమెను చూసి ఆశ్చర్యపోయిన అన్నదమ్ములు తేరుకుని ఆహ్వానించారు

''నమస్కారమండీ? మీ నోటి వాక్యమేమోగానీ నిజంగానే అత్త నాకు ఓ డాక్టరుతో సంబంధం స్థిరపరిచింది ఎల్లుడే పెళ్ళి మీరంతా పెళ్ళికి భోజనాలకీ తప్పక రావాలి

మిస్టర్ ప్రతాప్! మిమ్మల్ని స్వయంగా పిలవాలని వచ్చాను బైదిబై నాక్కాబోయే భర్త డాక్టర్ రవిశంకర్! ఎమ్ ఎస్ అత్తకు పరిచయం ఉన్న చాలా మంచి కుటుంబం

ఆఁ అన్నట్టు వారు అడగకపోయినా తన బిజినెస్‌లో పార్ట్నర్‌షిప్పేకాక నాలుగు లక్షలతో ఓ నర్సింగ్‌హోమ్ నిర్మించి అతనికి బహూకరించబోతోంది అత్త

సారీ! ఇదంతా ఎందుకు చెప్తున్నానని బెదిరిపోతున్నారు గదూ! నీ లక్షరూపాయల కురూపి వధువు కన్నా నేనెంత ఖరీదైన వధువునో విప్పిచెప్పడానికి! బై!'' గర్వంగా

మురళీ గానం

నా జీవనా
సకల లోకైక పావనా
సనాతనా
మోహనా
ఏదయా మురళీ
　నీ దయా సరళీ　॥ ఏదయా ॥

సామమే స్వరముగా
గానమే వరముగా
తాను మోహనంబై
తరియించిన మురళి　॥ ఏదయా ॥

లలిత శృంగారాల
గారాల ప్రోగై
కలిక వినోదాల
రాగాల తీగై
కరగి కదిలించిన
కమ్మని సరళి
కదిలించవా ఒకపరి
ముద్దుల మురళి　॥ ఏదయా ॥

— ఆదూరి సత్యవతీదేవి

హుందాగా నడిచిపోతున్న వాసంతిని చూస్తూ అలాగే కొయ్యబారి నిల్చుండిపోయారంతా

ఇంటికొచ్చి పొట్టచెక్కలయ్యేలా నవ్వుతూ జరిగింది చెప్పింది వాసంతి

''ఛ! ఛ! అదేంపని?'' చిన్నగా మందలించింది మాధవి

*　　*　　*

వాసంతి అత్తవారింటికెళ్ళిపోయాక మాధవికి మరీ ఒంటరితనం అనిపించింది పరంధామయ్యగార్కి, దుర్గమ్మకూ కూడా తన దగ్గరే ఉంచుకుంది వాసంతి ఊళ్ళోనే కాబట్టి ఏ కాలేజీకి వెడుతూనో ఓసారి తొంగి చూడకుండా మానదు

పరంధామయ్యగారికి కాస్త స్వస్థత చిక్కడంతో నాలుగురోజులపాటు పుణ్యస్థలాలు దర్శించి రమ్మని మంగమ్మగార్ని తోడిచ్చి పంపింది మాధవి వారు ఈ రోజో రేపో రావచ్చుకూడా

ఆరోజు మాధవి తన గదిలో పడుకుని ఏదో నవల చదువుకుంటూంది

కాలింగ్ బెల్ మ్రోగింది

సీరియస్‌గా చదువుతున్న ఆమె కాస్త చిరాగ్గా చూసింది

''అమ్మగారూ! తమకోసం ఎవరో వచ్చారు'' అంది అప్పటికే తలుపు తీసిన పని మనిషి

''ఇంత ఎండలో ఎవరబ్బా?'' ఆలోచిస్తూ మెల్లగా మేడ దిగింది

హాల్లోని సోఫాలో ఓ వ్యక్తి కూర్చుని ఇంటిని పరిశీలనగా చూస్తున్నాడు మెట్లపైవున్న మాధవికి అతని ముఖం కనిపించడంలేదు

''ఎవరు?'' మెల్లగా అంది

అతను చివ్వున తల తిప్పాడు

కాలం స్తంభించిందో క్షణం

''మధూ!''

''చందూ! నువ్వు నువ్వు''

''బ్రతికే వున్నాను మధూ!'' పేలవంగా నవ్వాడు చందు

''చందూ!'' అప్రయత్నంగా ఒక్క అంగలో వెళ్ళి అతని ఎదమీద వాలిపోయింది మాధవి

ఆమె వెన్ను నిమురుతూ మౌనంగా ఉండిపోయాడు చందు

''చందూ! ఇన్నాళ్ళు ఎక్కడికి పోయావు? ఒక్క ఉత్తరం రాయడానికే చేతులు రాలేదంటే నువ్వెంత కఠినాత్ముడివి?'' ఆపుకోలేని ఉద్వేగంతో చిన్న పిల్లలా అతని గుండెలమీద పిడికిలితో గుద్దింది మాధవి

ఆ సమయంలో తానో పెళ్ళికాని యువతి ననిగానీ అతడు ఓ యువకుడనిగానీ తోచలేదామెకు

ఆనందం, ఆప్యాయత అంచులు దాటుతుంటే అవన్నీ మర్చిపోయిన మాధవి కొన్ని

క్షణాలలాగే ఉండి వెంటనే తేరుకుని అతనికి దూరంగా జరిగి,

"సారీ! చందూ! ఈ లోకంలోనే లేవనుకున్న నిన్ను హఠాత్తుగా చూడగానే " సిగ్గుతో ఆమె ముఖం కందిపోయింది

"నాకు తెలుసు!" నవ్వాడు చందు

"కూర్చో కాఫీ తెస్తాను!"

"వద్దు! అమ్మా నాన్నా ?"

"ఆహా! ఎంత ప్రేమ? ఈ ఏదేళ్ళూ ఏమైందో ఇదంతా ?" చిరుకోపంగా అంది మాధవి

"ఇంక వచ్చేశాగా ?" మళ్ళీ నవ్వాడు చందు

"అయితే ఇంక వెళ్లవా ?" చిన్న పిల్లలా అడిగింది మాధవి

"ఉఁ హూఁ!"

"నిజం ?"

"నీతోడు!"

"నేను రాజారావుని పెళ్ళి చేసుకోలేదు!"

"తెలుసు! "

"ఎలా ? " చివ్వున తలెత్తింది మాధవి

"నేను మన ఊరెళ్ళాను! అక్కడ వివరాలు తెలుసుకున్నాను అందుకే అమ్మా, నాన్నని తీసికెడదామని వచ్చాను!" గంభీరంగా అన్నాడు చందు

"ఎంత స్వార్థపరుడివి!"

"ఏం ?"

"ఇన్నాళ్ళుండి నన్నిప్పుడు వంటరిదాన్ని చేసి నీ వాళ్ళని తీసుకుపోతావన్నమాట!" కఠినంగా అంది మాధవి

"వంటరితనమా ?" వింతగా చూశాడు చందు

"కాక ?"

"నీ భర్త ?"

"ఓ! ఇన్ని తెలుసుకున్నవాడవి అది మాత్రం తెలుసుకోలేదా ?" వ్యంగ్యంగా అంది

"నిజంగా నాకేం తెలియదు మధూ! రాజారావుగార్ని పెళ్ళి చేసుకోలేదనీ, లాటరీలో వచ్చిన డబ్బుతో బిజినెస్ చేస్తూ పట్నంలో స్థిరపడ్డావనీ మాత్రం తెలుసు! నీ భర్త వివరాలు "

"షటప్! నాకు పెళ్ళేకాలేదు!" అరిచింది మాధవి.

"వ్వాట్ ?"

"ఆఁ పెద్ద!" వెక్కిరించింది మాధవి

అతని కళ్ళు తళుక్కుమన్నాయి

"మై స్వీట్ డార్లింగ్ !" అమాంతం ఎత్తేసి గిరగిరా తిప్పాడు చందు

"అరె! కళ్ళు తిరుగుతున్నాయి దింపు!" అతని మెడచుట్టూ చేతులు పెనవేసి చెంపకి చెంప ఆన్చి, గరుకుదేలిన అతని చెంప స్పర్శ అదోలా పులకింపజేస్తుంటే అతను దింపకూడదని మనసులో అనుకుంటూ పైకి మాత్రం "దింపు" అంటున్న ఆమె అంతర్యం గ్రహించిన చందు మరీ హత్తుకుని తిప్పాడు

పసిదానిలా కిలకిల్లాడింది మాధవి

అప్పుడే యాత్రలు ముగించుకొచ్చిన పరంధామయ్యగారు, భార్య, మంగమ్మగారూ హాల్లోని దృశ్యాన్ని చూసి కొయ్యబారిపోయారు

"మధూ!"

తీవ్రమైన ఆయన పిలుపుకి తుళ్ళిపడ్డ ఆ జంట హఠాత్తుగా విడిపోయింది

"మామయ్యా! ఎవరో చూడు!" ఆనందంగా అంది మాధవి ఆమె మాటతో ఆ యువకుడ్ని పరీక్షగా చూసిన పరంధామయ్యగారి ముఖం వెలిగిపోయింది

"నాన్నా! చందూ!" ఒక్క అంగలో వెళ్ళి అతన్ని అక్కున జేర్చుకున్నారు

దుర్గమ్మ నరేపరి ఇంత హఠాత్తుగా కొడుకుని చూసి ఆనందాన్ని నిగ్రహించుకోలేక కాస్త ఫెయింటయింది కూడా!

ఆ ఇంట ఆ రోజు అందరికీ దివ్య దీపావళి!

"నాయనా! .. ఇంక మమ్మల్నొదిలి పోవుగా ?" ముప్ఫయిఏళ్ళ కొడుకుని ఒడిలోకి చేర్చుకుని బేలగా అంది పార్వతమ్మ

"ఉఁహూఁ! ఇంక వెళ్ళనమ్మా! నా పదేళ్ళ ఎగ్రిమెంట్ గడువు తీరిపోయింది! ఇంక మీరు పొమ్మన్నా పోను!" నవ్వాడు చందు

"ఎంత చల్లనివార్తరా తండ్రీ! . ఈ జన్మకి నిన్ను చూస్తానో చూడనో అనుకున్నాను!" కంటనీరు వత్తుకుంది తల్లి

"ఒక్క కొడుకునేం కర్మ! కోడల్ని కూడా చూడబోతున్నారు" ముసిముసిగా నవ్వింది మంగమ్మగారు మాధవికేసి ఆప్యాయంగా చూస్తూ

ఆమె ముఖం అరుణిమ దాల్చింది!

"ఏం తల్లీ! ఇది నిజమా? ఈ లక్ష్మీదేవి నా ఇంటి కోడలౌతుందా ?" ఆమె ముఖం గమనించిన పరంధామయ్యగారు ఆనందంగా అన్నారు


మాధవి కళ్ళు ఓసారి సిగ్గుల బరువుకి వాలిపోయి ఆపై ఓరగా రఘుకేసి చూసింది


"ఆనంద మానంద మాయెనే! మా అత్తమ్మ పెళ్ళికూతురాయెనే మా చందుమామ పెళ్ళికొడుకాయెనే" ఎప్పుడొచ్చిందో అల్లరి వాసంతి మాధవి, చందులచుట్టూ తిరుగుతూ పాడింది

"ఛీ! . కొంటెపిల్లా" పెళ్ళంటే మండిపడే మాధవి సిగ్గుల మొగ్గైపోయింది

ఆనందపు హరివిల్లు విశ్వశాంతిపై వాలింది!

[అయిపోయింది]





జీవులలోని జీవకాంతిని కనుగొన్న కిర్లియన్

అతీంద్రియ మనోవిజ్ఞాన శాస్త్ర రంగంలో శాస్త్రజ్ఞులు ఎన్నో పరిశోధనలు, పరీక్షలు చేసి ఆసక్తికరమైన అతీంద్రియ శక్తులు గల వ్యక్తులను కనుగొని, వారిని ప్రపంచానికి పరిచయం చేస్తున్న తరుణంలో, రష్యాకు చెందిన కిర్లియన్ అనే ఎలక్ట్రీషియన్ ప్రతీ మనిషి చుట్టూ వలయాకారంలో ఉండే తేజస్సును (ఆరా) ఒక ప్రత్యేక కెమేరాతో ఫోటో తీసి చూపించి, యావత్ ప్రపంచ శాస్త్రజ్ఞులను ఆశ్చర్యపరిచారు విజ్ఞానరంగంలో ఒక నూతనాధ్యాయాన్ని సృష్టించారు

కొంతమంది మహనీయుల, దేవతల చిత్రాలు రచించిన ఆర్టిస్టులు వారి తల చుట్టూ కిరణాల లాంటి గీతలను కాంతిని వెదజల్లించేటట్లుగా గీయడం మనం ఎన్నో ఫొటోలలో గమనిస్తున్నాము పద్దెనిమిది, పంతొమ్మిదవ శతాబ్దాలలో గీసిన చిత్రాలలో కూడా అప్పటి చిత్రకారులు ఈ తేజస్సును దేవతల బొమ్మలలో చిత్రించేవారు ఆ కాలంలో కూడా కొందరు హేతువాదులు "ఇది చిత్రకారుడి పైత్యం" అని విమర్శించారు కానీ ఆ పైత్యం సత్యమని 1939 వ సంవత్సరంలో కిర్లియన్ నిరూపించాడు

1939వ సంవత్సరంలో ఎలక్ట్రికల్ పనిముట్లు కొనడానికి వెళ్లిన కిర్లియన్‌కి అక్కడ ఒక వ్యక్తి ఎలక్ట్రోథెరపీ ద్వారా వైద్యం చేయించుకోడం కంటబడింది వైద్యుడు అత్యంత శక్తి గల ఎలక్ట్రోడుతో రోగి శరీరానికి వైద్యం చేస్తున్న సమయంలో, ఎలక్ట్రోడుకి, అతని శరీరానికి మధ్యలో తళుక్కుమని మెరిసిన ఒక మెరుపుని అకస్మాత్తుగా గుర్తించాడు మరుక్షణం ఆ మెరుపు లాంటి కాంతిని ఫోటో తీస్తే ఎలా ఉంటుంది అనే ఆలోచన వచ్చింది కిర్లియన్‌కి ఆలోచన రావడమే తడవుగా విజ్ఞానరంగంలో ఒక నూతనాధ్యాయాన్ని సృష్టించాలనే దృఢ సంకల్పంతో తన చేతికింద ఫోటో ఫిల్మ్‌ను పెట్టి పైన ఎలక్ట్రోడును పెట్టి కరెంటు తగిలించాడు అంతే! ప్రాణాలు పోయినంతగా చేతికి షాక్ కొట్టింది మరుక్షణం కరెంటు తీసేసి క్రింద ఉన్న ఫిల్మ్‌ను అంత బాధలోనూ కడిగి చూసాడు అతని కోర్కె నెరవేరింది ఎంత బాధపడ్డాడో అంతకు మించిన ఆనందం కలిగింది ఫోటోలో అతని చేతి చుట్టూ వలయాకారంలో ఉండే ఒక కాంతి కూడా పడింది



తరువాత కిర్లియన్ తన భార్య వలెంటీనాతో కలిసి ఎన్నో పరిశోధనలు చేసి ప్రతీ జీవిలోనూ ఈ జీవకాంతి ఉంటుందని ఋజువు చేసి చూపించారు జీవకాంతిని ఫోటో తీయడానికి అత్యంత సులభమైన సాధనాన్ని హాని కలగకుండా తీయడానికి కనిపెట్టి ఒక కొత్త చరిత్ర సృష్టించారు కిర్లియన్ దంపతులు

మొదట్లో కిర్లియన్ ఈ విషయాన్ని స్నేహితులకు తెలియజేసినపుడు ఎవరూ అతనిని నమ్మలేదు అతనికి ఏకైక సపోర్టరు భార్య మాత్రమే రష్యాలో అప్పటికి అతీంద్రియ శక్తులపై కొందరు రహస్యంగా అధ్యయనం చేస్తున్నా, ప్రభుత్వానికి భయపడి ఎవరూ పైకి తేలేవారుకాదు కిర్లియన్ ఈ ఆరా అనబడే దివ్య తేజస్సు గురించి ప్రకటించినపుడు ఎవరికీ పరీక్షించడానికి ధైర్యం చేయలేదు 1895లో జర్మనీలో రాంట్‌గెన్ అనే శాస్త్రజ్ఞుడు ఎక్స్‌రే కనిపెట్టినపుడుకూడా ఇటువంటి పరిస్థితినే ఎదుర్కొన్నాడు ఆ కాలంలో "శరీరానికి ఫొటో తీయవచ్చు కానీ లోపలున్న ఎముకలకు ఫొటో తీయడం అసాధ్యం అలాగ ఎవరైనా తీసినట్లుగా ప్రకటిస్తే వారు ఖచ్చితంగా ప్రజలను మోసం చేసినట్లే"నని గాఢంగా విశ్వసించేవారు కానీ రాంట్‌గెన్ పట్టువిడవక మేధావులనందరినీ సమావేశపరిచి తన పరిశోధనను వారి కళ్ళెదురుగా చేసి చూపించి అందులో మోసంలేదని నిరూపించాడు మరి ఈనాడు ఎక్స్‌రే ఉపయోగించని వైద్య సంస్థ లేదు

అద్భుత వ్యక్తులు

బి.వి. పట్టాభిరామ్
మెజీషియన్—హిప్నాటిస్ట్

కిర్లియన్ దంపతులుకూడా ఎంతో ఆత్మవిశ్వాసంతో పట్టువిడవక తమకు తెలిసిన శాస్త్రజ్ఞులను, వైద్యులను, మేధావులను కలిసి తమ పరిశోధన గురించి వివరించేవారు తమ ప్రయోగంలో ఎటువంటి మోసంలేదని నిరూపించడానికి ఎన్నో ఋజువులు చేసి చూపారు ఉదాహరణకు అప్పుడే చెట్టునుండి తెంపిన ఆకుకు ఫొటోతీసి, అదే ఆకుకి మూడు రోజుల తరువాత మళ్ళీ ఫొటోతీసి చూపించేవారు ఆ ఫొటోల్లో తేడా స్పష్టంగా కనపడేది ముందు తీసిన ఫొటోలో ఆకుచుట్టూ చక్కని కాంతి వలయం, తరువాత తీసిన ఫొటోలో ఆ కాంతి క్షీణించి పోవటం కొట్టొచ్చినట్లుగా ఉండేది అంతేకాక అనారోగ్యంతో బాధపడుతున్న ఒక వ్యక్తికి ఫొటో తీసి, అతను సంపూర్ణ ఆరోగ్యవంతుడైన తరువాత మరొక ఫొటోతీసి ఆ ఫొటోలోని తేడాను చూపేవాడు ఆరోగ్యంగా ఉన్నపుడు అతని తల చుట్టూ ఉన్న కాంతి, అనారోగ్యంగా ఉన్నపుడు లేకపోవటం చూసి ఎందరో డాక్టర్లు ముగ్ధులయ్యారు కానీ వారు అశక్తులు, వీటిని బహిరంగంగా ప్రకటిస్తే ప్రభుత్వం ఊరుకోదు

ఎట్టకేలకు 1960 లో రష్యా ప్రభుత్వం కిర్లియన్ ఫొటోగ్రఫీని ఆమోదించి దేశ వ్యాప్తంగా లేబరటరీలు స్థాపించడానికి అంగీకరించి, అవసరమైన ఆర్థిక సహాయం కూడా చేసింది కిర్లియన్ దంపతుల కలలు ఫలించాయి కిర్లియన్ ఫొటోగ్రఫీ విదేశీయులను కూడా బాగా ఆకర్షించింది కిర్లియన్ ఫొటోగ్రఫీని అపూర్వ సృష్టి అని అన్నిదేశాల శాస్త్రజ్ఞులు శ్లాఘించారు రష్యా ప్రభుత్వం "మెరిటోరియస్ ఇన్వెంటర్" అనే బిరుదునిచ్చి సత్కరించింది

కిర్లియన్ ఫొటోగ్రఫీ మనిషిలోని అనారోగ్యాన్ని కనిపెట్టడానికి ఎంతో సహాయపడుతుందనీ, ముఖ్యంగా కేన్సరు వ్యాధిని ప్రారంభ దశలోనే కనిపెట్టవచ్చునని మాస్కో మెడికల్ ఇనిస్టిట్యూట్ ఫిజియాలజీ ఛైర్‌మెన్ డాక్టర్ ఎస్ ఎమ్ పావ్లెంకో ఋజువుచేసి చూపారు ఇంగ్లండు, అమెరికా, జర్మనీ దేశాలకు చెందిన మరెందరో శాస్త్రవేత్తలు కిర్లియన్ ఫొటోగ్రఫీని ఎన్నో రకాలుగా పరీక్షించి ఇంతటి అద్భుత సృష్టిని చేసిన కిర్లియన్ దంపతులను ఎంతో కొనియాడి ఈ పద్ధతిని తా

ధర్మపథం

-బులుసు వేంకటరమణయ్య



స్వభావో దురతిక్రమః

ఏ ప్రాణికయినా సరే, పుట్టుకతో ఉన్న స్వభావం తప్పించుకోవడం కుదరదు దీనినే కొంత మోటుగా పుట్టిన బుద్ధి పుడకలతో గాని పోదు" అని అంటారు దుష్ట స్వభావుడు - ఇతరులు నూరి పొయ్యగా, పొయ్యగా మంచి వాడగా మారి పోయినట్లు కనబడినా స్వల్ప కాలంలోనే యధా స్థితికి చేరుకుంటాడు కాని మొదట మంచిగా ఉన్న వానికి దుఃస్వభావం అలవడితే మాత్రం అది జీవితాంతం కొనసాగుతుంది గాని విడిచి పెట్టదు అంచేత స్వభావమంటే దుష్ట స్వభావాన్నే తీసుకోవాలి అది దురతిక్రమమైనది

తండ్రి ఆదేశానుసారం ఆ విశ్రవో బ్రహ్మ కుమారుడు లంకను పాలిస్తూ వైభవోపేతుడై ఉండే వాడు ఒకప్పుడతడు పితృ దర్శనార్థమై అతని ఆశ్రమానికి వచ్చినప్పుడు సవతి తల్లి కైకసి ఆ సమీపంలో ఉండి అతనిని చూచి, తన కుమారుడు దశగ్రీవుడు కూడా ఇలా ఉంటే బాగుండునని తలచి, అతనిని ప్రోత్సహించింది తాను తపస్సు చేసి, అన్న కంటే గొప్ప వాడినౌతానని తల్లికి మాట యిచ్చి బ్రహ్మను గురించి తపస్సు చేసి, అమోఘమైన వరాన్ని పొందాడు మహా బలవంతుడైన ఆ రావణుడు సర్వలోక భీకరుడుగా ఉండే వాడు అతని మాతా మహుడు సుమాలి, కుబేరుని తరిమివేసి, లంకను స్వాధీనం చేసుకొమ్మని హితం ఉపదేశించాడు కుబేరుడు తనకు అన్న అనీ, తండ్రితో సమానుడనీ, అతన్ని బాధించడం తగదనీ, పెద్దలైన మీరు ఇలా చెప్పడం భావ్యం కాదనీ మొదట చెప్పి, దానికి సమ్మతించ లేదు తన ఉత్తమ స్వభావాన్ని ప్రకటించాడు ఆ తర్వాత ప్రహస్తుడు రావణా! కీర్తి సంపదలు కావాలంటే సత్య ధర్మాలనూ, న్యాయాన్నీ చూడకూడదు దేవ దానవులు సోదరులే కదా! వారికి మైత్రి వున్నదా? ఇంద్రుడు, తన సోదరులని దయ తలచి దానవులను విడిచాడా? చావగొట్ట లేదా?' అని ప్రోత్సహించి అతని బుద్ధిని మార్చి వేశాడు అంత రావణుడు తల ఊపి, ప్రహస్తుణ్ణే కుబేరుని వద్దకు రాయబారిగా పంపి కొంత కాలం నీవు లంక పాలించావు గదా' ఇక మీద మా తమ్ముడు పాలిస్తాడు" అంటూ, అతనితో విరోధం తగదని హెచ్చరించాడు కుబేరుడు లంకను విడిచి, తండ్రి సలహా ప్రకారం కైలాస పర్వతానికి పోయి, శివుని దయ సంపాదించి, అలకా నగరంలో నివసించసాగాడు చెడ్డ మార్గానికి మళ్లిన రావణుని స్వభావం మరి మారనే లేదు

రావణుడు గరుడ గంధర్వాదులను హింసిస్తూ ఉండగా, అది తగదని కుబేరుడు అతని వద్దకు చెప్పుటకు రాయబారిని పంపగా, ఆ దూతను చంపి అలకా నగరం పైకి యుద్ధానికి వచ్చి ఎదిరించిన యక్షుల్ని సంహరించి, కుబేరుని పుష్పక విమానాన్ని తీసుకుని వెళ్లిపోయాడు పుష్పక విమానం తొలుత కుబేరుడిదే! ఆ తర్వాత రావణునికి కైవసం అయింది ✱

తమ రంగాలలో ఉపయోగించుకుంటూ చక్కని ఫలితాలను పొందుతున్నారు పారా సైకాలజిస్టులు, పరిశోధనలు చేసి 'ఈ తేజస్సు మామూలు వ్యక్తులకన్నా టెలీపతీ, క్లయర్ వాయన్స్ వంటి అతీంద్రియ శక్తులున్న వ్యక్తులలో ఎక్కువగా ఉంటుందనీ, అభం, శుభం ఎరుగని చంటిపిల్లలలో ఇంకా ఎక్కువగా ఉంటుంద'ని ప్రకటించారు


కిర్లియన్ ఫొటోగ్రఫీ వెలుగులోకి వచ్చి ఇరవై నాల్గు సంవత్సరాలయినా, రావలసినంత గుర్తింపు ఇంకా రాలేదు పరిశోధనలు లేబరటరీల వరకే పరిమితమయ్యాయి వైద్య రంగంలో అద్భుతమైన కార్యాలు చేయగలిగినా ఎవరూ ముందుకు రావటానికి చొరవ తీసుకోవటంలేదు ఇటీవల మద్రాసు గవర్నమెంటు జనరల్ హాస్పిటల్‌లోని న్యూరాలజీ విభాగ అధిపతి డాక్టర్ నరేంద్రన్ కిర్లియన్ ఫొటోగ్రఫీ ద్వారా వెయ్యిమంది వ్యక్తులకు ఫొటోలు తీసి సత్ఫలితాలను పొంది ఒక కొత్త చరిత్ర సృష్టించి కిర్లియన్ అభిమానులకు ఉపశమనం కలిగించారు

1984, ఫిబ్రవరి నెలలో పత్రికల వారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో డాక్టర్ నరేంద్రన్ మాట్లాడుతూ తాను ఎన్నో లక్షలు వ్యయంచేసి తయారుచేయించిన కిర్లియన్ ఫొటోగ్రఫీ మెషిన్ తనకు ఎన్నో సత్ఫలితాలను ఇచ్చి, వ్యాధులు డయాగ్నసిస్‌లో ఎంతో తోడ్పడుతుందని తెలిపారు బ్రెయిన్ ట్యూమరు ఉన్నవారి తేజస్సు సన్నగా పొడుగ్గా ఉంటుందనీ, ఉదరకోశానికి సంబంధించిన వ్యాధులున్నవారికి లావుగా పొడుగ్గా ఉంటుందనీ, మానసిక వ్యాధులతో బాధపడుతున్నవారికి అస్తవ్యస్తంగా ఉంటుందని ఫొటోలతోసహా చూపించారు అంతే కాక మరణశయ్యపై ఉన్న వ్యక్తికి తీసిన ఫొటోకి అతను మరణించిన తరువాత తీసిన ఫొటోకి ఉన్న తేడాను కూడా చూపించారు మనిషిలో ప్రాణం పోయినా, ఆరు గంటలవరకు ఆ తేజస్సు ఉంటుందనీ అది నెమ్మది నెమ్మదిగా బలహీన మౌతూ ఆరు గంటల తరువాత పూర్తిగా పోతుందని తెలిపారు మామూలు వ్యక్తులలో కన్నా సన్యాసాశ్రమం స్వీకరించిన ఋషులలో ఈ తేజస్సు చాలా ఎక్కువగా ఉంటుందని కూడా డాక్టర్ నరేంద్రన్ తెలిపారు ఋషికేష్‌కు చెందిన ఒక యోగిని తాను ఫొటో తీసినపుడు అతని తేజస్సు చాలా ఎక్కువగా పడిందనీ, పేపరు సరిపోలేదని ఆయన ప్రకటించారు

ముమ్ముందు వైద్య రంగంలో ఒక అద్భుత చరిత్ర సృష్టించబోతున్న కిర్లియన్ ఫొటోగ్రఫీ కనిపెట్టిన కిర్లియన్ దంపతులకి మానవలోకం ఎంతైనా ఋణపడి ఉంది

(పై వారం – సిక్స్త్ సెన్స్‌తో హంతకుల ఆచూకీ తెలిపే సిద్ధహస్తురాలు డరోతి అలిసన్)

వర్షం



పాలడుగు వెంకటేశ్వరరావు

జోరున వర్షం కురుస్తూ వుంది

కుండలో్త కసిగా దిమ్మరిస్తూ వున్న ఆ వర్షంలో, కొండల మధ్యన, అడవి ప్రదేశంలో, ఒంటరిగా నిలుచుని వున్న ఇన్స్పెక్షన్ బంగళాలో, దొరగారు దిగివున్నారు దొరగారికి తెగ చిరాగ్గా వుంది; అడవిలో షూటింగ్‌కని వచ్చి నాలుగు రోజులయింది పని జరగలేదు వచ్చినప్పటి నుంచీ ఒకటే మబ్బులు. ఆర్టిస్టులూ, టెక్నికల్ స్టాఫూ, తమకేం పట్టనట్లు, వాతావరణాన్ని, మందుగొట్టి ఎంజాయ్ చేస్తున్నారు, నాలుగు రోజుల నుంచీ ఎవడి నొప్పి గురించి ఎవడికీ బాధ ?

సిగరెట్ కాలుస్తూ, చిరాగ్గా వరండాలోకి వచ్చారు, దొరగారు అందుక్కారణం వుంది బెల్‌గొట్టి కుర్రాడ్ని పిలిచి, ఫారెన్ మందు తెమ్మన్నారు దొరగారు, అంతకు ముందే

''అయిపోయిందండి'' అన్నాడు, భయం భయంగా

''నాన్సెన్స్ పోనీ, చికెనూ పరోటాలూ తీసుకునిరా బాగా ఆకలిగా వుంది ''

''అవీ లేవండి ''

''డాంఫూల్ ! మరి ఏమున్నాయిరా ?''

''ఏమీ లేవండి అంతా బాగా జరిగితే, మనం ఈపాటికి బెజవాడలో డిన్నర్ తీసుకుని రయిల్లో ప్రయాణం చేస్తూ వుండాలండి ఉ:

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

శ్రీనివాస్ – భువనేశ్వర్

కొందరి ఆదర్శాలు పుస్తకాలలో అందమైన అక్షరాలకే పరిమితాలా?

★ అది వాళ్ల ఖర్మ ఆదర్శాలు అందుకో కలవిగా వుండాలి

పి. ఎస్. వి. – శృంగవరపుకోట

మీ ప్రశ్నావళే చూసేది ముందు పత్రికలో అరె – అప్పుడే అయిపోయిందా? మరో పేజీ కేటాయిస్తే బాగుంటుందేమో అన్పిస్తోంది

★ ఇంకాస్త తినాలని వుండగానే - తినడం ఆపడం - ఆరోగ్య లక్షణం అనేవాడు మా పెద్ద మావయ్య అప్పుడే తిన్నది రుచిగా కూడా తోస్తుందిట!

ఎం. ఎస్. వి. ఆర్. – బరంపురం

ప్రశ్నావళిలో ఎప్పుడూ ప్రేమలూ పెళ్లిళ్లూ అని వుంటాయి అదీ తప్ప యింకో ధ్యాస లేదా?

★ నాకుంది మీకూ ఉందా?!

పి. డి. – విశాఖపట్నం

అక్కయ్యా స్త్రీ సృష్టికి మూలం అంటారు – ఇది ఎంత వరకు నిజం?

★ పూర్తిగా నిజం సందేహం దేనికి?

పూలని మాలకడుతున్నప్పుడు ఏ స్త్రీకైనా పుష్ప విలాపం గుర్తుకు వస్తుందా?

★ వాళ్లకేం పిచ్చా? వెర్రా?!

ఎ ఎస్ – దొడ్డిపట్ల

మనిషి జీవించేది ఎందుకు?

★ ముగింపు వచ్చే దాకా సాగాలి కనుక!

వి. కె. ఆర్. – చౌటువాడ

జీవితంలో విలువైనది ఏమిటి చెప్పండి?

★ జీవితమే విలువైనది దాన్ని మనం వినియోగించేదాన్ని పట్టి దాని విలువ పెరగడం తరగడం జరుగుతూ వుంటుంది

రమేష్ – ఉరవకొండ

సామాన్య మానవుల జీవితం చాలా కష్టంగా వుంది ఏ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు కారణం?

★ వీళ్లేం చెయ్యలేరని తెలిసి

ఎ. ఎన్ ఎం – పనపాకం

ఆస్తి అంతస్తు చూసి ప్రేమించే ప్రేమ నిజమైన ప్రేమా?

★ అదీ ప్రేమ కాదు కట్నం కానుకలు వచ్చా- పిల్లని ప్రేమించాననడమూ ప్రేమ కాదు

కె. కె. – బెండమూర్లంక

కన్యాశుల్కం మళ్లీ వస్తే?

★ ఎక్కువ డబ్బిచ్చిన వాడికి పిల్ల నమ్ముతారు!

ఆర్. కె. – వెంకటాపురం

మీరు ఆడదాని తప్పు వున్నా ఆడదాన్నే సమర్థిస్తారు

★ ఆడది తప్పు చేస్తే – సవాలక్ష కారణాలుంటాయి మగవాడలాంటి పని సరదాక్కొడ చేస్తాడు!

(66వ పేజీ చూడండి)

వర్షం వలన మొత్తం ప్రోగ్రాం అప్‌సెట్ అయింది సార్''

దొరగారు పళ్ళు కొరుక్కుని— ''ఎక్కడన్నా ఏమన్నా దొరుకుతుందేమో చూసిరా' అన్నారు

''మన హీరోగారు చెప్పగా ఆ పనీ ఇందాకే చేసానండీ అసలు ఇక్కడ ఏం దొరకవండీ మనం తెచ్చుకున్నవాట్నే అన్నింట్నే మనవాళ్ళు వూడేసారండీ'' అన్నాడు కుర్రాడు వినయంగా, తన తప్పేం లేదన్నట్లు

''రాస్కెల్, గెటవుట్'' అని అరిచి, దొరగారు చిందులు వేయగా, ఆ కుర్రాడు పారిపోయాడు కసిగా సిగరెట్ పీలుస్తూ, వరండాలోకి వచ్చిన దొరగారి కళ్ళకి, ఆ వరండా, ఒక మూల వొదిగి కూర్చుని, చలికి వణికిపోతూ వున్న, ఒక ఆడదీ, ఒక మగాడూ, పిల్లా కనపడ్డారు తిక్కరేగి చిందులు వేయగా 'ఎవర్రా మీరూ?' బిగ్గరగా అరిచారు దొరవారు ఆ అరుపుకి వాళ్ళు మరింతగా వణికిపోయారు నోట మాట రాక బిత్తరచూపులు చూసారు కుర్రాడ్ని పిలిచి, బూతులు తిట్టి, వాళ్ళని, ఆ దొంగ రాస్కెల్సుని, మెడబట్టి అవతలకి గెంటమని ఆర్డరు వేసారు దొరగారు, కోపంగా

''సార్ ఆ పిల్లదానికి వంట్లో నలతగా వుందట ఈ చుట్టుప్రక్కల తల దాచుకోవటానికి ఇంకే చోటూ లేదు వర్షం దంచికొడుతూ వుందండి పాపం నన్నడిగారు, జాలిపడి సరే నన్నానండి''

''స్టుపిడ్! నోర్మూసుకుని నేను చెప్పిన పనిచెయ్'' దొరగారు గర్జించారు నోర్మూసుకుని, దొరగారు చెప్పినట్లే వాళ్ళని ఆ వర్షంలోకి వెళ్ళగొట్టాడు, దొరగారు జీతమిచ్చి పెట్టుకున్న ఆ కుర్రోడు

ఆ రాత్రంతా కడవలోత్తి దిమ్మరించినట్లు వర్షం కురుస్తూనే వుంది దొరవారికి నిద్ర పట్టలేదు కడుపులో ఆకలి చెలరేగింది కారు పంపించి, ఎంత ఖర్చయినా సరే, విశాఖపట్నం పంపించి తెప్పించుకుందామంటే, వాగులు పొంగి, రోడ్లు బందయ్యాయని తెలిసింది! మద్రాసులో నాలుగు బంగళాలూ, మూడు పెద్ద వ్యాపారాలూ, బ్యాంకుల్లో మూల్గుతున్న కోట్ల డబ్బూ! ఎన్ని వుండి ఏం లాభం? ఈ రోజున తను ఆకలితో నకనకలాడమని రాసిపెట్టి వుంది! ఆకలికి అల్లాడి, దిగులుతో కన్నీరు పెట్టారు దొరవారు! గిలగిలలాడారు! విచిత్రమయిన విధి వైపరీత్యం! డాం ది హెల్!

భళ్ళున తెల్లవారింది ఆకలి కడుపులో భగ్గున మండుతూ వుండగా, నిద్రలేక ఎర్రబడి మండుతూ వున్న కళ్ళతో గదితలుపులు తీసుకుని వరండాలోకి వచ్చారు దొరగారు

వర్షం వెలిసింది! అల్లంత దూరంలో చెట్టుక్రింద మూడు రాళ్ళ మధ్య, పొయ్యి వెలుగుతూ వుంది మాసిన గుడ్డల మూట లోపల్నుంచి, పెనం తీసి పొయ్యిమీద పెట్టాడు మగాడు ఆ మూటలోనుండే పొట్లంతీసి పిండి కలిపింది ఆడది అరచేతుల మధ్య వత్తి, రొట్టెల్ని పెనం మీద కాల్చాడు మగాడు ఆ రొట్టెల్ని నవుల్తూ గలగల కబుర్లు చెప్పుకుంటూ, ప్రపంచాన్ని మరిచి, తింటూ బ్రహ్మానందంగా వున్నారు వాళ్ళు కూతురు ఆ ప్రక్కన కూర్చుని తనూ రొట్టె నవుల్తూ వుంది

''రేయ్!'' దొరగారు అరచారు నౌకరు కుర్రాడు గజగజలాడుతూ పరుగెత్తి వచ్చాడు దొరగారు తర్జనితో అటు చూపి— 'వాళ్ళ దగ్గర కెళ్ళి రొట్టెలు కొనుక్కురారా ఎంత డబ్బయినా సరే' అని దొరగారు ఆర్డరు ఇచ్చారు కుర్రాడు అటు వురికాడు క్షణాల్లో

ఆకలి! ఘోరమయిన ఆకలి!

అబ్బ! ఎంత ఆకలిగా వుంది!

క్షణాలలో – ఒక రొట్టె పట్టుకు వచ్చి ఇచ్చాడు దొరగారు పంపిన, కుర్రాడు దాన్ని ఆబగా నమిలి, తృప్తిగా త్రేన్చి, నీళ్ళు తాగి బ్రహ్మానందం అనుభవించారు అది సజ్జరొట్టె!

''రేయ్!'' అన్నారు దొరగారు కుర్రాడు వినయంగా శరీరం వొంచి నిలబడ్డాడు

''ఈ వంద నోటుని తీసుకెళ్ళి వాళ్ళకిచ్చిరారా థాంక్స్ చెప్పి'' తృప్తిగా, ఆదరంగా, వంద నోటుని అందించారు దొరగారు ఆ నోటు పట్టుకెళ్ళిన కుర్రవాడు, క్షణాల్లో బంతిలా తిరిగి వచ్చి, ఆ నోటుని తిరిగి దొరగారికి అందించాడు

''వాళ్ళు ఎంత చెప్పినా, డబ్బు పుచ్చుకోలేదు సార్ వాళ్ళు అంతే!'' అన్నాడు

దొరగారు ఆశ్చర్యంగా శూన్యంలోకి చూసారు ఏదేదో అన్పించి మనసు అదోలా అయింది

ఆ మగాడూ, ఆడదీ, పిల్లతో, సామాను సర్దుకుని, అక్కడ్నించి వెళ్ళిపోవటానికి తయారవుతున్నారు బంగళాలో జనాలు నిద్రలు లేస్తున్నారు. త్వరలో పేకప్ చేసుకుని తిరుగు ప్రయాణానికి సిద్ధమవుతున్నారు వెంటనే విశాఖపట్నంలో వాలకపోతే ప్రాణాలు నిలిచేట్టు లేవు! దొరగారు ఇంకా ఆశ్చర్యం నుంచి బయటపడక ముందే, సూర్యుడు తూర్పు దిక్కున ఎర్రరంగు పులమటం మొదలు పెట్టాడు ★

కాన్సరు మందుగా పసుపు!


పసుపు భగవంతుడు మనిషికి యిచ్చిన అద్భుత వరమని ప్రొఫెసర్ ధార్, డాక్టర్ లాహిరి, డాక్టర్ దత్తా వో సంయుక్త ప్రకటన చేశారట ఈ పసుపును తెలుగులో కస్తూరి పసుపు అంటారట ఇంగ్లీషులో టర్మరిక్ అని పిలిచే దీనిశక్తి అద్భుతమని, ఇది కాన్సరుకు అమోఘమైన మందనీ, గ్రహణి, రక్త విరేచనాలకు చక్కని మందు అని ఎలుకలమీద ప్రయోగించి కనుగొన్నారట కలరా వ్యాధిని కలిగించే సూక్ష్మ క్రిములను యీ పసుపు నిరోధిస్తుందట

జనాభాలో రెండవ స్థానం – అభివృద్ధిలో పదో స్థానం!

ప్రపంచంలో భూవిస్తీర్ణంలో మన భారత దేశం ఆరోదట ఆసియాలో రెండోదట ప్రపంచ రాజ్యాలలోని జనాభా లెక్కలలో చైనా మొదటిదట మనం రెండోవాళ్ళమట పారిశ్రామికంగా అభివృద్ధి అయిన దేశాలలో మన దేశం లెక్కకు వచ్చి అట్టే పెద్ద పది దేశాలలో ఆఖరి స్థానం ఆక్రమించిందట

అమెరికాలో ఇళ్ల కరువు!

అమెరికాలో ఈరోజు వుండ యిళ్లు లేని వారి సంఖ్య రోజు రోజుకూ పెరిగి పోతోందట ఒక్క న్యూయార్క్‌లో నలభైవేల కుటుంబాలకు యిళ్లు లేవట ఇళ్లు కట్టడానికి 60 మిలియను డాలర్లు ఖర్చు పెట్టాలని బడ్జెట్టులో వేస్తే, అది శుద్ధ దండుగ ఖర్చని ప్రెసిడెంటు రీగన్ ఆ ఫండ్సు యివ్వలేదట ఆయన దృష్టంతా యుద్ధ పరికరాల తయారీ మీదే వుందట – కిమర్థం!





హత్యలకి కారణమైన ఆస్తి తగాదా!

సేలంజిల్లా ఆత్తూరుకు చెందిన నడవలూరు అనే వూరిలో అన్నదమ్ముల మధ్య ఆస్తి తగాదాలు వచ్చి పళనివేలు అనే అతను తన అన్న పెరియసామిని కొట్టి చంపేశాడట ఈ దారుణాన్ని కళ్ళారా చూసిన అతని తమ్ముడు రాధాకృష్ణ కోర్టులో తన అన్న పళనివేలే యీ హత్య చేశాడని సాక్ష్యం యిచ్చాడట అరెస్టయి బెయిలుమీద బయటికి వచ్చిన పళనివేలు మళ్ళీ ఆస్తి పంపకాలు చేయమని పంచాయితీ పెట్టి మాట్లాడి, ఆ మర్నాడు తన తమ్ముడు రాధాకృష్ణతో అనవసరమైన పోట్లాట పెట్టుకుని దుడ్డుకర్రతో అతని తలమీద కొట్టి, అతన్ని చంపేసి ఎన్ని హత్యలకయినా వొకే శిక్ష కదా అన్నాడట అచ్చ తమిళంలో

ఆస్తికోసం తమ్ముడిని, మరదలిని అంతం చేసిన కిరాతకుడు!

శంకరగిరి అనే వూరుకు చెందిన రామసామి గివుండరుకు సంతానం లేనందువల్ల ఆ ఆస్తి తనకే చెందాలని, అలా వీలునామా రాయమని ఆతని అన్న ముత్తు ఆ రామసామిని రోజూ వేపుకు తినేవాడట వో రోజీ గొడవలో అతను రామ సామిని చితక బాదితే ఆతనీ విషయం గ్రామ పంచాయితీలో పెట్టే పంచాయితీకి ముత్తురాను పో అన్నాడట ఆ మర్నాడు ముత్తురామసామి యింటికి వెళ్ళి ఏరా నామీద పంచాయితీ పెట్టావురా అని గడ్డపారతో గుండెల్లో పొడిచి చంపి, అంతతో ఆగక, ఆయన భార్య నల్లమ్మాళ్‌ని కొట్టికొట్టి చంపేశాడట

వైట్ హౌస్ అధికారులకి కానుకలు!

అమెరికన్ ప్రెసిడెంట్ అధికార నివాసం వైట్‌హౌస్‌లో అధికారులలో అతి ముఖ్యమయిన అధికారులు—ప్రెసిడెంటు ఆలోచనాపరులలో అతి ముఖ్యమయిన వారిలో ముఖ్యమయిన ఎడ్విన్ మెస్సె సౌత్ కొరియా ప్రభుత్వం నుంచి అతి ఖరీదయిన కానుకలు బహుమతిగా స్వీకరించారట డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ బేరీ స్పెక్స్ కూడా ఈ విధమైన కానుకలు యధాశక్తి స్వీకరించి, యీ విషయాన్ని చట్టప్రకారం కనీసం తరువాత నయినా ప్రభుత్వానికి తెలియజేయలేదట వైట్ హవుస్ చట్టప్రకారం అక్కడ ఎవరూ ఏ విధమైన బహుమతులూ స్వీకరింపరాదట – అప్పుడు వాటిని కానుకలందుమా – లేక !!

ఉక్కుగా మారిస్తే ఏడింతల ఆదాయం!

భారతదేశం తన సంపద ఇనుప ఖనిజాన్ని ఉక్కుగా మార్చి ఎగుమతి చేస్తే ప్రస్తుతం వస్తున్న 400 కోట్ల ఆదాయం బదులు 2850 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని ప్రఖ్యాత పారిశ్రామికవేత్త ఆదిత్య విక్రమ్ బిర్లా అన్నారట!

జీవసమాధిలో 40 రోజులు!

హరిదాస్ అనే వొక యోగి పంజాబుకు చెందిన లాహోర్ నగరంలో తన శిష్యుల ఎదుట, పలువురు చూపరుల ఎదుట సజీవసమాధి అయి, నలభై రోజుల తర్వాత ఆ సమాధి తవ్వితే చక్కగా సజీవంగా, చిరునవ్వుతో బయటికి వచ్చారట ఆనకాయన చాలా దశాబ్దాలు జీవించారట ఇది 1837 లో జరిగిందట!



కట్న పిశాచికి మరో అబల ఆహుతి!

సేలం పులుకుత్తు వీధికి చెందిన వరద రాజన్ తన భార్య 21 ఏళ్ళ లోకనాయకిని మీ బాబునడిగి డబ్బు పట్రా అని వేధించుకు తినేవాడట దీనికి అతనికి ఆతని తలిదండ్రులు, అన్నగారు, ఆతని భార్యా తోడుగా వుండేవారట ఆ అయిదుగురూ కలసి లోకనాయకిని అస్తమానూ చితకబాదేవారుట రిలే ప్రోగ్రాములమీద తీరుబడి వుంటే అంతా కలిసి ఆపని చేసేవారట మొన్న 27వ తేదీ (జూన్) మీ అమ్మాయి కడుపునొప్పి భరించలేక నిప్పంటించుకుని చనిపోయిందని ఆ లోకనాయకి తండ్రి గణపతికి కబురుపెట్టే, ఆయన పోలీసు రిపోర్టిస్తే యీ అయిదుగురుని పోలీసు అరెస్టు చేసి విచారిస్తోందట ★



సీరియల్ జీవితం మెకానికల్ సెంటిమెంటల్

యర్రంశెట్టి శాయి

(గత సంచిక తరువాయి)

మర్నాడు కృష్ణ ఆఫీస్‌కి చేరుకునేసరికి తొమ్మిది దాటింది ఉష అప్పటికే ఏవో కాగితాలు టైప్ చేసుకుంటోంది

"గుడ్‌మార్నింగ్" అన్నాడతను తన సీట్లో కూర్చుంటూ

"గుడ్‌మార్నింగ్" అందామె చిరునవ్వుతో

సొరుగులోనుంచి ఫైల్ తీసి మరో ఆర్టికల్ అనువాదం చేస్తూ కూర్చున్నాడతను.

"ఇంట్లోకి మారిపోయారా ?" తనే కల్పించుకుని అడిగిందామె

"అవునండీ ! నిన్న సాయంత్రమే —"

"ఎలా వుందిల్లు ?"

"ఫరవాలేదు —" ఆమెవంక చూడకుండానే మాట్లాడుతున్నాడతను

"ఎక్కడది ?"

"దిల్‌షుక్‌నగర్‌లో —"

"అరె ! దిల్‌షుక్‌నగర్‌లోనా?" ఆశ్చర్యంగా అడిగిందామె

"అవును ! ఏం ?"

"మా ఫ్రెండ్ ఓ అమ్మాయి అక్కడే ఉంది ఎప్పుడూ తనింటికి వెళ్తుంటాను నేను అక్కడ ఏరియా ఏది ?" అడిగిందామె

"నాకు కొత్త కదండీ — ఏమీ తెలీదు"

"ఏమయ్యా, ఎడిటరూ ఇంట్లోకి మారావా నిన్న ?" లోపలికొస్తూ అడిగాడు ఆచారి నవ్వుతూ

"ఆ ! మారిపోయానండీ !"

"అయితే ఇంక ఆలస్యం చేస్తావెందుకు ? స్వీట్స్ తెప్పించు —" కృష్ణ నవ్వాడు

"మీ ఇష్టం సార్ ! హబీబ్‌తో చెప్పండి"

హబీబ్ కాసేపట్లో స్వీట్స్ పాకెట్ తెచ్చి అందరికీ స్వీట్లు పంచాడు

కాసేపటి తర్వాత ప్రసాద్ ఫోన్ చేశాడు కృష్ణ కోసం

ఉష ఫోన్ అందుకుని కృష్ణను పిలిచింది

"సారీ బ్రదర్ ! సడెన్‌గా ఇల్లు ఉందని తెలిసేసరికి నీకు చెప్పకుండానే వెళ్ళిపోవాల్సి వచ్చింది" అతనిని మాట్లాడనీకుండా తనే చెప్పేశాడు కృష్ణ

"నువ్వు వట్టి ఇడియట్‌విరా ! పక్కవాడు చెప్పే మాటలు తలకెక్కవ్ ! నువ్ పట్టిన కుందేటికి మూడే కాళ్ళు —"

"సారీ చెప్పాను కదురా !"

"నువ్ చేయదల్చుకుంది చేసేసి చెప్తే సరిపోతుందనుకుంటున్నావా ?" కృష్ణ ఏమీ మాట్లాడలేదు.

"మరి నీ భోజనం మాటేమిటి ? ఎలా చేస్తున్నావ్? హోటలా — వండుకుంటున్నావా?"

"వండుకోవడం నావల్లకాదురా ! నాలుగు మెతుకులు హోటల్లోనే తినేస్తాను"

"మరి దానికి నీ జీతమెలా సరిపోతుం దనుకుంటున్నావ్ ?"

"ఎలాగోలా ఎడ్జస్ట్ అవుతాను !"

"నేను చెప్తున్నానుకదా ! నెల రోజుల్లోపలే నువ్ చచ్చి ఊరుకుంటావ్ !"

"పాపాలు చేసినవాళ్ళు అంత త్వరగా పోరులే ! భయపడకు" నవ్వుతూ అన్నాడు కృష్ణ

ప్రసాద్ ఫోన్ పెట్టేశాడు కోపంగా

కృష్ణ మాటలు వింటూన్న ఉషకు ఒక్క సారిగా అతని మీద జాలి కలిగింది

ఎందుకో అతను ఎన్నో కష్టాల్లో ఉన్నాడన్నీ ఎంతో అభిమానవంతుడవడం వల్ల అతని స్నేహితుడింట్లో ఉండకుండా వేరే ఇంటికి మారాడనీ ఊహించుకుందామె తను అంతకు ముందు ఊహించుకున్నట్లుగా అతను ఎదుటి వ్యక్తిని నిర్లక్ష్యం చేసే వైఖరి కలవాడు కాదనీ, అతని తత్వమే అంతనీ కూడా అర్థం చేసుకుందామె

మధ్యాహ్నం లంచ్ టైములో ఆచారి హబీబ్‌లతోపాటు హోటల్లో టీ తాగి వచ్చాడు కృష్ణ

అంతవరకూ హుషారుగా నవ్వుతూ నవ్విస్తూ మాట్లాడిన ఆచారి అకస్మాత్తుగా సీరియస్ అయిపోయాడు

"కృష్ణా ! గుండెల్లో దడగా ఉంది! ఇంటి కెళ్లిపోతాను" అన్నాడు బాధగా

"అలాగే సార్ ! రిక్షా పిలవమంటారా ?"

"అవునోయ్— త్వరగా పిలు —"

"పోనీ డాక్టర్ దగ్గర కెళ్తే ?"

"మా ఇంటి దగ్గరే నర్సింగ్ హోమ్ ఉందిలే ! అవసరమయితే అక్కడ చేరతాను" అన్నాడతను ఆయాసంగా

కృష్ణ బయట నిలబడ్డ హబీబ్ దగ్గర కెళ్ళి ఆటోరిక్షా తీసుకురమ్మని చెప్పేడు

ఆటోలో ఆచారితోపాటు హబీబ్‌ని కూడా తోడు పంపించాడు

హబీబ్ సాయంత్రం అయిదుగంటలకు గాని తిరిగి రాలేదు

"ఏమిటంత ఆలస్యం అయింది ?" ఆత్రుతగా అడిగింది ఉష

"ఆచారిగారు చనిపోయారండీ !"

ఇద్దరూ నివ్వెరపోయారు

"చనిపోయారా ?"

"అవును !"

జరిగిన కథ—10 : కృష్ణ సావిత్రిని ప్రేమిస్తున్నానని చెపుతాడు అతని తత్వం తెలీని సావిత్రి తనూ అతనిని ప్రేమిస్తున్నట్లు చెపుతుంది ప్రసాద్ ఉద్యోగంలో చేరను హైదరాబాదు వెళ్లిపోతాడు కృష్ణ తన మాయమాటలతో సావిత్రిని లొంగతీసుకొని మొహం చాటువేస్తాడు సావిత్రి తనకు పెళ్లి కుదిరిందని చెప్పినా కృష్ణ ఆ విషయాని కంత ప్రాముఖ్యత నీయకపోవడం ఆమెకు కలవరపాటును కలిగిస్తుంది సావిత్రిని ఏ విధంగా వదిలించుకుందామా ! అని ప్లాన్స్ వేస్తుంటాడు కృష్ణ కృష్ణ అంతర్యం తెలుసుకొన్న సావిత్రి తల్లడిల్లిపోతుంది చెల్లెలు రుక్మిణి మరణంతో కృష్ణకు కనువిప్పు కలుగుతుంది సావిత్రిని పెళ్లి చేసుకోడానికి నిర్ణయించుకొని వచ్చేటప్పటికి సావిత్రి ఆత్మహత్య వార్త వింటాడు ఆమె చనిపోకముందు తనకు రాసిన ఉత్తరం చదవసాగాడు సావిత్రి రాసిన ఉత్తరం చదివి చిత్రవధ ననుభవిస్తాడు కృష్ణ సంగతి తెలిసికొన్న సీతారామయ్య కృష్ణను అనకాపల్లికి తీసుకొని వెళ్లిపోతాడు కృష్ణ దిగులుతో కృశించిపోవడం చూసిన అనూరాధ అతనికి పెళ్లి చేస్తే మనుష్యులలో పడతాడేమో ! అని భర్తతో చెపుతుంది కృష్ణ అన్న, వదినలకు భారంగా ఉండటం ఇష్టం లేక ఉద్యోగాన్వేషణకై హైద్రాబాదు వెళుతాడు ప్రసాద్ సహాయంతో అక్కడ దీపిక పత్రికాఫీసులో ఉద్యోగంలో చేరుతాడు 'దీపిక' పత్రికాధిపతి రాజయ్య కూతురు జయలక్ష్మి కృష్ణతో స్నేహం చేయాలని ఉవ్విళ్లూరుతుంది కృష్ణ వేరే గది అద్దెకు తీసుకొని ప్రసాద్ ఇంటినుండి షిఫ్ట్ అయి వెళ్లిపోతాడు

"ఎలా ? "

"ఇంటికెళ్లేసరికి గుండెపోటు వచ్చేసింది అదే ఆటోలో నర్సింగ్‌హోమ్‌కి తీసుకెళ్లారు వాళ్ళు, అక్కడ చేరిన రెండు గంటలకు ప్రాణం పోయింది " బాధగా అన్నాడతను


ఉష తన సీట్లో దిగాలుపడి కూర్చుండి పోయింది

"రాజయ్యగారికి చెప్పావా ?" అడిగిందామె

"ఇంటికెళ్లి చెప్పేవస్తున్నానండీ "

కృష్ణకు మనసంతా అదోలా అయిపోయింది

అంతవరకూ జీవితం ఎంత ఆనందంగా ఎంత వాస్తవమైనదిగా కనిపించిందో, రుక్మిణి



సావిత్రిల ఆత్మహత్య తరువాత అంత దారుణం గానూ, అంత తాత్కాలికంగానూ, కనబడు తోంది తేరుకోడానికి ఛాన్స్ ఇవ్వకుండా షాక్‌లు తగులుతున్నాయ్

" మిమ్మల్ని వెళ్లిపో మన్నారు రాజయ్యగారు "

కృష్ణా, ఉషా, ఇద్దరూ బయటికొచ్చి నిలబడ్డారు

హబీబ్ ఆఫీస్‌కి తాళంవేసి రాజయ్య ఇంటి వేపు వెళ్లిపోయాడు

ఇద్దరూ బస్‌స్టాప్ వేపున నడవసాగారు

"చావనేది ఎంత దారుణమో చూడండి! ఏ క్షణాన్న ఏంజరుగుతుందో ఎవరూ చెప్పలేరు " అంది ఉష తల వంచుకుని నడుస్తూ

కృష్ణకి ఒక్కసారిగా సావిత్రి గుర్తు కొచ్చింది

తన కౌగిట్లో ఒదిగిపోయి " కృష్ణా " అంటూ కన్నీళ్లు పెట్టుకున్నప్పటి దృశ్యం కళ్లముందు మెదిలింది

ఆమె స్పర్శ ఇంకా తన్నంటి పెట్టుకుని ఉన్నట్లే ఉంది అతనికి కళ్ళవెంబడి నీళ్ళు తిరిగినయ్

"నేను వెళ్తాను ఉషాదేవిగారూ " అనేసి కళ్ళవెంబడి కారుతున్న కన్నీళ్ళు కర్చీఫ్‌తో తుడిచేసుకుని వెనక్కు తిరిగి వడివడిగా వెళ్ళి పోయాడతను

ఉష అతని ప్రవర్తనకు విస్తుపోయి చూస్తుండిపోయింది

* * *

మర్నాడు కృష్ణ ఆఫీస్‌కి చేరుకునేసరికి రాజయ్య ఒక్కడే దిగాలుపడి కూర్చుని కని పించాడు

"గుడ్‌మార్నింగ్" అన్నాడు కృష్ణ

"ఆచారి భలే దెబ్బ కొట్టేశాడయ్యా నాకు " అన్నాడతను బాధగా

కృష్ణ ఏమీ మాట్లాడలేదు

"నాకు నిజంగా కుడిచెయ్యి పోయినట్లే— మంచి ఫ్రెండు నా కతను— క్లాస్‌మేట్సుం— ఇద్దరం—అదో బాధ—



ఇటీవల హైదరాబాదులో "సెస్విన్ సాంస్కృతిక సంఘం" ప్రథమ వార్షికోత్సవ సందర్భంలో డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావుని ప్రముఖ కవి, పండితులు డా. దివాకర్ల వెంకటావధాని సన్మానిస్తున్న దృశ్యం. ఫిల్మ్ సెన్సార్‌బోర్డు సభ్యులు శ్రీ ఎస్. సుబ్బరామిరెడ్డి, సినీ దర్శకులు దాసరి నారాయణరావుగార్లని చిత్రంలో చూడవచ్చు.

నేను ఇంటికి వెళ్ళిపోతున్నాను– మనసేం బావుండలేదు– ఎవరు వచ్చినా నేను లేనని చెప్పేండి..."

తలూపాడు కృష్ణ.

అతను భారంగా అడుగులు వేసుకుంటూ ఇంటికి వెళ్ళిపోయాడు.

మరి కాసేపటికి ఉష వచ్చింది.

"గుడ్‌మార్నింగ్" అంది వస్తూ.

"గుడ్‌మార్నింగ్..."

కొద్దిసేపు ఇద్దరూ మౌనంగా ఉండిపోయారు. హబీబ్ పోస్ట్ తెచ్చి ఆమె ముందుంచాడు.

అన్నీ చదవసాగిందామె.

"రాజయ్యగారు ఇవాళ రానని చెప్పారు–" ఆమెతో చెప్పాడు కృష్ణ.

"పాపం ఆయనకు మరీ బాధగా ఉండుండాలి..."

"ఇదిగో ఈ ఉత్తరాలకు జవాబు రాయాలి. ఏజంట్స్ లెటర్స్ ఇవి – ఇవన్నీ ఆచారిగారే చూచుకునేవారుమరి ... " కొద్దిసేపాగి కృష్ణతో అందామె.

"ఏం చేద్దామంటారు ?" అడిగాడు కృష్ణ.

"మనమే చూడాలి ఈ పనికూడా !"

"ఓ.కే.–నాకు కొంచెం గైడెన్స్ ఇవ్వండి. నేను చూచుకుంటాను ..."

ఆమె ఏజన్సీ రిజిష్టర్ తెరచి అందులోని వివరాలన్నీ చెప్పిందతనికి. వాళ్ళు కట్టిన డిపాజిట్– కాపీలు పెంచడానికి అనుసరించాల్సిన పద్ధతీ,

జీవితం - సెంటిమెంట్

వాళ్ళు కట్టిన డబ్బూ – ఇంకా బాకీ ఉన్న మొత్తం.

చాలావరకూ అర్థం చేసుకున్నాడు కృష్ణ.

ఆ మర్నాటి నుంచీ ఆమె సహాయంతో అతనే ఆ పనులన్నీ చేసుకోసాగాడు. ఒకోరోజు రాత్రి పదింటివరకూ కూడా ఆఫీసులోనే గడచిపోతోంది. అంతవరకూ అతనితో కావాలనుకున్న చనువు ఆ నాలుగురోజుల్లో ఏర్పడిపోయిందామెకి.

ఆమె మనసులో ఆ చనువువల్ల కొత్తకొత్త ఆలోచనలు చోటు చేసుకోసాగినయ్.

అతను ఎంతసేపూ ఆఫీస్‌కీ పత్రికకూ సంబంధించిన విషయాలు తప్పితే మరొకటి మాట్లాడడేం ? తను కట్టుకున్న చీర గురించీ, తన అలంకరణ గురించీ ఇవేమీ అతనికి పట్టవా? అతనికి ఆకర్షణ కలిగించాలని, అతని దృష్టిని మళ్ళించాలనీ తను చేసే ప్రయత్నాలు వ్యర్థం కావడంతో మరింత పట్టుదల పెరిగిపోతోంది. అతనెంత మంచివాడయినా కావచ్చు. పెళ్ళికాక ముందు ఆడాళ్ళతో అతిగా ప్రవర్తించడం తప్పని నీతికావ్యాలు చదివి, ప్రాక్టీస్ చేస్తూండవచ్చు. అంత మాత్రాన అసలు తన ఆకర్షణ నుంచి ఎలా తప్పించుకోవడం సాధ్యమవుతుంది ? తనకు ఆకర్షణ లేకపోతే అతని వయసులో ఉన్న మిగతా మగాళ్ళందరూ మరి ఎందుకు తననలా వెంటాడతారు ? ఎందుకు తన పరిచయం కోసం ప్రాకులాడతారు ?

ఆ రోజు మళ్ళీ జయలక్ష్మి వచ్చింది ఆఫీస్‌కి.

"థాంక్‌యూ కృష్ణగారూ ! మా ఫ్రెండ్ కథ ఈ ఇష్యూలో వచ్చింది..." అంది అతని కెదురుగ్గా కుర్చీలో కూర్చుంటూ.

అతను చిన్నగా నవ్వి మళ్ళీ తన పని తను చేసుకోసాగాడు.

"ఇంక నన్ను కూల్‌డ్రింక్ అడగడానికి ఆచారిగారు లేరు..." స్వగతంగా అందామె.

"మీరెక్కడ ఉంటున్నారు ?" కృష్ణ నడిగిందామె.

"దిల్‌షుక్‌నగర్ –"

"అబ్బ ! చాలా దూరం – కదూ ?"

"సిటీలో దూరానికి లిమిట్ ఏముంది లెండి..."

"అఫ్‌కోర్స్..." అని ఓ నిముషం ఆలోచించి మళ్ళీ అంది.

"మా ఇంట్లో సామాను ఎక్కువయిపోయిందిగాని లేకపోతే మీకో రూమ్ ఇవ్వడం సమస్యేం కాదు..."

ఉష ఆమె మాటలు జాగ్రత్తగా వినసాగింది.

"ఫరవాలేదులెండి–పెద్ద తేడా ఏముంది?" చిరునవ్వుతో అన్నాడతను.

"అన్నట్లు మీరు మా కాలేజికోసారి రాకూడదూ ?"

"ఎందుకు ?" ఆశ్చర్యంగా అడిగాడు కృష్ణ.

"మా క్లాస్ అమ్మాయిల ఇంటర్‌వ్యూ తీసుకుని మన పత్రికలో ఫోటోస్‌తోసహ ప్రచురిస్తే రీడర్స్ పార్టిసిపేషన్ ఎక్కువవుతుంది కదా !"

"మీ నాన్నగారితో చెప్పి చూడండి !"

"మా నాన్నకేం తెలుసు – భలేవారే మీరు అదేం అక్కర్లేదుగానీ మీరు సోమవారం వచ్చేయండి కాగితం కలం తీసుకుని..."

"కానీ ఏం ఇంటర్‌వ్యూ చేయాలీ, ఎలా చేయాలీ నాకు తెలీదు కదండీ ?" అయోమయంగా అడిగాడతను.

ఆమె పగలబడి నవ్వేసింది.

"ఇంటర్‌వ్యూ ఎలా చేయాలో తెలీదా ? మీరే పత్రికలోనూ చూడలేదా ?"

"లేదండీ !" సిగ్గుపడుతూ అన్నాడు కృష్ణ.

"అసలు మీకు ఏ పత్రికలూ చదివే అలవాటు లేదా ?" మరింత ఆశ్చర్యంగా అడిగిందామె.

"ఊహు ! లేదండీ !"

"బాగుంది– పత్రికలంటే తెలీకుండా – ఏ పత్రికా చదవకుండా– ఓ పత్రికకు ఎడిటరయారన్నమాట !"

కృష్ణ కూడా నవ్వేశాడు.

"నేను ఎడిటర్ని అవలేదండీ ! మీరే అనవసరంగా చేసేస్తున్నారు."

ఆ మాటతో ఉష కూడా నవ్వేసింది.

"ఇంటర్‌వ్యూ అంటే మరేం లేదండీ !

చదువయాక మీరేం చేయదల్చుకున్నారు ? మీ హాబీ లేమిటి ? మీ అభిమాన హిందీ, తెలుగు నటీనటులెవరు? మీ అభిమాన రచయిత ఎవరు? మీకు రాజకీయాలంటే ఆసక్తి ఉందా ? మీకేం కూరలంటే ఇష్టం— మీరు పిల్లుల్ని, కుక్కల్నీ లేక కుందేళ్ళనూ పెంచుతారా— ఇదే ఇంటర్వ్యూ అంటే ! ఇంకేముంటుంది ?''

''కానీ వీటివల్ల పాఠకులకేమిటి ఉపయోగం ?'' అడిగాడు కృష్ణ

''ఏడ్చినట్లుంది ప్రతినెలా ఓ అమ్మాయి ఫొటో వేస్తే చాలా మంది మగాళ్ళు పత్రిక కొంటారు— ఈ మాత్రం తెలీదా ?'' నవ్వుతూ అందామె

కృష్ణ కింకేం మాట్లాడాలో తెలియలేదు తనా ఇంటర్వ్యూల బారినుండి ఎలా తప్పించుకోవాలా అని ఆలోచించసాగాడు

ఆడపిల్లలకు దూరంగా— ఆ ప్రమేయమే లేకుండా గడపాలని తననుకున్నదానికి ఇలా అడుగులోనే హంసపాదు ఎదురవడం అశాంతిగా ఉందతనికి

''సారీ అండీ ! ఉషగారికి ఈ పని అప్పజెప్తే బాగుంటుంది '' అన్నాడు తన అభిప్రాయం చూచాయగా తెలియజేస్తూ

ఉష తృప్తిపడింది

''బాగుందండోయ్ ! మధ్యలో నన్ను ఇరికిచ్చారెందుకు ?'' అంది కృష్ణవేపు చిరుకోపంతో చూస్తూ

ఆ భంగిమలో ఇనుమడించిన ఆమె అందం చూసేసరికి మొదటిసారిగా అతనిలో సంచలనం కలిగింది

'చాలా అందమయిన అమ్మాయి' అనిపించిందతనికి

మరుక్షణమే అతని కళ్ళముందు సావిత్రి మొఖం కనిపించింది సావిత్రిని మించిన అందం ఎవరికుంది ?

అంత అందమయిన అమ్మాయిని తనేం చేశాడు ? తన చేతులతోనే చంపేశాడు

అతని మనసంతా పాడయిపోయింది

ఛటుక్కున అక్కడి నుంచి లేచి వడివడిగా బయటికెళ్ళిపోయాడు హోటల్లో కూర్చుని 'టీ' ఆర్డర్ చేశాకగానీ మళ్ళీ మనసు స్థిమితపడలేదు

చుట్టూ కోలాహలం— కేకలు— బయట ట్రాఫిక్ రద్దీ—

అతనలా హఠాత్తుగా బయటికెళ్ళిపోవడం చూసిన ఉష, జయలక్ష్మి ఇద్దరూ ఆశ్చర్యపోయారు

''ఏమిటంత సడెన్‌గా వెళ్లిపోయారు ?'' ఉష నడిగిందామె

''ఏదయినా అర్జంటు పని గుర్తుకొచ్చిందేమో'' అంది ఉష

అతను వచ్చేవరకూ జయలక్ష్మి అక్కడే కూర్చుంది

''ఎక్కడికెళ్ళారు ?'' అడిగిందతన్ని

''కొంచెం కళ్లు తిరిగినట్లనిపిస్తే — టీ తాగడానికెళ్లాను ''

''భలేవారే ! చెప్తే ఇక్కడికే తెప్పించేవాళ్లంకదా !''

''హాబిట్ లేదు కదాని'' నసిగాడతను

''అయితే మీరు సోమవారం నాతో మా కాలేజి కొస్తున్నట్లేగా ? '' అడిగిందామె లేచి నిలబడి

''ప్లీజ్ ! నా కలవాటు లేదా ఇంటర్వ్యూలు పోనీ మీరే చేసుకు రాకూడదూ ? ''

ఆమె ఓ క్షణం ఆలోచించింది

''సరే మీకిష్టం లేకపోతే పోనీండి'' అనేసి బయటకు నడిచింది

ఆమె వెళ్లిపోయాక ఉష అతనిని చూచి నవ్వేసింది

''ఇందాక నిజంగా మీకు కళ్లు తిరిగాయా ?''

''నిజమేనండీ ! ''

''నేనింకా ఆమె నుంచి తప్పించుకోడానికి అలా చేశారనుకున్నాను '' నవ్వుతూ అందామె

''అసలు కారణం ఏమిటంటే నిన్నంతా భోజనం చేయలేదు ఇవాళ ఉదయం కూడా కాఫీ తాగాను గానీ టిఫిన్ తీసుకోలేదు అందుకని కళ్లు తిరిగి ఉంటాయ్ ''

అతని మాటలు వినేసరికి ఆమె మనసంతా జాలితో నిండిపోయింది

''నిన్నటి నుంచీ ఏమీ తినకుండా అలా ఉండిపోయారా ? ఎందుకని ?'' ఆశ్చర్యపోతూ అడిగిందామె

''ఏమోనండీ ! ఉదయం హోటల్‌కెళ్ళేసరికి ఇంకా మీల్స్ రడీ కాలేదన్నాడు దానికోసం కూర్చోడం ఎందుకని ఆఫీస్‌కొచ్చేశాను రాత్రి ఇక్కడే పది దాటింది హోటల్స్ అన్నీ మూసేశారప్పటికి !''

''పోనీ ఇప్పుడు — భోజనం చేసి ఆఫీసుకి రావలసింది ''

''మధ్యాహ్నం లంచ్ బ్రేక్‌లో చేస్తాను లెండి ''

''అయినా మీరు హెల్త్ విషయంలో అంత కేర్‌లెస్‌గా ఉండకూడదు'' అందామె వెంటనే

అతను ఆమెవంక చూసి వెంటనే చూపులు మరల్చుకున్నాడు

మధ్యాహ్నం రాజయ్య ఏవో కొన్ని ప్రెస్‌కి సంబంధించిన ప్రూఫ్‌లు తీసుకొచ్చి అతనికిచ్చాడు

''త్వరగా దిద్ది ప్రెస్‌కి పంపించవోయ్ ! చాలా అర్జంటు వ్యవహారం ఇది ''

కృష్ణ అవి ముందుంచుకుని కరెక్ట్ చేయసాగాడు

ఆ పని పూర్తవాలంటే సాయంత్రం అయిపోతుందని తెలిసిపోయింది ఉషకి

అంతవరకూ అతను భోజనం చేయడం కుదరనే కుదరదు

''నేను చూస్తుంటానుగానీ మీరు వెళ్ళి భోజనం చేసిరండి'' అతని దగ్గరకొచ్చి నిలబడి అందామె

''ఫరవాలేదు నేను చేసేస్తాను ''

''మరి మీ భోజనం ?''

''రాత్రికి చేస్తాలెండి ! ముంచుకుపోయిందేమీ లేదు ''


ఆమెకు అతని పద్ధతి అర్థం కావడం లేదు

ఒకవేళ భోజనానికి డబ్బు లేదా ?

లేకపోతే ఎవరలా రెండు రోజులు భోజనం లేకుండా గడపగలరు ?

''మీకు ఆకలనేదే లేదా ?'' అడిగిందామె నవ్వుతూ

''ఉందండీ ! కానీ ఈ పనవాలి కదా !''



"నేను అంతవరకూ కరెక్ట్ చేస్తున్నానుగా --"

"మీకెందుకండీ శ్రమ!" ఆమె వంక చూడకుండా తన పని తను చేసుకుంటూనే మాట్లాడుతున్నాడతను

అతని ధోరణి చిరాకు కలిగిస్తోంది ఉషకి

"సరే మీ ఇష్టం" అనేసి తన దారిన తను సీట్లో కూర్చుని తను ఇంటి నుంచి తెచ్చుకున్న టిఫిన్ బాక్స్ తెరచి ఫలహారం చేయసాగింది మధ్యలో గుర్తొచ్చింది-- "తను తెచ్చుకున్న ఫలహారంలో అతనికీ భాగం ఇస్తే బాగుండేదేమో"

ఆ ఆలోచన రాగానే ఆమెకు తన ప్రవర్తన సిగ్గు కలిగించింది అతను అలా భోజనం లేకుండా ఉన్నాడని తెలిసి కూడా తను తనకేమీ పట్టనట్లు ఫలహారం చేయడం నిజంగా ఎంత దారుణం?

ఇప్పుడింక చేయగలిగిందేముందీ?

తనూ పూర్తిగా తినకుండా చేయి కడిగేసుకుందామె

అతను అదేమీ పట్టనట్లు తన పని తను సీరియస్‌గా చేసుకుంటూనే ఉన్నాడు

"ఇలాంటి విచిత్రమయిన మనిషిని నేనెక్కడా చూళ్ళేదు" అనుకుందామె అతని వంకే చూస్తూ

సాయంత్రం అవుతూండగా ప్రెస్‌లో పనిచేసే కుర్రాడు వచ్చి మరికొన్ని ప్రూఫ్‌లు ఇచ్చి అతను కరెక్ట్ చేసినవి తీసుకెళ్ళాడు

అవన్నీ పూర్తవాలంటే రాత్రి మళ్ళీ పది దాటిపోక తప్పదు అంటే అతను మళ్ళీ ఈరోజు కూడా భోజనం చేయకుండా గడపాల్సిందే తను అయిదయాక ఇంటికెళ్ళడానికి సిద్ధమయింది ఉష కానీ అతనిని — అతని మానాన వదలి వెళ్ళడానికి మనస్కరించడంలేదు అలా అని అతనికి తను ఏమి చెప్పినా ఉపయోగమూ ఉండదు

"నేను వెళ్తున్నాను" అందామె అతని దగ్గరకొచ్చి

"ఓ కే" తలెత్తకుండానే అన్నాడతను

"అంటే ఇవాళకూడా భోజనం చేయరన్న మాట!"

"ఎందుకు చేయను?" ఆశ్చర్యంగా ఆమె వేపు చూసి అడిగాడతను

"ఇవన్నీ అయేసరికి హోటళ్ళు ఎలాగూ మూసివేస్తారు"

"ఫరవాలేదులెండి! ఆబిడ్స్‌లో అదేదో హో ట లు ం ద ం ట రాత్రి రెండింటివరకూ భోజనం ఉంటుందట అక్కడ"

ఆమెకు వళ్ళు మండిపోయింది

"మీకు తెలీదేమో! సనత్‌నగర్‌లో ఇంకో హోటలుంది వాడు పొద్దున్న అయిదింటివరకూ భోజనం ఇస్తాడు"

అతను నవ్వాడు జవాబివ్వలేదు

జీవితం—సెంటిమెంట్

"అయినా నాకు తెలీక అడుగుతున్నాను మీరు మనిషా, మిషనా? ఎందుకిలా ఉదయం నుంచీ అర్ధరాత్రి వరకూ పనిచేయడం? మీకిక విశ్రాంతి అనేది అవసరంలేదా? బయట ప్రపంచంతో మీకేమీ పనిలేదా?" కోపంలో అనేసిందామె

అతను పని చేయడం ఆపి కాగితాలన్నీ పక్కకు తోసేశాడు

"మీకో విషయం చెప్పనా?" అడిగాడతను

"ఏమిటది?"

"నాకు రాత్రింబగళ్ళు పని కావాలి ఉషాదేవిగారూ! నన్ను నేను మర్చిపోయేంత ఎక్కువ పని నా క్కావాలి నాకు వంటరితనం శాపం లాంటిది ఏ మాత్రం భరించలేను అందుకే నేనిక్కడికొచ్చాను నాకు మిగతా ప్రపంచంతో సంబంధం ఉండకూడదనే రాత్రింబగళ్ళుఆఫీస్‌లో గడుపుతున్నాను" ఆవేశంగా అన్నాడతను

ఉష విస్తుపోందతని జవాబుకి

అతను కావాలనే అందరికీ దూరంగా వుంటున్నాడన్న విషయం ఆమెని కదిలించివేసింది

అంతవరకూ అతని గురించి తనమనసులో ఉత్పన్నమయిన సందేహాలన్నిటికీ సమాధానం దొరికిందనిపించింది

ఎందుకలాంటి వైరాగ్యం కలిగిందతనికి?

ఏ ఆలోచనలు అతన్ని వెంటాడుతున్నాయ్?

ఏ ఆలోచనల నుంచి తప్పించుకోవాలనుకుంటున్నాడతను?

ఒంటరితనం ఎందుకు శాపమయింది?

ఇవన్నీ ప్రశ్నలే!

ఈ ప్రశ్నలకు అతన్ని సమాధానం అడిగేంత చనువుగానీ, ధైర్యంగానీ తనకులేవు

ఇంకేమీ మాట్లాడకుండా ఇంటికి బయల్దేరిందామె

ఆ రాత్రి చాలాసేపు అతని గురించిన ఆలోచనలతోనే గడిపివేసిందామె

ఏం జరిగిందతనికి?

ఏదయినా ప్రేమ వ్యవహారమా?

ఇంకేదయినా ట్రాజెడీయా?

. ఏదో జరిగి ఉంటుంది అది తట్టుకోలేకే అతనీ పరిస్థితికొచ్చాడు ఈ వయసులోనే అలా జరగడం ఎంత దారుణం?

అతని తల్లిదండ్రులు అతని విషయం ఎందుకని పట్టించుకోవడంలేదు?

అన్నీ సమాధానం లేని ప్రశ్నలే!

మర్నాడు అతను ఆఫీసుకి పదకొండయినా రాకపోయేసరికి ఆమెకు ఆందోళన ప్రారంభమయింది

ఏం జరిగిందతనికి? ఎందుకని ఆఫీస్‌కి రాలేదు? ఇంతవరకూ ఎప్పుడూ ఇంత ఆలస్యం అవనే లేదు

హబీబ్‌ని పిలిచిందామె

"కృష్ణగారు రాలేదా?"

"ఇప్పుడే గదమ్మా ఆయన ఇంటికి వెళ్ళింది? ఇంకో గంట తర్వాత వస్తారు మళ్ళీ"

"ఇప్పుడెళ్ళటమేమిటి ఇంటికి?" ఆశ్చర్యంగా అడిగిందామె

"రాత్రంతా ప్రెస్‌లో అర్జంటు పని ఉందని ఆయనను ప్రెస్‌లో కూర్చోబెట్టారమ్మా రాజయ్యగారు ఉదయం అయిదింటికి ఆఫీస్ కొచ్చి తొమ్మిదింటి వరకూ ఆ టేబుల్‌మీదే పడుకున్నారు"

"మరి రాత్రి భోజనం?"

"రాజయ్యగారింటినుంచి టిఫిన్ కారియర్ పంపించారండీ!"

కొంత సంతృప్తి కలిగిందామెకి

ఒకవేళ అతను ఆ రాత్రి కూడా భోజనం లేకుండా ఉన్నాడేమోనని ఆందోళన పడింది తను అందుకే అతని కోసమని టిఫిన్‌బాక్స్‌లో ఎక్కువ దోశెలు తీసుకొచ్చింది

మరికాసేపటి తర్వాత వచ్చాడు కృష్ణ

రాత్రంతా నిద్రలేనట్లు లోతుకుపోయిన కళ్ళు చూస్తే తెలిసిపోతోంది

తననసలు గమనించకుండానే వెళ్ళి తన సీట్లో కూర్చున్నాడు

'గుడ్ మాణింగ్' అంది ఉష

"గుడ్ మాణింగ్' ఆమె వంక చూడకుండానే అని తన టేబుల్ మీదున్న ఉత్తరాలు తీసి చూడసాగాడు

ఆమెకు కోపం ముంచుకొచ్చింది

తనేమో రాత్రంతా నిద్రలేకుండా అతని గురించే ఆలోచిస్తూ గడిపి, అతని కోసం టిఫిన్ కూడా తీసుకొచ్చింది

అతనేమో తనసలు అక్కడుందన్న ధ్యాసే లేకుండా అతని పని చూచుకుంటున్నాడు

అలాంటి మూర్ఖుడి గురించి తనెందుకు పట్టించుకోవాలసలు? ఎందుకు బాధపడాలి?

దేవుడు

నువ్వున్నావని నమ్మిన వాళ్ళు
నికృష్టంగా
జీవితాలు సాగిస్తుంటే,
నీ పేరు ఉపయోగించుకొని
ప్రజలను మోసగించే వాళ్ళు
నిండైన జీవితాలను
వెలగబెట్టుంటే
ఎంత ఆస్తికుడికైనా
కలుగుతుంది
నాస్తికుని సిద్ధాంతాలే
నిజమైనవేమోనన్న నమ్మకం

— కో వేంకట పాపారావు

ఆసలు ఇంతకాలం ఏ మగాడి గురించీ ఆలోచించని తను ఇతని గురించి ఎందుకు ఆలోచిస్తోంది ?

తనతనిని ప్రేమిస్తోందా ? ఏమో ! అతని మీదున్న అభిమానం అర్థం అదేనేమో! ఎందుకు? ఏం చూసి ప్రేమిస్తోందతనిని ?

అతనికున్న అందం చాలా మందికుంది, ఎన్నో రోజులు తన వెంబడిపడి తన ప్రేమకోసం ప్రాధేయపడ్డ దీన్‌కుమార్‌ని తనెందుకు ప్రేమించ లేదు? అతనూ అందంగానే ఉండేవాడు అయినా అతనితో మాట్లాడ్డానికి కూడా తనకిష్టం లేక పోయింది

అందుక్కారణం తనకు మగజాతి మీదున్న ఏవగింపు ఈ ప్రేమ అనేది ఎంత పవిత్ర మైనదో, అంత నీచమైనది కూడా ఈరోజు ఆడదాని పరిస్థితి ఇంత దారుణంగా మారడానికి కారణం మగాడు ఈ ప్రేమ అనే ముసుగులో ఆడే నాటకం వల్లే ! ప్రేమ అనేది దీపంలో ఉండే మంట లాంటిది దీపపు పురుగుల్లా ఆడాళ్లు ఆ మంటలో పడి నాశనమయి పోతూం టారు

అందుకే తను మగాడికీ, ఆ ప్రేమ అనే దీపానికీ దూరంగా ఉంటూ వచ్చింది

రాజయ్య తన గదిలో నుంచి గట్టిగా ఎవరి తోనో ఫోన్లో మాట్లాడడం వినిపించి ఆలోచనల్లో నుంచి బయట పడిందామె

తను ఆలోచిస్తూ రాజయ్య ఆఫీసుకి రావడం కూడా గమనించనేలేదు అడ్వర్‌టైజ్ మెంట్స్‌కి బిల్స్ టైప్ చేస్తూంటే భారతి, లలిత వచ్చారు

'' రండి '' చిరునవ్వుతో ఆహ్వానించింది వారిని

ఇద్దరూ వచ్చి ఆమె కెదురుగ్గా కుర్చీలు లాక్కుని కూర్చున్నారు

''చాలా రోజులయింది కనిపించి! కదూ?'' అడిగింది ఉష

''అవును ! ఈ మధ్య ఎగ్జామిన్స్ ఉండడం వల్ల ప్రోగ్రామ్స్ ఏమీ లేకుండా పోయినయ్'' నవ్వుతూ అంది భారతి

''బాంక్ ఎగ్జామిన్ ఎలా రాశారు ?'' అడిగింది లలిత

'' అయామ్ శాటిస్ ఫైడ్ '' చెప్పింది ఉష

''అయితే సెలక్టయిపోవడం ఖాయమన్న మాట ''

''అవ్వాలి నా శిక్ష ప్రకారం అవకపోతే ఇంక అసలు ఏ బాంక్‌కీ అప్లయ్ చేయను ''

ముగ్గురూ నవ్వేసారు

''అలా చేయండి ! అప్పుడుగాని వాళ్ళకి బుద్ధిరాదు'' అంది భారతి

''ఊ రి కే వ చ్చా రా, ఏ మ యి నా మీటింగుందా ?'' అడిగింది ఉష

''రేపు సర్‌గమ్ సినిమాహాల్ ముందు పికెటింగ్ ఉంది '' చెప్పింది భారతి

''ఎందుకు ?''

''ఆ పిక్చర్లో హీరోయిన్ పోస్టర్ ఎంత వల్గర్‌గా ఉందో చూశారా ? అంత వల్గాంటీ ఈ మధ్య నేనెక్కడా చూళ్ళేదు అందుకని ఆ పోస్టర్స్ తీసేయమని పికెటింగ్ అన్నమాట ''

''బాగుంది !'' అంది ఉష.

''రేపు పొద్దున్న పదిగంటలకల్లా మన ఆఫీస్‌కి వచ్చేయండి !'' అంది లలిత

''ఓ ! అయామ్ రెడీ !''

''థాంక్యూ ''

''ఉండండి 'టీ' తెప్పిస్తాను — ''

''నో ప్లీజ్ ! ఎవరిళ్ళకు వెళ్ళినా 'టీ' తాగాల్సివస్తోంది! ఇంకా ఇక్కడకూడా ఎందుకు— వస్తాం ''

ఇద్దరూ వెళ్ళిపోయారు

''మీ 'స్త్రీ విముక్తిదళం' వాళ్ళొచ్చి నట్లున్నారు'' నవ్వుతూ ఆమె దగ్గరకొచ్చి అడిగాడు రాజయ్య

''అవునండీ — ''

''ఏమిటి సంగతి ? మళ్ళీ ఊరేగింపుందా ?''

''కాదండీ ! పికెటింగ్ ఉందట — సర్‌గమ్ సినిమాహాల్ ముందు ''

''ఎందుకు ?''

''అక్కడ హోర్డింగ్స్‌మీద చాలా వల్గర్ బొమ్మలున్నాయట హీరోయిన్‌వి — అవి తీసేయాలని పికెటింగ్ ''

''అలాంటి సినిమా తీసేవాడికీ, అలా బట్టలిప్పి నటించే అమ్మాయిలకూ, చూసే ప్రేక్షకులకూ లేని అభ్యంతరం మధ్యలో మీకెందుకు ?'' హేళనగా అన్నాడు రాజయ్య

ఉషకు కోపం ముంచుకొచ్చింది

''మీరేమీ అనుకోనంటే మిమ్మల్నోమాట అడుగుతాను—'' అంది రోషంగా

''అడుగు ! నేనేమనుకుంటాను ?''

''ఒకవేళ మీ అమ్మాయే సినిమాల్లో చేరి అలాంటి ఫోజులిచ్చిందనుకోండి! ఆ వాల్‌పోస్టర్లు, హోర్డింగ్స్ మీకేమీ అభ్యంతరకరంగా ఉండవా?''

రాజయ్య మొఖం మాడిపోయింది అతి కష్టం మీద కోపం అణచుకున్నాడు

''అతిగా మాట్లాడం మంచిది కాదు — అయినా ఎవరినెక్కడ ఉంచాలో అక్కడ ఉంచక పోవడం నాదే తప్పు !'' అంటూ అక్కడి నుంచి వెళ్ళిపోయాడు

ఉష ఇంకేమీ మాట్లాడకుండా టైప్ చేసుకోసాగింది లోలోపల ఆనందంగా ఉందామెకి రాజయ్య మరోసారి తమ ఆర్గనైజేషన్‌ని హేళ. చేయకుండా బుద్ధి చెప్పింది

లంచ్ టైమ్‌లో— కృష్ణనుకూడా తనతో ఫలహారం చేయమని పిలవాలా వద్దా అని చాలా సేపు ఆలోచించిందామె అతను మాత్రం పూర్తిగా తన పనిలో నిమగ్నమయిఉన్నాడు

చాలాసేపటి తర్వాత ''మీరు లంచ్‌కి వెళ్ళడం లేదా'' అనడిగింది నెమ్మదిగా

''టైమయిందా ?'' అంటూ వాచీ చూచుకున్నాడతను

''ఇవాళ మీ కోసం కూడా ఫలహారం తెచ్చాను '' అందామె చిరునవ్వుతో

అలా అంటూంటే సిగ్గు కలిగింది అతనికి చులకన అయిపోతుందేమోనన్న జంకు


అతను ఆశ్చర్యంగా చూశాడామె వేపు

''నా కోసం తెచ్చారా ?''

''అవును ! రాత్రి కూడా మీరు భోజనం చేసి ఉండరని అనుకున్నాను ''

అతని మనసులో ఆలోచనలు ఎగసిపడ సాగినయ్

ఆమె కెందుకింత ఆదరణ ? తన గురించి ఎందుకింత శ్రద్ధ తీసుకుంటోంది ? ఎందుకు రోజురోజుకీ దగ్గరవుతోంది ?



జీవితం — సెంటిమెంట్

జీవితంలో ఏనాటికీ మరో స్త్రీకి దగ్గరవ కూడదనీ, మరే స్త్రీతోనూ ప్రేమానురాగాలు ఏర్పరుచుకోకూడదనీ తన నిర్ణయం

అందుకే ఉషకు దూరంగా మసులుతూ వచ్చాడు ఆమెకే కాదు జయలక్ష్మిని కూడా అతి కష్టం మీద తప్పించుకుంటున్నాడు కానీ ఇప్పుడు ఉషతో పరిచయం ఇలా మలుపు తిరగడం తన కిష్టంలేదు

తన జీవితం సావిత్రి కోసం అంకిత మవ్వాల్సిందే! ఆమెకు తను చేసిన అన్యాయానికి తను జీవితాంతం ఈ ఒంటరితనం శిక్ష అనుభ వించాల్సిందే అప్పుడే కొంతయినా ప్రశాంతత లభిస్తుంది తన మనసుకి

ఉష అతని మౌనంతో సందిగ్ధంలో పడింది

అతనికోసం ఫలహారం తెచ్చానని చెప్పినా అతను సీట్లోంచి కదలడేం ?

అతనిని బ్రతిమాలాలని అతని ఉద్దేశమా ?

ఏమి చేయడానికీ తోచడం లేదామెకి

"మీ కోసమే చూస్తున్నాను" అందామె కొద్దినిమిషాలాగి

అతను ఆమె వేపు చూశాడు

"ప్లీజ్! తినేయండి! నాకాకలి లేదు" అన్నాడు పొడిగా

ఉషకు కోపం, ఉక్రోషం ముంచుకొచ్చి నయ్

'ఇడియట్' అనుకుంది లోలోపల

అంతలోనే నవ్వు వచ్చేసింది

తన ప్రవర్తన ఎందుకలా మారిపోయింది? ఎందుకు అతని ఆలోచనల నుంచి బయట పడ లేక పోతోంది ? ఎందుకు అతని ఆకర్షణ నుంచి తప్పించుకోలేకపోతోంది

ఎందుకు అతనికి చేరువవాలని ఆరాటపడు తోంది ?

టిఫిన్ గిన్నెలోని దోశెలన్నీ తీసుకెళ్లి బయట పడేసిందామె

అది చూస్తూనే ఉలిక్కిపడ్డాడతను

ఆమెను తను ఎంతగా హర్ట్ చేశాడో తెలుస్తూనే ఉంది ఆమె మళ్ళీ వెనక్కి వెళ్ళి తన సీట్లో కూర్చుంది

అతని మనసంతా ఆందోళనతో నిండి పోయింది

తను మరీ మూర్ఖంగా ప్రవర్తిస్తున్నాడా? తన ప్రవర్తన రూడ్‌గా ఉందా ? ఆమె అసలు తనమీద అంత ఆసక్తి ఎందుకు కనబరచాలి? అంత అభిమానంగా ఎందుకుండాలి ?

తను అందరికి దూరంగా ఉన్న విషయం ఎందుకు గ్రహించదు?

లేచి ఆమె దగ్గరకు నడిచాడతను

"ఎందుకలా పారేశారు?" అడిగాడతను

"ఇంకేం చేసుకోమంటారు మరి?"

"మీరు తినవచ్చుగా ?"

"నాకు తినాలనిపించలేదు"

"ఉషాగారూ! దయచేసి ఇంకెప్పుడూ నా కోసం ఏమీ చేయకండి! నామీద అభిమానం చూపాల్సినంత మంచి చరిత్ర కాదు నాది నా మీద జాలిపడితే, చివరికి మీరే పశ్చాత్తాపపడాల్సి వస్తుంది"

అక్కడి నుంచి వెళ్ళిపోయాడు

ఉష నిశ్చేష్ఠురాలై కూర్చుండిపోయింది చాలాసేపు

అతని మాటలు ఆమె చెవుల్లో గింగిరు మంటున్నాయ్

"అభిమానం చూపాల్సినంత మంచిచరిత్ర" కాదా అతనిది? అంటే ఏమిటి అర్థం? ఏం జరిగింది?

'నాది మంచి చరిత్ర కాదు' అని నిర్భ యంగా, చెప్పుకునే వ్యక్తిలో ఇంక ఆ 'చెడు' ఎలా మిగులుతుంది? తన తప్పు తను తెలుసు కున్న వ్యక్తి ఇంకా చెడ్డవాడెలా అవుతాడు?

ఏమీ అర్థం కావటంలేదామెకి

అతను తనను దూరంగా ఉండమని హెచ్చ రిస్తున్నకొద్దీ అతనికి మరింత దగ్గరవాలని పిస్తోంది

(ఇంకా వుంది)

నువ్వు రోగివా? స్పెషలిస్టులు కూడా నీ రోగం తగ్గించలేకపోయ్యారా?

హిప్నాటిజం నీ వ్యాధిని తొలగించగలదు

వైద్యసలహాకొరకు రు 5/– లు ఎమ్ ఓ చేయండి "వైద్య సలహా కొరకు" అని ఎమ్ ఓ ఫారంలో వ్రాయండి మీ వ్యాధియొక్క వివరాలు వేరే ఉత్తరంలో వ్రాయండి ఉత్తరంతో కలిపి ఎమ్ ఓ రసీదు పంపండి మీరు మా హాస్పిటల్‌కు ఎప్పుడు రావాలో మీకు తెలియజేయబడుతుంది తొందరపడి మీరు వచ్చినా మాకు ముందుగా వున్న బాధ్యతలవల్ల మీ కేసు వెంటనే చూడడానికి వీలుపడదు

హిప్నాటిజం 5 రోజుల్లో నేర్చుకోండి

హైదరాబాద్‌లో మా హాస్పిటలులో సెప్టెంబరు 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు (సాయంత్రం 6 నుండి 9 గంటల వరకు) హిప్నాటిజం ప్రేక్టికల్ ట్రెయినింగ్ క్లాసులు నిర్వహింపబడతాయి ఈ క్లాసులకు ఫీజు రు 305/– లు విద్యార్థులు సెప్టెంబరు 4వ తేదీ ప్రొద్దుట 10 గంటలకు ఫీజు చెల్లించి ప్రింటెడ్ పాఠములను తీసుకోవలెను



డాక్టర్ వాసుగారు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న హిప్నాటిజం ప్రాక్టికల్ ట్రైనింగ్ క్లాసులకు ముఖ్య అతిథిగా వెళ్లాను అయిదు రోజుల్లో హిప్నాటిజం నేర్చుకున్న వాసుగారి విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనలిచ్చారు నేనుచేసిన పరీక్షలకు నిలబడ్డారు



జొన్నలగడ్డ సత్యనారాయణ, అసిస్టెంట్ ఎడిటర్, 'వనితా జ్యోతి'.

హిప్నాసిస్‌లో వున్న విద్యార్థి తల ఒక కుర్చీమీద, పాదాలు మరో కుర్చీమీద పెట్టి పడుకున్నాడు మధ్య ఏ ఆధారం లేదు శ్రీ జొన్నలగడ్డ విద్యార్థి పొట్టమీద నిలబడ్డా ఉక్కు కడ్డీలా బిగిసిపోయిన విద్యార్థి శరీరాన్ని వంచలేక పోయాడు హిప్నాటిజంవల్ల బలహీనులైన రోగులకు కూడా అపారమైన బలం వస్తుంది రెండవ ఫోటోలో వున్న విద్యార్థియొక్క ఎడమ చెయ్యి స్పర్శజ్ఞానం కోల్పోయినట్లు చేయబడింది ఆ చేతిమీద బలంగా సూదితో పొడిచారు శ్రీ జొన్నలగడ్డ ఏమాత్రం చలనం లేదు ఎదురుగా వున్న విద్యార్థి ఒక ఎమ్ బి బి ఎస్ డాక్టరు ఈ పద్ధతివల్ల మత్తుమందు లేకుండా ఆపరేషన్లు చేయవచ్చు

హిప్నాటిజం పోస్టుద్వారా కూడా నేర్చుకోవచ్చు


ప్రేక్టికల్ ట్రెయినింగ్ అక్కర్లేకుండానే పోస్టుద్వారా హిప్నాటిజం నేర్చుకున్న విద్యార్థులు మాకు అనేకమంది వున్నారు పోస్టల్‌కోర్సు వివరాలకు రు 5/– లు ఎమ్ ఓ చేయండి ప్రాస్పెక్టస్‌కొరకు అని వ్రాయండి మీ పూర్తి అడ్రసు వ్రాయండి

డాక్టర్ వాసూస్ హోమియోపతీ, యోగ & హిప్నో థెరాపీ హాస్పిటల్,

H.I.G., బ్లాక్ 4, బాగ్‌లింగంపల్లి (చింత తోట), హైదరాబాద్ - 500 044.

మరో మెట్టుపైకి

ఎం. వి. ఎస్. ఎస్. ప్రసాద్



తూర్పున అప్పుడే పసిమిఛాయలు కనిపిస్తున్నాయి పక్షుల కిలకిలా రావాలు వీనుల విందు చేస్తున్నాయి ఊరికి ఒకపక్క వాగు సవ్వడి చేసుకుంటూ ప్రవహిస్తోంది దూరంగా రైలు పెద్దగా చప్పుడు చేసుకుంటూ దూసుకు పోతోంది పల్లె ప్రజలు, రైతులు పశువులను హడావిడిగా తోలుకుంటూ వెడుతున్నారు. పచ్చని పొలాలలో మొక్కజొన్న మొక్కలు గాలికి తమాషాగా ఊగుతున్నాయి నిజంగా నా మనస్సు ఆనందంతో ఉరకలు వేసింది నాకు చిన్నప్పటి నుంచి పల్లెటూళ్ళన్నా, అమాయకులైన ఆ ప్రజలన్నా ఎంతో యిష్టం ఆ ప్రకృతిని అలా చూస్తూ కూర్చున్న నాకు "బాబుగారు" అన్న పిలుపు వినిపించింది

"ఎవరు !? నువ్వా ! రా రామయ్యా కూర్చో" అన్నాను ఎదురు కుర్చీ చూపిస్తూ

"ఏమిటండీ బాబుగారూ, నన్ను రమ్మన్నారుట !?"

"ఏమీలేదు రామయ్యా ఈరోజు పనిమీద మా ఊరు వెడుతున్నాను వచ్చేటపుడు నీకేమన్నా కావాలేమోనని అయినా నిన్ను నేను ఇంత ఉదయమే రమ్మనలేదు పాపం పనులన్నీ మానుకుని వచ్చావేమో "

"ఆదేంలేదండి అయినా నాకేమిటి బాబు కాటికి కాళ్ళు చాపుకు కూచున్నాను సరే అడిగారు కదా! వచ్చేటపుడు చక్కని అమ్మ గారిని తీసుకురండి" అన్నాడు రామయ్య నవ్వుతూ

"బలేవాడివి రామయ్యా నేను వచ్చిన పని సరిగా మొదలుపెట్టలేదు, అప్పుడే పెళ్ళి చేసుకుని అమ్మగారిని తీసుకువస్తే ఇంక అంతే!!? వేళాకోళం కేంగాని నీకు మందులు ఏమైనా కావాలా ?"

"ఆదేమిటండీ కొత్తగా అడుగుతున్నారు నేను ఆ పట్నంలో అమ్మే మందుల వంక చూడనైనా చూడను కదా అసలు డాక్టర్ల మందులు అంటే నాకు చచ్చేటంత భయం అయినా మంత్రాలలో తాయెత్తులలో ఉన్న మహత్యం మీకేమిటి తెలుస్తుందిలెండి వందలు, వందలుపోసి శరీరాన్ని నాశనం చేసుకుంటారు మందులు మందులంటూ"

"నీ ధోరణి మొదలుపెట్టావు!? మనం ఉంటున్నది రాకెట్ యుగంలో. ఇంకా పాతకాపుల చాదస్తం ఏమిటి రామయ్యా? ఇంకా పిచ్చి, పిచ్చి నమ్మకాలు"

నా మాటలు మధ్యలోనే తుంచేశాడు రామయ్య

"అదిగో ఆ మాట మీరన్నారు కాబట్టి ఊరుకున్నాను నాకు కోపం తెప్పించకండి" అన్నాడు ఒక్కసారి గంభీరంగా మారిపోయి

"చూడు రామయ్యా కొంచెం ప్రశాంతంగా ఆలోచించు" మళ్ళీ నా వాక్యానికి అడ్డు పడింది రామయ్య గొంతు

"ఏమిటండీ ఆలోచించేది. మీరు ఎన్నైనా చెప్పండి నా నమ్మకం నాది"

"కాని రామయ్యా మన మూర్ఖత్వాన్ని నమ్మకం అనుకోవడం పొరపాటు కొంచెం ఇతరులు చెప్పేవి కూడ వినాలి"

"నాకేమి చెప్పవద్దు బాబూ నన్ను వదిలేయండి" అన్నాడు రామయ్య లేచి నుంచుంటూ

"సరేలేగాని మీ చంద్రాన్ని ఒకసారి రమ్మన్నానని చెప్పు"

"అలాగేనండి బాబూ నమస్కారం" అని చేతులు జోడించి వెళ్ళిపోయాడతను.

అతను వెళుతున్నవైపే చూస్తూ నుంచున్నాను నేను ఆ ఊరికి వచ్చి దాదాపు రెండు నెలలయ్యింది నాకేమిటో వచ్చిన వెంటనే ఆ ఊరు, అక్కడి ప్రజలు బాగా నచ్చారు రామయ్య ఆ ఊరు పెద్ద దిక్కు వచ్చిన కొత్తలోనే పరిచయమయ్యాడు అతని సహాయం వలనే నేను ప్రస్తుతం ఉంటున్న ఇల్లు అద్దెకు సంపాదించగలిగాను

వీలున్నప్పుడల్లా వచ్చి నాతో కాసేపు మాట్లాడి వెళ్ళడం అతనికి అలవాటు అతని ద్వారానే ఆ ఊరి వాళ్ళ గురించి వాళ్ళ ఆచార వ్యవహారాల గురించి తెలుసుకున్నాను ఆ ఊర్లో చదువుకున్న వాళ్ళు చాల తక్కువనే చెప్పాలి వాళ్ళలో రామయ్య మనవడు చంద్రం ఒకడు "మాష్టారు మాష్టారు" అంటూ వచ్చినప్పటి నుంచి చాలా చనువుగా నాతో ఉండటం మొదలు పెట్టాడు

"నమస్కారం మాష్టారూ"

"హలో చంద్రం ఎలా రాశావు పరీక్షలు?"

"బాగానే రాశాను మాష్టారు క్లాసు వస్తుంది"

"నిన్న వచ్చావటగా మీ తాతయ్య చెప్పాడు"

"అవునండి"

"శలవులలో ఏంచేద్దామనుకొంటున్నావు?"

"ఏముంది మాష్టారు మేమంతా కలిసి ఊరికి రోడ్డు వేద్దామనుకుంటున్నాము"

"బావుంది చక్కటి ఆలోచన వచ్చింది ఈసారి జాతర సమయానికి పూర్తవుతుందేమో రోడ్డు"

'ఈసారి జాతర ఆపించాలని అనుకుంటున్నాం మాష్టారు" నా గుండె కొట్టుకోవడం మానేసింది అది ఆనందమో మరే భావమో చెప్పలేను

"ఏమిటి చంద్రం నువ్వంటున్నది!? ఏమిటి నీ ఉద్దేశం ?"

"ఉద్దేశానికేముందండి. కొమ్మలు,రెమ్మలు విరుస్తూ కూర్చునేకంటే వేళ్ళు నరికేస్తే మంచిదని నా ఉద్దేశం"

"కాని"!! మీ పెద్ద వాళ్ళంతా ఊరు కుంటారా!!?"

"మీ అండదండలు, నైతికసహాయం ఉంటే ఏమైనా చేసేస్తాం మాష్టారూ."

"అది సరే ఒకవేళ మీలో కొందరిలో వచ్చిన మార్పుకు కారణం నేనని తెలిస్తే నన్ను ఉండనిస్తారంటావా?" అని నవ్వుతూ అడిగాను

"మీకా భయం లేదు చూస్తూ ఉండండి. రేపు జాతరనగా రాత్రికి రాత్రే అమ్మవారి విగ్రహం మాయం చేస్తాం"

"చంద్రం నీ ధైర్యానికి ఎంతో సంతోషంగా ఉన్నా, నువ్వు మరీ తొందరపడు తున్నావేమో ననిపిస్తోంది."

"ఇంకా తొందర పడద్దంటారేమిటి మాష్టారూ!!! తేలు కరిస్తే డాక్టరు దగ్గరికి వెళ్ళకుండా తాయెత్తులు కట్టేవాడి దగ్గరికి, మానసికంగా అనారోగ్యం చేస్తే దెయ్యం, భూతం అంటూ పిచ్చి పిచ్చి కూతలు కూస్తూ భూతవైద్యుడి దగ్గరికి పరిగెత్తే మనుషులండీ మా వాళ్ళు అంతెందుకు ఇప్పటికీ మా ఊళ్ళో టీకాలుగాని, ఇంజక్షన్లుగాని తీసుకోరు"

నాకు చాల ఆనందం కలిగింది చంద్రంలో ఇంత చైతన్యం ఇంత త్వరగా వస్తుందని ఎప్పుడో ఊహించాను ఒక వ్యక్తిని తేలికగా ఉద్రేకపరచవచ్చు, కాని సహేతుకంగా ఆలోచించే వ్యక్తిగా మలచడం కష్టం

వచ్చిన కొత్తలో ఒకరోజు చంద్రం, నేను వాగుదగ్గర కూర్చుని దాదాపు మూడు గంటలు మాట్లాడటం లీలగా మెదిలింది అప్పుడే అతను నా మాటలవల్ల చాల ప్రభావితం అయినట్లు కనిపించాడు అతనికి ఆ విషయాలు తెలియవని కాదు కాని అతనికి కావలసినది ఒక చైతన్యం, దారి చూపించే ఒక వ్యక్తి అని తొందరగానే గ్రహించాను

"సరే చంద్రం నీ యిష్టంకాని జాగ్రత్త నీకు ఎప్పుడు ఏ సహాయం కావాలన్నా నేను సిద్ధమే

నిజంగా మీ ఊరి మనుషుల మనసుల లోంచి మూఢనమ్మకాలు పోగొడితే అంతకన్నా నీకు గర్వకారణం ఏదీ ఉండదు అది సరేగాని నేను సిటీకి వెడుతున్నాను నువ్వుకూడ సరదాగా రాకూడదూ సాయంత్రానికి వచ్చేద్దాం"

"సిటీకా ?"

"ఏమైనా పని ఉందా ?"

"పనేంగాదుకాని సరే అయితే అర గంటలో వస్తాను మాష్టారు మీరు రడీగా ఉండండి" అంటూ నాకేసి చూడకుండా చక చకా నడుచుకుంటూ వెళ్ళిపోయాడు చంద్రం

* * *

"అమ్మవారి విగ్రహం మాయం అయ్యిందిట" ఊరంతా అదే మాట రామయ్య ఆవేశంతో ఊగిపోతున్నాడు "ఎవరో అమ్మ వారికి అపచారం చేసారు రక్తం కక్కుకు చస్తారు అయినా ఊరికేదో అరిష్టం వచ్చింది లేకపోతే ఎప్పుడూ లేనిది విగ్రహం మాయం కావడమేమిటి ? ఇదేదో ఊరి వినాశనానికే వచ్చింది అయినాసరే సంబరం ఆపడానికి వీలులేదు అప్పటికన్నా ఆ తల్లి దయతలచి ప్రత్యక్షం అవుతుంది" ప్రజలు ఆ మాటల కోసమే ఎదురు చూస్తున్నట్లు, కోలాహలం ప్రారంభం అయ్యింది

పాటలు పాడేవాళ్ళు, డాన్సు చేసేవాళ్ళు అంతా ఉత్సాహంగా ఉన్నారు

చంద్రం, అతని స్నేహితుల మొహాలలో ఉత్సాహం తగ్గిపోయింది

కాని నేను అంతా ముందే ఊహించాను చంద్రాన్ని నిరాశ పరచడం ఇష్టం లేకపోయింది విగ్రహం లేకపోయేసరికి జాతర ఆగిపోతుందేమో ననుకున్న వాళ్ళకి నిరాశ ఎదురయ్యింది గబగబా నడుచుకుంటూ మా ఇంటికేసి బయలుదేరాను ఇంట్లో కూర్చున్నా అరుపులు, కేకలు వినిపిస్తూనే ఉన్నాయి ఆ రోజంతా అలా కూచున్నాను

సాయంత్రం రామయ్యా వచ్చాడు

"ఏమిటి రామయ్యా జాతర బాగా జరిగిందా ?"

"ఏ జాతరలెండి, అదేంటోగాని విచిత్రం ఎప్పుడు లేనిది విగ్రహం పోయింది బాబుగారూ ఊరూ, వాడా అంతా వెతికాం? ఈ ఊరికి ఏ పీడ దాపరించిందోనండి"

"ఏమీ కాదు రామయ్యా అంతా నీ భయం అయినా విగ్రహం పోవడానికి, ఈ ఊరికేదో కావడానికి సంబంధం ఏమిటి?"

"అపచారం అలా అనకండి!"

"ఏమిటో అంతా చాదస్తం అయినా కోళ్ళు, గొర్రెలు కోస్తేగాని శాంతించదా మీ దేవతా!? అయినా నిండు ప్రాణాలనే కోరే అది దేవతా, దెయ్యమా?"

"బాబుగారూ!!? ఏమిటా మాటలు!? దేవతని నిందిస్తే కాళ్ళు పడిపోతాయి కళ్ళు పోతాయి ఈ మధ్య అప్పారావుకి అందుకే మాట పడిపోయింది" రెండు రోజుల క్రితం అప్పారావు అనే అతనికి పెరాలిటిక్ స్ట్రోక్ వచ్చిందని చంద్రం చెప్పాడు

"బాబుగారూ మీకేమైనా అయితే భరించ లేను చంపలేసుకోండి ఇంకా మీ దగ్గరవుంటే ఎటువంటి మాటలు వినవల్సి వస్తుందో? నే వెడతాను" అంటూ పరుగులాంటి నడకతో వెళ్ళిపోయాడు

అసలే ఆందోళనగా ఉన్న అతన్ని అనవసరంగా బాధపెట్టానేమో అనిపించింది అసలు ఆవాళ అతనితో చా చర్చిద్దామనుకున్నాను ఎన్నో విషయాలు అతనికి మెల్లగా తెలియ చెప్పాలనుకున్నాను అతని రియాక్షన్ చూడా లనుకున్నాను కాని ఆ అవకాశం జారిపోయింది ఇనుము కొలిమిలో ఉన్నపుడే సాగకొట్టాలి చిన్న మొక్కలని తేలిగ్గా వంచవచ్చును కాని మానులను వంచడం కష్టమేనేమో' అనిపించింది నాకు

* * *

"మాష్టారూ! మాష్టారూ!" అంటూ కంగారుగా వచ్చాడు

"ఏమిటి చంద్రం!?" అన్నాను

"తాతయ్యకి పాము కరిచిందండి మిమ్మల్ని వెంటనే తీసుకువెడదామని వచ్చానండి"

"అరెరే!! పద వస్తున్నాను" అంటూ ఒక్క ఉదుటున తాళం అందుకున్నాను

"ఏ పాము కరచింది అసలు ఎలా కరిచింది" అని అడిగాను చంద్రాన్ని, అక్కడకి చేరుకున్నాక

నేను వెళ్ళేసరికి అంతా కంగారు పడుతున్నారు దారిలో అతనూ మాట్లాడే స్థితిలో లేడు నేను అడిగేలా లేను

"పొలానికి వెళ్ళాడుట మాష్టారు అక్కడ ఏదో పాము కరిచిందట చంపుదామని మనుషులు వెడితే దొరకలేదు"

"అహ" అంటూ రామయ్యకేసి నడిచాను

మరో మెట్టు పైకి

"ఎలా ఉంది రామయ్యా" అని అడిగాను అతని చేతినందుకుంటూ

"బాగానే ఉంది" అన్నాడు హీనస్వరంతో అతనిని చూస్తే అవలక్షణాలు ఏమీ కనిపించ లేదు 'హమయ్య' అనుకున్నా మనస్సులో

'అయినా దేవి విగ్రహం మాయమవడం విచిత్రం అప్పుడే అనిపించింది ఇటువంటిది ఏదో జరుగుతుందని' అన్నారెవరో

"మాష్టారు! తాతయ్యని హాస్పిటల్‌కి తీసుకువెడదామనుకుంటున్నాము బండి సిద్ధం చేస్తున్నారు తాతయ్య ఏమో ససేమిరా ఒప్పుకోనంటున్నాడు ఎంత చెప్పినా వినడంలేదు

"చంద్రం" అన్నాడు రామయ్య స్వరం హీనంగా ఉన్నా కోపంతో

"ఏమిటి తాతయ్యా"

"నేను హాస్పిటల్‌కు రానురా"

"ఏం తాతయ్య"

"రానంతె"

"మాష్టారు! ఏమిటిది!!?" అన్నాడు చంద్రం నావైపు తిరిగి "ఏమిటి నీ ఉద్దేశ్యం? రామయ్యా" అన్నాను నేను

"పాముల పాపయ్య దగ్గరికే వెడతాను ఆసుపత్రి కెడితే నేను చావడం ఖాయం పాపయ్యే నన్ను బతికిస్తాడు'

"రామయ్యా ఇప్పుడు కూడ ఏమిటి మొండితనం"

"బాబుగారు నేను పాపయ్య దగ్గరికే వెడతాను అయ్యో! నొప్పి ఎక్కువైపోతోంది"

'అయ్యో! అయ్యో!' అంటూ మూలగడం ప్రారంభించాడు ఇంతలో ఒక బండి వచ్చి మాముందు ఆగింది

"తాతయ్యా! పెద్దవాడివైనా ఇక నీ మాట వినదల్చుకోలేదు పద బండి కూడ వచ్చింది"

"వద్దురా నేను రాను పాపయ్య దగ్గరికే వెడతాను నాకు చావాలని లేదు అయ్యో! నా ప్రాణం పోతోంది"

"మాష్టరూ మీరైనా చెప్పండి సమయం మించిపోతోంది హాస్పిటల్‌కూడ దూరం"

వద్దు వద్దు నే ఆసుపత్రికి వెళ్ళను "అయ్యో నెప్పి, అయ్యో నెప్పి" అంటూ పెద్దగా మూలగడం ప్రారంభించాడు రామయ్యని పరిశీలనగా చూసాను "హాస్పిటల్" అన్న ప్రతీ సారి బిగుసుకుపోతున్నాడు

"మాష్టారు!?" అన్నాడు చంద్రం ఆదుర్దాగా

"అతనిని పాపయ్య దగ్గరకే తీసుకు వెళ్ళండ"న్నాను నెమ్మదిగా

చంద్రం షాక్ కొట్టినట్లయిపోయాడు

"మాష్టారు ఏమిటి మీరంటున్నది?!!??"

"అవును చంద్రం హాస్పిటల్‌వాళ్ళు ఏమీ చెయ్యలేరు పాపయ్యదగ్గరికే తీసుకువెళ్ళండి అతను మీ తాతయ్యకి తప్పకుండా నయం చేస్తాడు!!"

'నీకు పిచ్చిగాని పట్టలేదుకదా!!' అన్నట్టు చూసాడు చంద్రం చుట్టుపక్కల వాళ్ళంతా కూడ నివ్వెరపోయారు

రామయ్య మొహంలో కొంచెం తేట కనిపించింది మూలుగు తగ్గింది

"ఒరేయ్ చంద్రం ఆయన చెప్పినట్టే మీ తాతయ్యని పాపయ్యదగ్గరికే తీసుకువెడదాం" అన్నారెవరో చంద్రం దాదాపు మరబొమ్మలా రామయ్యని సాయంపట్టి బండిలో పడుకోబెట్టాడు అతడు నన్ను అర్థంకానట్టు చూసాడు కాని నాకు మాత్రం అందరిభావాలు అర్థంపట్టినట్టు కనిపిస్తున్నాయి వీడేమిటి ఇలా మారిపోయాడు అని అనుకున్న చంద్రం అతని స్నేహితులూ, కుర్రవాళ్ళకి కాకమ్మ కబుర్లు చెప్పాడుకదా అమ్మవారికికోపం వస్తే అంతే రేపు ఇగతి అంతే అనుకున్నారు ఊరు పెద్దలు

"అయ్యో పాపం ఆయనికి ఏం జరుగుతుందో" అని అనుకునే అతి కొంచెం శాతం మనుషులుకూడా అక్కడ ఉన్నారు

బండి బయలుదేరింది

"మాష్టారు మీరు వస్తారా!??" అని అడిగాడు చంద్రం

"పద చంద్రం!!" ఈ మాట ఎటో చూస్తూ అన్నాను అతనికేసి చూడలేక పోయాను బండి ముందు నడుస్తోంది నేను వెనకాతల నడుస్తున్నాను చంద్రం దారిలో "మాష్టారు" అన్నాడు

"ఏమిటి చంద్రం?" అని అడిగాను

"మీరు ఇచ్చిన సలహా నాకేమి నచ్చలేదు" చంద్రం ధైర్యానికి ఆశ్చర్యపోయాను కొన్ని క్షణాలుని శ్శబ్దం రాజ్యంచేసింది

"మీ ఉద్దేశం నాకేమీ అర్థం కావటం లేదు మాష్టారు"

"చూడు చంద్రం లతనికి కొన్ని నమ్మకాలున్నాయి పాము కాటుకి మంత్రం ఒకటే విరుగుడు అనేది అతని ఉద్దేశ్యం అంతే కాదు హాస్పిటల్ అంతా ప్రత్యక్ష నరకం అని అతని భయం అటువంటి పరిస్థితుల్లో అతనిని బలవంతాన తీసుకు వెళ్ళడం మంచిది కాదు ప్రస్తుతం అతనిని పాపయ్య దగ్గరికి పంపడమే అన్ని విధాల క్షేమదాయకం బహుశా దారిలోనే అతను కోలుకుంటాడు అతనికి విశ్వాసం అవసరం ఏ మందు విశ్వాసం కన్నా గొప్పది కాదు"

"మీరు కూడా మంత్రం నయంచేస్తుందని నమ్ముతున్నారా మాష్టారు!!?!! మాకు చెప్పాల్సింది"

[66వ పేజీ చూడండి]

హార్ట్ అటాక్‌ని నివారించడానికి బైపాస్ ఆపరేషన్ అవసరమా?

హృదయం ప్రతిక్షణమూ నెత్తురుతో సంబంధం కలిగి ఉన్నా దాని కండరాలకి వేరుగా రక్త సరఫరా అవసరం ఈ రక్త నాళాలు శరీరానికి మంచి రక్తాన్నందించే అయోర్టా మొదటి బాగం నుంచి వెలువడతాయి వీటిని కొరొనరీ ఆర్టరీస్ అని అంటారు ఈ రక్త నాళాలు కుడివైపున ఉన్న కండరాలకు వెళ్ళేవి ఎడమవైపున ఉన్న కండరాలకు వెళ్ళేవి అనే రెండు ముఖ్య చీలికలుగా ఉన్నాయి ఈ రెండు రక్తనాళాలు పోను పోను చాలా చిన్న రక్త నాళాలుగా మారి హృదయంలోని కండరాలకి రక్తాన్ని అందచేస్తాయి ఇలా చిన్న చీలికలు (విభాగాలు)గా ఏర్పడిన రక్త నాళాలు ఒక దానితో మరొకటి కలిసి ఏ చిన్న రక్త నాళంలో అవరోధం ఏర్పడినా, రక్తం పారుదలకు అడ్డంలేకుండా ఉండే విధంగా అమరి ఉంటాయి

ఆహార విషయంలోను వ్యాయామ విషయం లోను అశ్రద్ధ చేసిన వారి శరీరంలో క్రొవ్వు పదార్థాలు పేరుకు పోయి, రక్తంలో కొలెస్ట్రాల్ ఎక్కువ అవుతుంది ఆ సందర్భంలో రక్తనాళాల లోపలి గోడలలో పాకుడు వంటిది పట్టటం సహజం దీనిని వైద్యులు అథిరోస్క్లెరోసిస్ అని అంటారు

ఇలా పాకుడు పట్టటంవల్ల రక్తనాళాలలో ప్రవహించే రక్తం పరిమాణం తగ్గిపోతోంది కొంతకాలం తర్వాత ఈ రక్త నాళాలు పూర్తిగా మూసుకుపోయే అవకాశం ఉంటుంది

ఇలా హృదయానికి రక్తం సరఫరా చేసే కొరొనరీ రక్త నాళాలలో అవరోధం ఏర్పడితే 'హార్ట్ అటాక్' అనేది వస్తుంది అప్పుడు రోగికి ఛాతీ భాగంలో నొప్పి ఆయాసం చెమట పట్టటం మొదలయిన లక్షణాలు కలుగుతాయి


ఇలా హార్ట్ అటాక్ రావటానికి మధుమేహం (డయాబెటిస్) రక్తపు పోటు (బ్లడ్ ప్రెషర్) మొదలయిన వన్నీ దోహదం చేస్తాయి

ఈ రోగం రాకుండా ఉండటానికీ వచ్చిన తర్వాత చికిత్సకీ, మళ్ళీ రాకుండా చేయటానికి వైద్యులు నిర్విరామంగా కృషి చేస్తూనే ఉన్నారు అమెరికా వంటి ముందడుగు వేసిన దేశాలలో ఈ రోగానికిగాను ఎన్నో పున పరిశీలనా కార్యక్రమాలు నిర్వహింబడుతున్నాయి

అడ్డు పడిన రక్తనాళాలలో రక్త ప్రసరణ ఆగి పోయిన సందర్భంలో శస్త్ర చికిత్స ద్వారా ఇంకొక రక్తనాళాన్ని అమర్చి రక్తాన్ని అవరోధం లేకుండా ప్రవహించేటట్లు చేయటం పదిహేను సంవత్సరాల క్రితం అమెరికాలోని శస్త్ర వైద్యులు ప్రారంభించారు ఈ శస్త్ర చికిత్సని బైపాస్ సర్జరీ అంటారు ఒక్క అమెరికా దేశంలో మాత్రం ఇంతవరకు దాదాపు 10 లక్షల మంది ఈ శస్త్ర చికిత్సను చేయించుకున్నారట అనుభవ పూర్వకంగా ఈ శస్త్ర చికిత్సలో చాలా మార్పులు చేయబడి, ప్రస్తుతం సులువుగా చేసే విధానాన్ని కనుగొన్నారు

ఈ ఆపరేషన్‌కి అయ్యే ఖర్చు, ఎంతో ధనిక దేశమయిన అమెరికాలోని వారికి కూడా అందుబాటులో ఉండటం లేదని భోగట్టా!

కొన్నాళ్ళ క్రితం 'పేరెన్నికగన్న పునఃపరిశీలనా సంస్థ ఒకటి ఉత్తర అమెరికాలోని కొన్ని చికిత్సా కేంద్రాలలో ఈ చికిత్స దాని ఫలితాలను గురించి రీసెర్చి చేయటం జరిగింది హార్ట్ అటాక్ వచ్చిన వారు, అలాగాకుండా ఛాతీ భాగంలో నొప్పి మాత్రమే ఉన్నవారు ఈ పరిశీలనలో పాల్గొన్నారు ఈ పరిశీలనా ఫలితాల ప్రకారం వీరిలో 13 శాతం మందికే నిజంగా ఈ ఆపరేషన్ అవసరం అయింది



1 అయోర్టా; 2,3 కొరొనరీ రక్తనాళాలు

కొరొనరీ రక్తనాళాలలో అవరోధం ఉందని తెలిసిన తర్వాత ఆ అవరోధాన్నిదాట గలిగితే మంచిదే కదా అటువంటి వారి జీవిత కాలాన్ని పెంచవచ్చుకదా అని అనిపించటంసహజమే!

కాని ప్రత్యక్ష ఆధారాల ప్రకారం ఈ శస్త్ర చికిత్స వల్ల ఆశించినంత లాభం లేదని తెలియ వస్తోంది

హృదయంలోని ఎడమవైపు భాగాలకి రక్త సరఫరా చేసే రక్తనాళంలో 90 శాతం అవరోధం ఏర్పడినప్పుడు ఈ శస్త్ర చికిత్సవల్ల లాభం ఉంటుందని నిపుణుల అభిప్రాయం ఆపరేషన్ తర్వాత రోగుల పరిస్థితి చాలా మెరుగు పడినట్లనిపించినా వారి జీవితకాల పరిమితి ఎంత వరకు అధికం అయిందనేది వివాదాంశం అవుతున్నది

రక్తం సరఫరా తగ్గి, ఒక రక్త నాళంలో అవరోధం ఉన్న వారిలో కూడా సగం మంది అమెరికాలో ఈ శస్త్ర చికిత్స పట్ల సుముఖంగా లేరట

ఈ శస్త్ర చికిత్సానంతరం 7 నుంచి 10 శాతం రోగులు హార్ట్ అటాక్ వల్ల మరణించటం జరుగుతోందిట ఆపరేషన్‌వల్ల కొందరికి ప్రమాద పరిస్థితి ఏర్పడుతున్నది

వాషింగ్టన్‌లో జరిగిన పై పునః పరిశీలన ప్రకారం హృదయానికి రక్త సరఫరా తగ్గి ఛాతీనొప్పి మాత్రం ఉన్న వారికి (హార్ట్ అటాక్ రాని వారు) ఈ శస్త్ర చికిత్సవల్ల ఆపరేషన్ తర్వాత అయిదు సంవత్సరాలలోపు కాలంలో పెద్ద మెరుగు కనబడలేదు

ఈ శస్త్ర చికిత్సవల్ల మూల కారణం ఏ మాత్రం పోదు రక్తం సరఫరా దారి మళ్ళింపబడటం మాత్రమే ఈ శస్త్ర చికిత్స చేయగలదు రక్త నాళాలలో అప్పటికే పేరుకు పోయిన పాకుడు అలాగే ఉంటుంది ఎంత నైపుణ్యంతో ఈ శస్త్ర చికిత్స జరుపబడినా 40 శాతం రోగులలో ఆపరేషన్ జరిగిన పదేళ్ళలోపున అవరోధం తొలగించటానికి వాడబడిన రక్తనాళంలో అవరోధం ఏర్పడటం జరిగి మళ్ళీ శస్త్ర చికిత్స చేయవలసిన పరిస్థితి ఏర్పడిందట మిగతా 60 శాతం రోగులలో, సగం మందికి ఈ పాకుడు (అథిరోస్క్లెరోసిస్) హృదయ కండరాలలోని ఇతర రక్తనాళాలకి విస్తరించిందట

పైన చెప్పిన రీసెర్చి ప్రకారం ఎడమ వైపు రక్తనాళం అడ్డు పడితే తప్ప ఆపరేషన్ త్వరపడి చేయించుకోవటం మంచిది కాదు మొదటిసారి శస్త్ర చికిత్స అంత అపాయ కారి కాదు గనుక చాలా కాలం వేచి ఉండి మరీ అవసరం అయితే తప్ప ఈ కార్యక్రమం మొదలు పెట్ట కూడదు మందులవల్ల ఛాతీ నొప్పి ఏ మాత్రమూ తగ్గని పరిస్థితి ఏర్పడినా, ఎడమవైపున ఉన్న కొరొనరీ రక్తనాళంలో అవరోధం ఉన్నా ఈ శస్త్ర చికిత్స ఉపయోగకరంగా ఉంటుంది

అసలు ఈ ఆపరేషన్ అవసరం లేకుండా ఉండటానికి అమెరికాలో కొన్ని పరిశోధనలు జరుపబడుతున్నాయి

రక్తనాళాలలోనికి పంపబడిన బెలూన్‌ల ద్వారా ఈ అవరోధాన్ని తొలగించటం లేక ఆ ప్రాంతాన్ని వెడల్పు చేయటం, 'అవరోధం (క్లాట్) కరగి పోయేటట్లు చేసే మందులను తయారు చేయటం లేసర్ కిరణాలద్వారా అడ్డు పడిన రక్తనాళాలను శుభ్ర పరచటం మొదలయిన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి

'సిగరెట్లవల్ల అవరోధం త్వరగా ఏర్పడుతుందని అందరికీ తెలిసిన విషయమే!

క్రమబద్ధంగా వ్యాయామం చేసే వారికి రక్త సరఫరా మెరుగవుతుంది యోగాసనాలు ధ్యానము ఈ హార్ట్ అటాక్‌లను రాకుండా చేయగలవు

ఆహార విధానాలలో తగిన కట్టుబాట్లు అవసరం 40సం ల వయస్సు మీరిన వారు, అప్పుడప్పుడు మూత్ర పరీక్ష బ్లడ్ ప్రెషర్ పరీక్ష చేయించుకొంటూ ఉండటం చాలా అవసరం

(17-6-84 స్టేట్స్‌మన్ పత్రికలో శ్రీ డి ఎస్ చోప్రాగారి వ్యాసం ఆధారంగా)

—డాక్టర్ కె. వెంకటేశ్వరరావు.

ప్రశ్నావళి

(51వ పేజీ తరువాయి)

ఏ. ఆర్. బి. – మామిళ్లపల్లి

నేటి సమాజంలో పేమ వివాహాలపై మీ అభిప్రాయం ఏమిటి?

★ ప్రేమించుకుంటారు పెద్దలు బేరాలు చేస్తారు యిక అది ప్రేమ వివాహం అన కూడదు ప్రేమ వివాహం - యిద్దరు యిష్టం మీదనే జరుగుతుంది కాని ఇతర కన్సిడరేషన్లతో దానికి పనేమిటి?ఉండ కూడదు న్యాయానికి

పూర్ణశ్రీ – ఆలూరు

అవును - మీకు సగం వయస్సు దాటిపోతూన్నా మా ప్రశ్నావళికి ఎంతో ఓపికగా జవాబులు యిస్తున్నారు కదా మరి లాభం

★ ఎవరు చెప్పారు నాకు వయస్సు సగం దాటిపోయిందని! పూర్ణశ్రీ? లాభం లేని పని యింత శ్రద్ధగా ఎవరేనా చేయడం చూశారా?!

యు.ఎస్.ఆర్.–బండారులంక

విడాకులిచ్చేస్తానని మాటలతో భర్త అంటే చేతలతో భార్య పెడితే? ఆ భార్య భార్య అనిపించుకుంటుందా?

★ మనిషి అనిపించుకుంటుంది లేక పోతే - ఏమిటి- మాట్లాడితే- తంతా విడాకులిచ్చేస్తాననే- భర్తని ఏం అనాలి?

జి వి.ఎస్.ఎన్.ఆర్ గజపతినగరం

నేటి సినిమా పరిశ్రమపై మీ అభిప్రాయం

★ వాళ్లే దాన్ని జూదం అంటున్నారు

ఎస్. సురేష్ – విశాఖపట్నం

చాలా కాలం క్రిందట మీరు రాసిన కరుణకప యీ మధ్యనే చదివాను చాలా బాగా రాశారు ఈ నవల ఏ పత్రికలోనైనా సీరియల్‌గా వచ్చిందా?

★ రాలేదు. అది సినిమా కోసం రాసిన నవల

ఎన్. ఎస్. ఆర్. ఏ. – ఒంగోలు

కలకాలం నిలవాలనుకొనే నవ లోకం సృష్టిద్దామనుకొనే యువతరానికి మీ సలహా?

★ గట్టు మీద కూర్చుని గావు కేకలు వేసి రెచ్చకొట్టి సమిదలను చేసే వీరావేశపరుల స్లోగన్లకి లొంగిపోకండి వాళ్ల కేకలు కాదు వినడం- వాళ్లేం చేస్తున్నారో చూసి- గ్రహించండి అని

కె. ఆర్. కె., న్యూమెట్టుగూడ.

అమెరికా అమ్మాయిలో ఆరుద్రగారు రాసిన పాటలో టిల్‌మి, టిల్‌మి, డు యు లౌవ్‌మి, లవ్‌మి అని ఎవరేనా అమ్మాయితో అంటే - ఏం చేస్తారు?

★ శివ? శివా! అంటూ చెవులు మూసుకుంటానిప్పుడు! పిల్లలెక్కడ వింటారో అని భయపడతాను కాని అప్పుడు - అదే పాతికేళ్ల కిందటైతేనా! ఆ పిల్లదాని గుడ్లు పీకేదాన్ని - బావురుపిల్లిలాగా మీద పడి!

దేవుడికి యీ ప్రపంచానికి మధ్య దూరం ఎంత?

★ దూరం ఏమిటి సర్వాంతర్యామికి?! ★

మరో మెట్టు పైకి

[64వ పేజీ తరువాయి]

"నన్ను తప్పుగా అర్థం చేసుకున్నావు చంద్రం ఒక మంత్రంగాని, ఒక మందుగాని ఒక ప్రాణం కాపాడగలిగేదిగా ఉండాలిగాని, తీసేదిగా ఉండకూడదు అతనిది మూర్ఖత్వం అని ఎలా అనుకుంటున్నావో ఈ పరిస్థితుల్లో అతని యిష్టానికి వ్యతిరేకంగా చెయ్యడం అంత మూర్ఖత్వంగాను అవుతుంది"

"అదేమిటి మాష్టారూ మనం వాళ్ళు నమ్మకాలని ప్రోత్సహించినట్లు కదూ"

"ఒక దారం చిక్కుపడితే దానినినెమ్మదిగా విడదీయడానికి ప్రయత్నించాలి తొందర పడితే దారం తెగిపోతుంది" ఏమనుకున్నాడో ఏమో చంద్రం మరి మాట్లాడలేదు

కొంత కాలం గడిచింది రామయ్యకి నా మీద ఉన్న నమ్మకం గౌరవం పెరిగాయి ప్రతీ విషయానికి నా సలహా తీసుకోవడం ప్రారంభించాడు ఆ ఊళ్ళో హాస్పిటల్ కట్టించడానికి రామయ్య కొంత విరాళం యిచ్చాడు నా కళ్ళ ముందు నేనూహించిన సమాజం కదలాడుతోంది సమాజానికి రామయ్య ఒక ప్రముఖ వ్యక్తి

నా ఆశయాల శిఖరం అందుకోడానికి "మరో మెట్టు పైకి" వెళ్ళాననే తృప్తి కలిగింది

★

నవభారత్ '84

మీ సత్సాహిత్యాభిలాషాస్వాదనకి


యండమూరి వీరేంద్రనాథ్

నవరస నవలా సరిగమలు

TOP SELLING NOVELS

ప్రార్థన	25-00
డబ్బు డబ్బు	25-00
అభిలాష	20-00
తులసీదళం	20-00
తులసి	20-00
దుప్పట్లో మిన్నాగు	15 00
పర్ణశాల	15-00
యుగాంతం	12-00
రాధాకుంతి	12-00
ఆ ఒక్కటి అడక్కు!	12-00
ఋషి	12-00
చెంగల్వపూదండ	12-00
నిశ్శబ్దం నీకూ నాకూ మధ్య	12-00
వేపమండలు (సంగీతారెడ్డి)	10-00

• మీకు కావలసిన పుస్తకముల వెల M.O ద్వారా పంపిన పోస్టు ఖర్చులు మాత్రం VPP పెట్టి పంపగలము



పద్నాలుగేళ్ళ కుర్రవాడ్ని పాతికేళ్ళ అమ్మాయి - తన ప్రేమ ఔన్నత్యంతో ప్రోత్సాహించగా విజయంపై విజయం సాధిస్తూ ఓ గొప్ప బిజినెస్ మాగ్నెట్ అయిన యువకుని గాథ! మానవత్వపు పొరల అడుగు నుంచి తీసిన ప్రేమ ఆప్యాయతల మధుర మకరంద రసానుబంధం తెలుగు నవలా సాహిత్యంలో కలకాలం గుర్తుండే అందమైన ఆభరణం!

ఆనందో బ్రహ్మ రూ 20/-

"దైనందిన జీవితంలో భార్యాభర్తల అనుబంధం-ఇవ్వటం తీసుకోవటం మీద ఆధారపడి వుంటుంది" మరి మీ జీవిత భాగస్వామి మీకు మానసికంగా ఎంత దగ్గర్లో వున్నారో తెలుసుకోవాలంటే... చదవండి!



క్షమించు సుప్రియా! రూ 12/-

నవభారత్ బుక్ హౌస్ - కారల్ మార్క్స్ రోడ్, విజయవాడ-2
(అన్ని బుక్ స్టాల్స్ లోనూ లభించును)



L A PUBS

శ్రీకృష్ణా ఎంటర్‌ప్రైజెస్

వ్యవహార భాషలలో బైబిల్:

బైబిల్ రెండవభాగాన్ని న్యూటెస్టమెంట్ అంటారు ఇదొక సంకలనం ఎనిమిది మంది జ్ఞాత రచయితలు ఒక అజ్ఞాత రచయిత దీనికి సంకలన కర్త ఈ సంకలనం క్రీస్తుశకం ప్రథమ శతాబ్దంలో జరిగింది దీనిలోని మొదటి నాలుగు గ్రంథాలు యేసు క్రీస్తు జీవిత విశేషాలను ఉపదేశాలను వివరిస్తాయి ఇవి విభిన్న పాఠకులకు శ్రోతలకు ఉద్దేశించినట్టివి ఐదవ గ్రంథం యేసుక్రీస్తు మరణానంతరం ఆయన పునరుద్ధానానంతరం జరిగిన సంఘటనలను వివరిస్తుంది తక్కినవి క్రైస్తవ నాయకులు కొన్ని వర్గాలకు కొందరు వ్యక్తులకు వ్రాసిన లేఖలు. వీటిని యేసుక్రీస్తు బోదనలను అనుసరించే పద్ధతుల వివరణ ఉంటుంది చివరి గ్రంథం నిగూఢ శైలిలో సాంకేతిక పద్ధతిలో ఉంటుంది ఈ సంకలనాన్ని ప్రపంచ మంతటా క్రైస్తవులు మానవుల ద్వారా భగవత్సత్యాన్ని బోధించే పవిత్ర గ్రంథంగా బావిస్తారు యేసుక్రీస్తు తన బోదనలను సమకాలిక హీబ్రూ వ్యవహార బాషలోను అరమిక్ బాషలోను చేశారు.



శ్రీ ముద్రకర్త రాజగోపాలాచార్యులు

న్యూటెస్టమెంట్ సంకలనం కూడా సమకాలిక గ్రీక్ వ్యవహార బాష అయిన "కోయినీ" అనే బాషలోఉంది యేసుక్రీస్తు ఉద్దేశం ప్రజా సామాన్యానికి తన బావాలు తెలుపడమే గనుక అప్పటి ప్రజాసామాన్యం వ్యవహార బాషనే వాడారు ఆర్లింగ్టన్ (టెక్సాస్)లోని ప్రపంచ బైబిల్ అనువాద కేంద్రం (వరల్డ్ బైబిల్ ట్రాన్స్‌లేషన్ సెంటర్) బైబిల్‌ను వ్యవహార బాషలలో అనువదించడానికి పూనుకుంది ఈ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ ఎర్విన్ బిషప్ తెలుగు వ్యావహార బాషలో బైబిల్‌ను అనువదించిన శ్రీ ముద్రకర్త రాజ గోపాలా చార్యులు ఇటీవల హైదరాబాదులో పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో తమ కృషిని వివరించారు అనువాదమనేది అసిధారావ్రతం ఒక వైపు

హైదరాబాదు స్కెచ్ బుక్

మూలానుసారిగా ఉండాలి మరొకవైపు అనూదిత భాషా సంప్రదాయాలను అనుసరించి వుండాలి మత గ్రంథాల అనువాదం మరీ కష్టం వారు మానసిక కష్ట సమయాలలో మత గ్రంథాల సాహాయ్యం అపేక్షిస్తారు కనుక అనువాదం మూలంలోని విశిష్టార్థాన్ని కూడా తెలిపేదిగా వుండాలి నేను ఈ అనువాదం మతప్రచారకులకు గాని మతా చార్యులకు గాని పండితులకు గాని ఉద్దేశించ లేదు సామాన్య మానవుని కోసం తెలుగు మాత్రం చదివి అర్థం చేసుకోగల వాడి కోసం ఉద్దేశించాను. కనుక మూల రచయితలలాగే సర్వ సామాన్యమైన వ్యవహార భాషా పదాలు, దైనందిన వ్యవహారంలో ఉండే పదాలు వాడాను. ఈ అనువాదానికి ఎనిమిది సంవత్సరాల కాలం పట్టింది. ఒక్కొక్కప్పుడుకొన్ని పదాల అను వాదం కోసం రోజుల తరబడి చర్చలు, అన్వేషణలు జరిగాయి. ఉదాహరణకు బాప్తిజం అనే పదం, దీని మూలార్థం కేవలం నీటిలో ముంచడం. కాని దీనికి రెండు వేల సంవత్సరాలుగా విశిష్టమైన అర్థం ఏర్పడింది. ఏ అర్థం గ్రహించాలనే చర్చతో చివరకు ఆ పదమే వాడి, అధస్సూచికలో వివరణ ఇవ్వాలని నిర్ణయించాను. కోయినీ వ్యవహార గ్రీక్ భాషలో వ్రాసిన మూలకర్తల ఉద్దేశం ప్రజాసామాన్యానికి యేసుక్రీస్తు బోధనలు తెలుపడమే గనుక నేనూ సర్వసామాన్య వ్యవహార భాషలో అనువదించాను.

భాష ఆయా దేశాల ప్రజల సంస్కృతినిబట్టి రూపొందు తుంది. మూల రచయితలు తమ సమకాల సంస్కృతికి సంబంధించిన పదాలను వాడడానికి జంకలేదు అలాగే నేను కూడా జంకలేదు మూలంలోని అర్థాన్ని అనువాదంలోకి తేవడానికి విశేష జాగ్రత తీసుకొన్నాను – అని శ్రీ రాజగోపాలాచారి అన్నారు ఈ అనువాదాన్ని ఆబిడ్స్‌లోని హైదరాబాద్ ఫోటో టైప్ సెటర్స్ వారు ఎలక్ట్రానిక్ ప్రాసెస్ ఫోటో టైప్ సెటింగ్‌లో ముద్రిస్తున్నారు అనువాదకుడు శ్రీ ముద్రకర్త రాజగోపాలాచార్యులు గద్వాల వాస్తవ్యులు ఉస్మానియా విశ్వ విద్యాలయంలో గణిత శాస్త్రంలో ఎం ఏ పట్టభద్రులు గణితశాస్త్ర విశేషాధ్యయనానికి అమెరికా వెళ్లారు తెలుగులో కవి రచయిత టెక్సాస్‌లోని ఆర్లింగ్టన్‌లో గణిత శాస్త్రో పాధ్యాయుడు డాక్టర్ ఎర్విన్ బిషప్‌తో పరిచయం కలిగింది 1978 నుంచి బైబిల్‌లో తెలుగు అనువాదం చేస్తున్నారు డాక్టర్ ఎర్విన్ బిషప్ కాలిపోర్నియా రాష్ట్రంలోని అంటారియోలో 1940లో జన్మించారు 1961లో టెక్సాస్ రాష్ట్రంలోని ఎబిలీన్ క్రిస్టియన్ విశ్వవిద్యాలయంలో పట్టభద్రు లయ్యారు పిదప 1963లో లాస్ ఏంజెల్స్‌లోని పెప్పర్‌డైన్ విశ్వ విద్యాలయంలో ఎం ఏ అయ్యారు 1967 వరకు కాలిపోర్నియా విశ్వ విద్యాలయంలో ప్రాచీన గ్రీక్ బాషా సాహిత్యాధ్యయనం చేసి పట్టభద్రులయ్యారు 1970 వరకు గ్రీస్‌లోని ఏదెన్స్ విశ్వవిద్యాలయంలో ప్రాచీన నవీన గ్రీస్ బాషా సాహిత్యాలు చదివి పట్టభద్రులయ్యారు ఏదెన్స్‌లోనే 1974 వరకు బైబిల్ అధ్యయన శాఖలో ఆచార్యులయ్యారు 1974 నుంచి టెక్సాస్‌లోని ప్రపంచ బైబిల్ అనువాద కేంద్రం డైరెక్టరుగా ఉన్నారు బైబిల్ అధ్యయనంపై పెక్కు గ్రంథాలు రచించారు బైబిల్ తొలి వ్యవహార బాషానువాదం ఆ మతానుయాయులకే కాక ఇతర బాషాబిమానులకూ ఆదర పాత్రం కాగలదని బావిస్తున్నాను నేను కొన్ని గ్యాలీలు యదాలాపంగా చదివాను గనుక




డా. ఎర్విన్ బిషప్

ఉపశ్రుతి:

బస్సు సమ్మె సమయంలో ఒక ఉద్యోగి సచివాలయం నుంచి సికింద్రాబాద్ వైపు మహానందంతో నడిచి వెళ్లుతున్నారు నాకున్న సహజ కుతూహలంతో ఏం సార్ చాలా ఖుషీగా నడుస్తున్నారు ?" – అనడిగాను ఆయన నన్ను ఎగాదిగా చూచారు ఖుషీ కాక మరేమిటి? బస్సుల కోసం కాచుకొనే బెడద లేదు బస్సుల స్టాపులో ఆగలేదనే బాధ లేదు స్టాపుకు వంద గజాలలో ఆగిన బస్సుల కోసం పరుగు పందెం అసల్లేదు బస్సు ఎక్కి పైన వున్న యమ దండం పట్టుకొని సర్కస్ చేసే శ్రమ లేదు -అంటూ నడిచారు ఆయన

–తిరుమల రామచంద్ర



Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S Nageswara Rao at the Andhra Patrika Press Gandhinagar, Vijayawada-3 Editor S Radhakrishna
Phones P B X 61247, 61248 & 75667